

ధనలక్ష్మి

సాంఘిక విషయమైన నవల

(గ్రంథకర్త)

మారెళ్ల కామేశ్వరరావు

మొదటిముద్రితము 1932.

మారెళ్ల ముద్రాక్షరశాలాధిపతి
మారెళ్ల వేంకట బ్రహ్మానందరావు పంతులుగారిచే
ముద్రింపబడియె, బరంపురం, (గంజాం.)

రూ 0-10-0. పోష్టేజీ కాక.

గృహలక్ష్మి

1 ఆగస్టు 1932

ధనలక్ష్మి

సాంఘిక విషయమైన నవల. గ్రంథకర్త మారెళ్ల కా
శ్వేరరావు, బరంపురం. ధనలక్ష్మి కల్యాణమహోత్సవమే ఇందలి
ప్రధానవిషయము. ప్రేమించిన వానిని పెండ్లాడు ప్రయత్నముల
ధనలక్ష్మికి తల్లికూడ వ్యతిరేకించినది. పెండ్లి ఇల్లుతగులబడి
లక్ష్మిని ప్రేమమూర్తితో కూర్చినది. తిరుపతి వేంకటస్వా
సన్నిధిని ధనలక్ష్మి తన్ను ప్రేమించిన వానిని వరించినది. కొ
ముట్టచదువ కుతూహలము రేపునవల. డెమ్మీసైజున 1
పుటలు.

విజ్ఞాపన

...త్రులారా!

చిన్ననాటినుండియు, హిందువులలో జ...
...ల్ల కన్యాశుల్క వివాహములు, వాని మూలమున వధూ
"ధనకేమి, తజ్జననీజనకులకేమి సంభవించు కష్టనష్టములు నామ
ము... మున ప్రతిఫలింప నా భావముల వెల్లడిసేయుచు నేదేని
...క చిన్నపుస్తకము రచింపవలెనని చాలదినములనుండి నేను
... హాలము గల్గియుంటిని. కాని యట్టి సందర్భము చేకూరక
...లటచేతను, జేసూరిసను, నా మనోభావముల రచనారూపక
...గా వెల్లడిసేయగల్గుదునో లేదో యను సంశయము పొడము
...ను, వెనదీయుచుంటిని. కాని ఇట్టి సంశయమునకు అవధి
...తు ఎన్నటికిని గానరాకుండెను. అందుచే నిరంతరము నాహృద
...యమున బొటమ్మి నచ్చు దన్న భావముల నంత పెద్దశైలినిగాకున్న
...యల్పజ్ఞానోచితమగు సులభశైలినైన వ్రాయకుండుట "పు
...ఱుతః కుద్భవించిన కుమాపులు గాక రంచు, భార్యాశో కలయని
...హీరు" ననుకరించునని యూహపొసమ నికార్యమునకై
...గితిని. నేనీపుస్తకము వ్రాయందలచిన సమయము నందనేక
...లైన నీకీలి వివాహములు జరుగుటచేతను, నాగ్రంథ నిర్మాణ
...నకు కొంత సౌలభ్యము గలిగించుటయేగాక నామనోద్దేశముల
...డించుటకు సహాయకారియైనదని చెప్పవగును. దీనిని నా
...పనెనిమిదవ యేటనే వ్రాయుటానుట చేతను ఇదియే నా
...థమ ప్రయత్నమగుటచేతను నందందుదోసంగులు పొసంగవ
...చ్చును. "ప్రబంధమునా జలరాశి దానిలో, పలినెరసుల్ గణింతురె
...మపారమకా మణులెల్ల నుండగన్" అనునుద్దేశముతో నీగ్రంథ
నిర్మాణమునకుం గడంగిన నన్ను క్షమించుచు గుణగ్రహణ పా
ణులగు పండితులు ఇందలి తప్పులెటింగించిన ద్వితీయ ముద్రణ
మునం గృతజ్ఞతావందనశతములతో సవరించు కొందును.

ఈ గ్రంథమును నేను 1929వ సంవత్సరముననే వ్రాసితినిగాని, తీరని కారణాంతరముల వలన దీనిని నేటివరకు అచ్చు వేయించలేక పోతిని.

ఈ గ్రంథమును శ్రమయనక విని యక్కడక్కడ నుచితములగు మార్పులను దెలిపి దొసగులు సవరించి, నన్ను మిక్కిలి ప్రోత్సాహపరచిన శ్రీయుత పారనంది వేంకటరమణమూర్తి శాస్త్రిగారికి కృతజ్ఞతాశత వందనము లర్పించుచున్నవాఁడ.

బరంపురం,
1—7—1932

ఇట్లు
పండిత జనవిధేయుఁడు,
రెళ్లి కామేశ్వరరావు,
గ్రంథకర్త.

అంకితము

సీ॥ ఈనాఁటి పురుషులలోన గరిష్ఠుఁడై
 మన్ననలను గాంచు మాన్యుఁడెవఁడొ?
నవనాగరికులలో నవనాగరికుఁడై
 గొప్పయుద్యోగముల్ గొనెనెవండొ?
సంతోష మేపార సత్తంత్రోపకారచే
 ష్టల కీర్తి గాంచిన చతురుఁ డెవఁడొ?
ఆర్యమానిత ధర్మ కార్యము లందెపు
 డగ్రేసరుండయి యలరు నెవఁడొ?
తే॥ గంగరాజాఖ్య వెల్గు విఖ్యాతుఁ డెవఁడొ?
యట్టి మామకపితకు నేనంకితముగ
మత్కృతంబగు దీని సమాదరమున
నిత్తునిది చంద్రతారకంబె యగుఁగాక.

కృతికర్త.

అభిప్రాయములు

అయ్యా,

నిండుదయతో మీరు నా యభిప్రాయముకొఱకై అంపిన "ధనలక్ష్మి"యను సాంఘిక విషయముగల నవల నామూలాగ్రముగఁజదివి పరమానందంబు నొందితి. గ్రంథము గ్రాంథిక భాషలో సులభశైలిని, భావగర్భితంబుగను రసవంతంబుగను రచియింపఁబడినది. వరశుల్కగ్రహణ నిరసనంబును, ధనలక్ష్మి కామరాజులకు వివాహము కాకమునుపే కలిగిన పరస్పరానురాగంబును, కామరాజునకు వివాహమగులోపలఁ దటస్థించిన దురవస్థలును దైవకృపచే వానినన్నిటిని దాటినపుడు ధనలక్ష్మికిఁ గలిగిన సంతోషమును, ఆమెను కామరాజునకిచ్చి వివాహము చేయకుండ తల్లి కనకమ్మను తుదకు మెడలు వంచుటకయి వెంకటప్పయ్య మొదలగు దుర్బుద్ధులొనరించిన కుట్రలును వాని భంగంబును, నూతన పురుషుడు కామరాజునకు కడవఱకు ప్రచ్ఛన్నముగను నద్భుతముగను నొనరించిన సాహాయోపకారంబులును, ఎన్ని ఇక్కటులువచ్చినను చిన్ననాటనుండి పాదుకొనిన ప్రేమలత తెగకుండ తుదకు ధనలక్ష్మి కామరాజునే పెండ్లియాడుటయు, సూర్యచంద్రుల యుదయాస్తమయాది ప్రకృతి విషయంబులును మిగుల చతురతతో వర్ణింపఁబడినవి. బాల్యదశలోనే మీకలవడిన యీ నవలా రచనా నైపుణ్యము దినదినప్రవర్థమానమై అనతికాలములోనే మఱికొన్ని నూతన నవలలను వ్రాయఁజేయఁగల సామర్థ్యమును బొందునటుల సర్వేశ్వరుఁడనుగ్రహించుగాక.

బ్రహ్మపురము,
10_6_32.

ఇట్లు మీ శ్రేయోభిలాషి;
(Sd.) ఊటకూరు వెంకట గోపాలరావు,
Retired Tahsildar.

బ్ర. శ్రీ. మారెళ్ల కామేశ్వరరావుగారిచే వ్రాయఁబడిన "ధనలక్ష్మి" యనునీపుస్తకము సాంతముగాఁ జదివితిని. ఈతఁడీ గ్రంథమున, నాయికానాయకులకు పవిత్రరసాభిజ్ఞానయోగ్యత కలిగిననాఁడే తమమనములఁబాదుకొనిన పవిత్రప్రేమ క్రమాభివృద్ధిఁ గాంచి శుభోదర్కమగుటయు, సన్మార్గగాములై ధర్మపథముఁ దప్పక యాస్తికత్వమునఁ బ్రవర్తించువారికిఁ దమ మనోవాంఛిత సిద్ధియగుటయు, ధనాశా పిశాచగ్రస్తులై పరోత్కర్షాసహిష్ణులై కుతంత్రములఁబన్ను వారికి మోసము సంభవించుటయు, మున్నగు విషయములను జక్కఁగనిరూపించెను.

ఇందలి శైలిమృదుమధురమై యుచితవర్ణనలతో గ్రంథకర్తృహృదయ వైశాల్యమును దెలుపుచున్నది. దీనికిఁదోఁచు సంస్కృత భాషాపరిచితికూడఁగలిగిన నింకనధికరమణీయముగా నుండును

(Sd) విశ్వనాధ వరాహనరసింహము,
(ఉభయభాషాప్రవీణ)
ద్వితీయ సహాయాంధ్రోపాధ్యాయుఁడు
కల్లికోటకళాశాల, బరంపురము

బరంపురము,
18-7-32.

THE HINDU

Monday 18th July 1932.

The author is young and his present work seems to be a maiden attempt in novel writing.

The book aims at depicting the social life of the Brahmins and bringing out the evils of forcing a marriage on a girl against her will. Dhanalakshmi falls in love with Kamaraju but many obstacles are thrown in the way of their marriage. In the long run these obstacles are overcome and they marry each other and lead a happy life.

భారతి

7 జూలై నెల 1932.

............సాధారణముగా నవలకుండవలసిన పడికట్లను దీనియందు పాటింపబడినవి. మొదటి అధ్యాయములో ఒక చిక్కుచూపెట్టి కడపటి అధ్యాయములో విప్పుట, ఉన్నత కుల సంభవులగు నాయికానాయకులు, వారి వివాహము ప్రధానమగు ఇతివృత్తము, వారి మోహవిజృంభణములు, వివాహమును తప్పించుటకు శత్రువుల ప్రయత్నములు, అజ్ఞాతవేషములోనుండెడి అద్భుతవ్యక్తి తానెవరో తెలియకుండ అక్కడక్కడ పెక్కువేషములతో వచ్చి సమయమునకు సరియైన సాయముచేయుట, కథ శుభాంతమై ముగియుట, నీతిబోధకత్వము, మొదలగు సాధారణ లక్షణములన్నియు నున్నవి.........శైలిచక్కని, సులభమగు గ్రాంథిక భాషలోనున్నది. కథాపఠనకుతూహలము గల యిప్పటి యువతీయువకులెల్లరును దీనిని మెచ్చగలరని నమ్ముచున్నాము.

గ. స.

మారెళ్ల కామేశ్వరరావుగారిచే వ్రాయబడిన యీ "ధనలక్ష్మి"యను గ్రంథమును నామూలాగ్రముగఁ జదివితిని. ఇతఁడీ పుస్తకమును ప్రస్తుత లోకపరిస్థితుల బాగుగఁ బరిశీలించి, ప్రస్తుత కాలోచితమగు సదంశములతో రచించుట సంఘసంస్కర్తల హృదయముల కెంతయు హృదయంగమము కాకమానదు. ఈ కాలమున దేశమందు బాలురకు, బాలికలకు నతిబాల్య వివాహములు చేయుటచేతను వారివారి యిచ్ఛలకు నచ్చని వారలకు వారిఁ గట్టిపెట్టుటచేతను, గల్గు ననర్థములు, గష్టనష్టములు మున్నగు విషయములిందుఁ జక్కఁగ వర్ణింపఁబడినవి. పెక్కురు పెక్కు గ్రంథములు దేశకాలముల స్థితుల ననుసరించి వ్రాయుచున్నారు. అట్టి వానిలోనీకథ ప్రస్తుతపు "సంఘసంస్కరణ యుగము" న కెంతయుఁ బ్రోత్సాహకరముగాను ప్రయోజనకారిగాను నుండునని నాయభిప్రాయము. ఇందలి శైలినాతి కఠినమయ్యు, మృదుపదగుంఫితమయి గ్రంథకర్త హృదయవయఃకోమలత్వముల నెంతయు వెల్లడిజేయు

చున్నది. ఈబాల కవి యింకను నిట్టిగ్రంథముల రచించి మాతృభాషాసేవచేసి పుత్రఋణంబుదీర్చి యశఃకాముఁడగుగాక.

బరంపురము,
28—12—1929.

(Sd) పారనంది వేంకటరమణమూర్తి
సహాయాంధ్రోపాధ్యాయుఁడు
కల్లికోట కళాశాల,
బరంపురము.


మహాగీర్వాణాంధ్రోత్కళ సాహిత్య విశారదులును
జ్యోతిషాయుర్వేద, వేదాంతాది శాస్త్రవేత్తలును
సుప్రసిద్ధ న్యాయవాదులును అగు
బ్ర॥ శ్రీ॥ గరిమెళ్ళ సీతారామయ్య పంతులుగారు
వ్రాసినది.

ధనలక్ష్మి

ఇదియొక సాంసారిక కథ. ఇది సరళమైనట్టియు, నిర్దుష్టమైనట్టియు, సహజశైలిని వ్రాయబడియున్నది. అందు కనిపెట్టినట్టి స్వల్పమైన సాంసారిక విషయములు కూడ అతి సహజశైలిని చిత్రింపబడియున్నవి. గ్రంథకర్త వయసున చిన్నవాడయ్యు, పరలోకగత జ్ఞానమును విశాలబుద్ధియు గలిగియున్నట్లు తోచును. మొదలికి కథానాయకునకు కామరాజునొక్క సుగుణగణంబులు చదువరుల మనస్సుల సన్నుతిపాత్రులు చేయగల శైలి నైపుణ్యమును జూడ ఆకామరాజు సుగుణంబులలో కొన్నియైన నీగ్రంథకర్తకుండక తీరదని చదువరులూహింపగలరు. ఇట్టి భాషాసేవను చేయుచుండుటకుగాను పరమేశ్వరుడీ గ్రంథకర్తకు బుద్ధియు, ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధియు, కలుగజేయుగాత.

బరంపురం,
28—7—1932.

ఇట్లు
(Sd) గరిమెళ్ళ సీతారామయ్య



ధనలక్ష్మి.

1వ ప్రకరణము.

వైశాఖ మాసము. పగలు పండ్రెండుగంటల సమయము. ఎండ తీక్ష్ణముగాఁ గాయుచుండెను. ఉష్ణకరుఁడు తన సహస్రకరములతో వేడిమి వెదజల్లుచు సకలప్రాణిసంతతికిని దుస్సహుఁడై యుండెను. ధనికులు తమ యిండ్లద్వారములకడ్డముగ వట్టివేళ్ల చాపలను వ్రేలాడఁగట్టి వానిపయి శీతలోదకములఁ జల్లి యుష్ణతాపములఁ బాపికొనుచుండిరి. పక్షులు సయితమా యెండవేడిమికి సహింపఁజాలక చెట్లకొమ్మలలో గుబురుపొదల క్రింద దాఁగి నిశ్శబ్దముగాఁ గూరుచుండియుండెను. పసువులు తమ మేఁతలుమాని వృక్షచ్ఛాయలఁ జేరి యింతకుఁబూర్వము తాము మేసిన మేఁతల నెమరువేసికొనుచు నిలువఁబడియుండెను.

అట్టి సమయమున ధార్మికపురమందంతగా మనుష్యుల యలికిడి లేదు, గాని యొక యింటియందు మాత్రము వచ్చుచుఁ బోవుచున్న మనుష్యుల సందడి యధికముగా నుండెను. ఆ యింటి వీధిగుమ్మము కడ నంత పెద్దది గాకపోయినను సామాన్యమైన పందిరి యొకటి వేయఁబడియుండెను. పందిరికిఁదగినన్ని కొబ్బరికొమ్మలు పైన వేయఁబడియుండలేదు. ఆ యింట నాగతులగు బంధుజనుల సందడి యంతగా లేకున్నను నలుగురైదుగురు వృద్ధతరుణస్త్రీలయు, గొందఱు బాలికాబాలకులయు కోలాహల మొక రీతిగఁ గన్పడుచుండెను. ఆ గృహమునకు సున్నపుఁబూఁత, మున్నగు నలంకారములంతగా లేమినిగుల శోభావంతముగాఁ గన్పట్టకుండెను. ఆ యింటి

కిరుప్రక్కల రెండు చిన్నగదులును, గదులనడుమ నొక చిన్న చావడియుఁగలవు. ఆ చావడియందు కొందఱు బ్రాహ్మణులు క్రిక్కిరిసి కూర్చుండి యొక సుముహూర్తమునకు వేచియుండిరి. అంత వారిలోనుండి యొకఁడు "కామయ్యా! పెండ్లికొడుకు కేయూరివాఁడురా? మన వెంకటప్పయ్య కొడుకు గదరా?

"సుబ్బయ్యా! ఏమో, నాకుఁ దెలియదు. ఎవఁడో, మన కెందుకా తొందర, పెండ్లిపీఁటలమీఁద చూతుముగదా?

"నరసయ్యా! ఎవరయిన మన కేమి? మన సంభావన మనకు దొరకినఁ జాలదా?

"రామయ్యా! నిజము చెప్పితివి. మనకితరమయిన విషయములతో నేమిపని?

ఇట్లువారు సంభాషించుకొనుచుండగా నాయింటి వీధియరుఁగుపయినుండి మంగళవాద్యములు కర్ణగోచరములయ్యెను. ఏ కారణముననో కాని యా మంగళవాద్యము లందంతగా శుభకళ కానఁబడలేదు. ఏదియో లోపమున్నట్లు మాత్రము శ్రవణగోచరమగుచుండెను. ఈ వాద్యములఁబట్టి చదువరులందొక శుభకార్యము జరుగనున్నదని తప్పక గ్రహింపఁగలరు చదువరులారా! ఇంతసేపటినుండియు మనము వెలుపలనుండియే చిత్రములఁజూచుచున్నాము. ఇఁక లోనికిఁబోయి యచ్చటి విశేషములఁ జూతము. ఆ యింటి యరుఁగునూదగిలి యొకచావడిగలదు. దాని యెడమవైపున కొన్ని మెట్లుగలవు. అవి యాయింటిమేడమెట్లు. దాని ప్రక్కనొకగదిగలదు. అది యంతపెద్దదిగాదు. అందుండి రాజమార్గమున కొకత్రోవగలదు. ఆగది కెదురుగా నట్టిగదియే వేఱొకటి గలదు. అందుఁగొందఱు సంభాషించుచున్నని వినవచ్చుచున్నది. రండుపోయి, యా సంభాషణమేమో యాలకింతము.

"ఇంత ప్రయత్నముఁ జేసినఁగాని, మనపని సాఁగినదికాదు."
"ఇప్పటికి మాత్రము మనపని పూర్తియయినదని మన కేమినమ్మ

కము? మంగళసూత్రధారణమగువఱకు నిశ్చయములేదు. ఏల యింకను నాలస్యముఁజేయుచున్నారు? అబ్బా! ఆమెచేత నొప్పించుటకెంత ప్రయత్నముఁజేసితిని. మఱియు నామెనుగొనివచ్చుటకు నాతాతలు దిగివచ్చినారు. ఆ-ఎంతమూర్ఖురాలు. పట్టినపట్టు వదలదు. ఆ వెఱ్ఱివెధవనే యింకను బెండ్లాడుదునని పేలుచున్నది. వారి యింటివద్ద నున్నప్పుడు వారిసహాయముచేత దాని యాటలుసాఁగినవి. ఇంకనిచ్చట నెవ రామెకు సహాయపడుదురో చూచెదను"

"మీ ప్రయత్నములన్నియు సఫలములయినవని కాంబోలు సంతోషించుచున్నారు. ఆమెమనపద్మనాభముచేత మంగళసూత్రముఁగట్టించుకోకపోయిన నేమిచేయుదురు?"

"ఓరిమూర్ఖుఁడా! కట్టించుకొనక యేమిచేయును? ఆమె మంచిమాటలతో నంగీకరింపకున్నఁగాలుసేతులు బంధించి మంగళసూత్రముంగట్టించెదము. ఇంకనది వంటయిల్లుసొచ్చిన కుందేలు. ఏమి చేయఁగలదు?"

"పాపము, కామరాజామెను బెండ్లాడి యామెధనమంతా యపహరింపఁదలఁచినాఁడుగాని, సాఁగినది కాదు. దొంగమొగమువాఁడు! పగలుచూచిన రాత్రికలలోనికి వచ్చును! బంగారమువంటి దీనిని నేలాగుఁదన వలలోవైచుకొన్నాఁడో! పాపమాగుంటపిని మాయలలోఁబడి పోయినది! దానికి మతిసుతిలేదు. వానినే తప్పనితరునిఁబెండ్లియాడననుచున్నది. ఇప్పుడుమన పద్మనాభమును బెండ్లాడక యేమిచేయును? ఇప్పు డేకామరాజువచ్చి తన్ను రక్షించునో?"

"ఇంతచేసినను ఆవెఱ్ఱిముండకు బుద్ధిరాలేదు. ఇప్పుడేమియు మఱి దీనిని బాధింపకుఁడు. ఎప్పటికేమి బుద్ధిపుట్టునో?"

"దానినెక్కడ దాఁచియుంచినారు?"

"దానినాగదిలో బంధించియుంచినాము. తప్పించుకొని పాఱిపోవుటకు దానితరమా? వేటకానివలలోఁబడినమృగమెచ్చటికిఁ బాఱిపోఁగలదు?" అని తమకెదురుగనున్న గది చూపెను.

మా చదువరు లీసంభాషణమువలన నిప్పటికి వారొక బాలి కను దెచ్చి యా మెనందు బలవంతముగా బంధించియుంచి, యనిష్టుఁ డగు నెవనికో స్వలాభతత్పరులయి పెండ్లి చేయనుద్దేశించి యున్నారని గ్రహింపఁగలరు. ఇంక మనమా బాలిక యవస్థ యెటులున్నదో కనుగొనెదమురండు.

బాగుగ వినుఁడు. ఆగదినుండి యేదో యొక స్త్రీరోదనము వినవచ్చుచున్నది. దానిని దెలిసికొనుటకు మీ కేల తొందరలేదా? పోయిచూచెదము. రండు. అదిగో, అందొక యౌవనోన్ముఖయై, యవివాహితయైన బాలిక విరియఁబోసికొనిన కేశభారముతోఁ, గళావిహీనమగు నెమ్మొగముతో, ధూళిధూసరితగాత్రముతోఁ నత్యంత గళితాశ్రుధారలతోఁ, దలమోఁదికొనుచు నేలఁగూర్చుండి కానఁబడుచున్నది. ఆమె యేమేమో మధ్య మధ్య పల్కుచున్నది.

"హా! పరమేశ్వరా! జగద్రక్షకా! కరుణాసాగరా! పతితపావనా! నీ కేల యీదీనురాలి యేడ్పువినఁబడదు. ప్రపంచమునం దింక జీవించియుండుటచాల కష్టతరముగఁదోఁచుచున్నది. ఈదీనురాలిపయి నీకరుణామృతవృష్టిఁగురిసి యీ కష్టజాలములనన్నియుఁ గడఁదేర్పుము. ఈశ్వరా! నీవిచ్చించిన నన్నుద్ధరింపఁజాలవా? మకరిచేఁబట్టుబడిన కరిని రక్షింపలేదా? దుష్టులగు ధార్తరాష్ట్రులనడుమను మానభంగమునొందనున్న ద్రౌపదిని రక్షింపలేదా? నీపద సాన్నిధ్యమున నీదీనురాలి కించుక తావొసంగుము. నన్ను నవమాసములుమోసి, కాంచి, పెంచిన తల్లియే యిప్పుడిట్టి శత్రువయినది. ఇంక నే నెట్లు జీవింతును? ఆహా! తానొకటి తలఁచిన దైవ మొకటి తలఁచు నన్నపల్కు నిక్కమయినది. లోకములో స్త్రీజన్మ మెంతనింద్యమయినది! ఎంత యస్వతంత్రమయినది! భర్త్రృవరణమున

స్త్రీలకింత యస్వతంత్రమేల? చిన్ననాఁటి నుండి యుఁ బ్రేమించిన నామనోహరుని విడిచి తదితరుని నెట్లు చేపట్టఁ గలను? నామనస్సీమనుండి యీయనిర్వచనీయప్రేమ మెట్లు పాఱఁద్రోయఁగలను? కటకటా! ఎన్న డేని మఱల నామనోహరుని సర్వాంగసుందరరూపముఁ గన్నులారఁ జూడఁగల్గుదునా? అవివేకమున నాతల్లి తుచ్ఛలై, నీచులైన బంధువుల మాయావాగురంజిక్కి, నాపై నీర్ష్యవహించి, యింకొకని కియ్య నొడఁబడినది. మనసావరించినవానినిఁ జెట్టపట్టని నాఁడు నాజన్మమెందుకు? పరమేశ్వరా! ఈ జన్మమున నాతని చెండ్లాడ లేకున్నను, వేఱొక జన్మమునందయిన నాతనిఁ జేపట్టున ట్లనుగ్రహింపుము. యౌవనావస్థలో నానుదుట నిట్టికష్టములఁ బడుమని వ్రాసితివా? దరిలేనియీదుఃఖసముద్రమునఁ బడికొట్టుకొనుచు నీ యావజ్జీవమిట్లు నేనుగ్రుశింపవలసినదేనా? నామనోహరుని కీవార్త తెలియదు కాఁబోలు. లేకున్న నతఁ డట్లుపేక్షాభావమువహించునా? అతని మనస్సు నాకుఁ జక్కఁగఁ దెలియును? ఒరులకునచ్చిన యాపద తనదిగాఁదలఁచి శక్తివంచన లేకుండ సహాయపడు సత్స్వభావుఁడు. అయిననిట్టియెడ నేల యూరకుండెను? బహుశః వానికీసంగతి తెలియదు కాఁబోలు? తెలిసియున్న నిట్లూరకొనఁడు. అహా! కన్నతల్లియే యిట్లు నాయెడ వ్యతిరేక భావమున సంచరించునపుడు నే నెవ్వరితో మొఱపెట్టుకొందును? అన్నిటినిజూడ నాకిప్పట్టునమరణమే శ్రేయస్కరముగాఁదోఁచుచున్నది." అని జాలిగొని కన్నుల నశ్రుజాలువార నేడ్చియేడ్చి, దుఃఖపరవశయై నేలఁబడిపోయెను.

ఇట్టి సమయమునందాయింటి యందొక యార్తనాదముదయించెను. దుఃఖపరవశయై యొడలెఱుఁగక పడియున్న యామెకుపచారముచేయుటకు వారందఱొక్కమారుగా నా యార్తనాదముదయించిన దిక్కునకుఁ బరువెత్తి యామె నచ్చోట నేకాకినిగా విడిచిపోయిరి.

చదువరులారా! మనముఁగూడ నాయార్తనాదముదయించిన దిక్కునకుఁబోయి చూతము. "అయ్యో, యిల్లు కాలిపోవుచున్నది! ఇల్లు కాలిపోవుచున్నది!! ఎవ్వరైనను నామాట వినుపించుకొనరేమి? మీ చెవులలోఁ జెట్లు మొలచినవా? అయ్యో! అన్ని పదార్థములు ధ్వంసమయిపోయినవి. అయ్యో! వంట యిల్లంతయుఁగాలి చూచుచుండగనే ముందింటికిఁగూడ (బ్రాకిపోయినదే! అయ్యో! యేమి చేయుదును! దిక్కుమాలిన పెండ్లిసందడి! ఒకరికి నొడలిమీద తెలివిలేదు." అనియొక విధవ స్త్రీ యార్తనాదము వంటయింటినుండి కర్ణకఠోరముగ వినఁబడఁజొచ్చెను.

ఆ భయంకరమగు నార్తనాదము చెవులసోకుటయే తడవుగ నాయింట వివిధకార్యనిమగ్నులయిన వారును, బాలికకడనుండి యామెను బరుషభాషణముల నిందించుచున్న వారును నయిన యా యల్పసంఖ్యాకులయిన బంధుజనములు సంభ్రమచిత్తములతో నా యార్తనాదము వినవచ్చిన దిక్కునకుఁబరువిడిరి. వారట్లుపరువిడి చూచునప్పటికేమున్నది? వంటయిల్లు పూర్ణాహుతిఁగయికొని హుతాశనుఁడు ముంగిలియింటి నాక్రమించుటకయి తన జిహ్వాసహస్రముల సాఁచుచుండెను. ఆ సమయమున వారు పెండ్లికార్యమునకయి సిద్ధముచేసిన నీళ్లన్నియు నయిన నెనుక నూతులనుండియు, నితరుల యిండ్లనుండియు, నీళ్లుమోసికొని వచ్చి, యగ్నిదేవుని శాంతింపఁజేయఁ బ్రయత్నములు సేయఁదొడఁగిరి. కొందఱు పదార్థములఁబొరిగింటికి మోయుచుండిరి. వారగ్నిదేవుని శాంతింపఁజేయఁ బ్రయత్నించిరిగాని, యగ్నిదేవుఁడు తనమిత్రుఁడగు వాయుదేవుని చెలిమిఁగొని తత్సహాయమున స్వేచ్ఛావృత్తితోఁబ్రవర్తింపఁబూనుకొనుటవారిప్రయత్నములన్నియు నిష్ప్రయోజనములయ్యెను. అప్పుడు పెండ్లికయివచ్చిన పరిమితప్రేక్షకులును, బంధువులును బ్రతికియుండిన మఱొకప్పుడువచ్చి పెండ్లి చూడవచ్చునని తలఁచి, తమ తమ చంటిబిడ్డల నెత్తికొని, తమ తమ సామానులతో వేఱొకరి యిండ్లయరుఁగులమీఁదకుఁబోవసాగిరి. ఇంటి

యందుండు వారందఱు నగ్నిహోత్రుని శాంతింపఁ జేయఁ బ్రయత్నములయందుండుటచే నచేతనయై నేలఁబడిన యా బాలికయెదుట నెవ్వరును లేకుండిరి. ఇంతలో నొక బ్రాహ్మణుఁడు త్రింశద్వత్సరములవాఁడు స్ఫురద్రూపముతో, నీర్కావిదోవతులతో, ధవళధవళములగు జన్నిదములతో ఫాలమున విభూతిరేఖలతో రూపముఁ గొన్న బ్రహ్మతేజమా యనునట్టి యాకారముతో వడివడి నా బాలిక పడియున్న గదిఁ జొచ్చి, యందు నెండవేడిమిచే శుష్కీభూతముంగొన్న యెలదీగఁ బోలి వాఁడి నేలఁబడియున్న యామెను బేర్వెట్టి పలుమాఱు పిలిచెను. కాని యామెనుండి యెట్టి ప్రత్యుత్తరమును గానక యామె మూర్ఛపడియుండనోపునని తలఁచి, తత్ప్రాంతమునఁగల యొక పాత్రలోని నీరామె ముఖమండలముపయిఁ జల్లెను. అంతనామె కొంతవడికిఁ దెలిసి కనులు దెఱచి, తనయెదుటనున్న నూతనవ్యక్తిఁ గాంచి సస్తబ్ధయై మఱలఁ గన్నులు మూసికొనెను. అంత నతఁడామె చెవిలో నేమో చెప్పి, తాను దెచ్చిన యుత్తర మొకటి యామెకుఁ గనపఱచి, ఇంకను విశ్వసించుటకుఁ దా దెచ్చిన యొకయుంగరమామెకుఁ జూపెను. ఆయుంగుళీయకప్రభావ మెట్టిదియో కాని. యామె దానినిఁ జూచినతోడనే శీతలోదకసేచనమున మొగమెత్తు నల్లతీగవలె వికసన్ముఖి యయ్యెను. అంతనా యాగంతకుఁడు "అమ్మా నీవింక నాలస్యముఁ జేయుటకు వీలుపడదు ఇంటివారందఱు కార్యనిమగ్నులయి యున్నారు. కావున వేగమ బయలుదేఱుము. ఈచోటు వాసిన తిరువాత సకలమును నీకుఁ దెలియఁ జెప్పెదను" అని వచించెను. తక్షణమే యామె యాదయార్ద్రహృదయునికి నమస్కారముఁ గావించి యాగదినుండి వెలుపలికిఁ గల మార్గమున సందిలోనికి నడచి, యా సందికొన నిల్చియున్న యొకశకటము నధిరోహించి నిముసములో నదృశ్యయయ్యెను.

2వ ప్రకరణము.

బాహుదానది కుత్తరభాగమున ధార్మికపురమను నొక పట్టణము వెలయుచుండెను. ఈ పట్టణముచాల విస్తీర్ణమయి, పొడవయి, యాకాశమంటు మేడలతో బారులుదీరిన వీధులతోఁ గనులపండువయిరాజిల్లుచుండెను. ఈ నగరమప్పటికిఁబ్రశస్తత వహించుటజేసి కొన్ని ముఖ్యమయిన కచేరీలు గలవు. ఈ పట్టణరాజువలన ధనధాన్యములతోఁ దులదూఁగు నైశ్వర్యవంతుల సౌధములు పెక్కులాపురాగ్రభాగమున నుద్యానవనవాటికలతో నేత్రానంద మొనర్చుచుండును. అచటి ప్రజలు మిక్కిలి పుణ్యపరులు. దయాళువు. సాత్వికస్వభావులు. ఈ పట్టణమునఁగొన్ని పేర్వడిన నియోగికుటుంబములు గలవు. వారి గృహారామములఁ బ్రోదిగాఁబెరిగిన పెక్కుఫల వృక్షములును, నిర్మల కల్హారసారసపరిశోభితములైన పద్మాకరములును గలవు. అచటి విప్రులు అతిథిసత్కార మొనర్పఁగుతూహలము గలవారు. అతిథి, అభ్యాగతులెవరేనిఁదమ యింటికరుదెంచిన నెదుర్కొని వారినర్ఘ్యపాద్యాది విధులఁబూజించి మృష్టాన్నకలన సంతృప్తులను జేయుదురు. వారికిదేవీనవరాత్రులని, వినాయక నవరాత్రులని, నెక్కుడు ఆసక్తి. అందునకెంతేని ధనవ్యయ మొనర్చి, యుత్సవములు చేయుచుందురు. ఈ యుత్సవముల స్వస్తివాచక మొనరించి దక్షిణఁబుచ్చుకొన, దక్షిణమునుండియు, గోదావరీ కృష్ణామండలములనుండియు బెక్కురు బ్రాహ్మణులు వీరి గృహములకు వచ్చి, మృష్టాన్నములచే సంతృప్తులయి పోవుచుందురు. కావున నతిథిసత్కారాసక్తులగు వీరిఖ్యాతి యాయూరనొక్కటనేగాక దేశదేశములందును వ్యాపించినదని చెప్పక తప్పదు.

ఇట్టి గృహస్థులలో తటవర్తివారి వంశ మొక్కటి. ఈ వంశము తక్కిన నియోగివంశములకంటె నెక్కుడుకీర్తి ప్రతిష్ఠలు మోసినది. ధార్మికపురములో వీరికిఁ బెక్కు మేడలు మిద్దెలుగలవు.

అందుఁబెద్దమేడ యీ పట్టణపురాజవీధిలోఁ గలదు. ఆయుత్కృష్ట సౌధవర్ణనమునకు బూనుకొని చదువరులకసంతృప్తి కల్గించుటకన్న నూరకుండిన బాగుగనుండును. ఆగృహమునకధికారి బుద్ధిరాజు. నిజముగ వానికాపేరు సర్వవిధముల నన్వర్థమయినదని యప్పటివాండ్రు పల్కుచుందురు. రూపమునకుఁదోడు చదువును, చదువునకుఁదోడు వినయమును, వినయమునకుఁదోడు సదసద్వివేకభావమును, దృఢదేహముండుటయేగాక వాని తేజఃపూర్ణమగు నేత్రములు, సౌందర్యాలవాలమయిన ముఖమండలము, విశాలమయిన వక్షము, నీమద్దీర్ఘమగు పచ్చని బంగారువంటి శరీరము జూపఱుల నాకర్షించుచుండును. అతఁడు శాంతమూర్తి. సుచతురుఁడు. ఎట్టి దుస్తరకార్యమునయిన సులభముగా నెరవేర్చు బుద్ధికుశలుఁడు. అతఁడొక న్యాయవాది. అతఁడు చేఁబట్టినకార్యములలో నొకటియయిన నోటుగనినదని యెవ్వరునెఱుఁగరు. ఆ మండలములోనున్న సామంతరాజులందఱు నాతని తమ రాజ్యములలో న్యాయవాదిగా నేర్పరుచుకొనుటయేగాక, రాజకీయ విషయములలో సైతము వాని సలహాను గైకొనుచుందురు. రాజానుగ్రహము గల వారికేమి సంపదలు కొఱంత? ఇతరులుగూడ, దమరాజ్యముల నాతనికేయిచ్చి, తాము వానిలోఁ గృతార్థులగుచు, వానియందత్యంత గౌరవభావము గలవారయి యుందురు. అందుచే నతఁడు తనతండ్రి పరలోకగతుఁడగుటకుఁ బూర్వము తనకిచ్చిన ధనము స్వల్పమే యయినను, దననేర్పువలననొకసామంతరాజునకుఁగలపాటి యాస్తిని సంపాదించెను. రాజులు సయితమాతని యింటికి, గార్యార్థులయి వచ్చి, యతఁడు నిద్రించుచున్నాఁడని వినినఁ బ్రబోధించుటకు శంకించుచుందురు. అతఁడు లేచుదనుక వేచియుండుటయో, పునర్దర్శనాపేక్ష తిరిగి వచ్చుటయో జరుగుచుండును. భోగార్హతలేని లోభివానిధనమువలెఁగాక యతఁడు తన ధనమును విచ్చలవిడిగా రెండుకరములతో సద్వినియోగ మొనర్చుచు భోగములందుచుండెను. ఎంతసద్వినియోగము చేసినను ధనము చెలమనీటివలెఁ

దరుగదను వార్యోక్తి వానియందు సార్థకమయ్యెను. అతని ధర్మ పత్నిపేరు కామమ్మ. ఆమెరూపగుణాభిజాత్యములలో మగనికిం చుకయినను దీసిపోవునదికాదు. ఆమె యాతనికి సర్వవిధముల ననుకూలమగు భార్యయయ్యెను. ఆమె మగనియాజ్ఞ జవదాటి కలనైననెఱుఁగదు. ఆమె భర్తను దైవముగా నెంచు పతివ్రతా శిరోమణి. అట్టియాదంపతులేటికి నేతోత్సవము కాకుందురు?

సాధారణముగా మగవాండ్రకు దానధర్మములు చేయు నుద్దేశమున్నను, వారు తమ యాఁడువాండ్ర నిర్బంధమువలన నట్టి పుణ్యకార్యములఁ జేయ వెనుదీయుచుందురు. పురుషుఁడు ముచ్చట కయినను నొక యతిథినింత సత్కరింతమనిన వానికాదినమంతయు దిక్లే. విసువులే. అతిథివచ్చినది తడవుగా వారియింటఁగలహములు ప్రారంభించుచుండును.అట్టి యిల్లాండ్రు అతిథినిఁదీసికొనివచ్చినందుకు మగనిఁగాల్చివేసి, కోసితినుచుందురు. ఆనాఁడు వాండ్రు తమ భర్తలకిచ్చాపూర్వకముగా వండిపెట్టరు. కొన్ని సమయములందు వారు అతిథి నన్యాపదేశముగా వానియెదుటనే తిట్టుచుందురు. అయ్యో కాలవైపరీత్యము! పురుషులు, స్త్రీలకు భయపడియే తామునిశ్చయించిన పుణ్యకార్యములు నెరవేర్పలేక పోవుచున్నా రనుట యెంతయు శోచనీయము. ఆహా! ఇట్టిధూర్త స్త్రీలుగల యిం డ్లలో నెట్లతిథిసత్కారములు సాగును?

కామమ్మ యట్టి యిల్లాలుగాక, తనభర్తనే దైవముగాఁదల పోయుచు నతని కనుకూలముగా నడచుకొనుచు నతనికి మఱింత యతిథిపూజలయందుఁ బ్రోత్సాహపెట్టుచుండెను. అర్థరాత్రి య ప్పుడయిన నెందఱతిథులు వచ్చినను విసుఁగుజెందక వంటచేసి వారినిష్టాన్న సంతృప్తులఁజేయుచుండును. ఆమెయెల్లప్పుడుఁదన పూర్వజన్మ సుకృతముచేతనే యిట్టిసద్గుణవంతుఁడగు భర్తను జేప ట్టఁగలిగితినని యెంతయు సంతసించుచుండును.అట్టిసుగుణరాసియగు కామమ్మవలన బుద్ధిరాజునకొక కుమార్తెయు నొక గుమారుఁడును

గల్గిరి. కుమార్తె మొదటికాన్పు. కొడుకు జనించిన కొన్ని దినములకే యామె కాలగతినొందెను. ఆమె మరణించునపుడు మగనిఁ జేరఁ బిలిచి యిట్లు సంభాషింపఁదొడఁగెను.

"నేనిఁకబ్రిదుకుట దుర్లభము. బాధయెక్కువగా నున్నది. రోగమంతకంత కధికమగుచున్నది. మాటయు సమముగా వచ్చుట లేదు. దృష్టి చెదరుచున్నది. నేనింక మరణించెదను. నాకయి దుఃఖింపకుఁడు. ప్రతి మానవుఁడును నేఁడుగాకున్న రేపయిన మరణించును. దానినిఁదప్పించుకొన నేరికినిఁదరముకాదు భార్యవలనఁ బడయఁగల యపత్యమును నాయందిదివరకే పడసితిరి. నేనింక ఋణవిముక్తనయితిని.

బుద్ధిరాజు:- ఇట్టి మాటలవల్ల నామనస్సు నొప్పింపకు. నీకెట్టి ప్రాణభయమును లేదు. ఇదిగో, యిప్పుడే మంచి వైద్యుని కయి పంపుచున్నాను. అధైర్యపడవలదు. రోగములు మనుష్యులకుఁ గాక మ్రాఁకులకా వచ్చును? నీవుమరణించిన వెనుక నాకీలోక మెందుకు? నీతోడిదే నాకులోకము"

కా:- అట్లనఁబోకుఁడు. మీమాటలు వినిన నాగుండెలు గొట్టుకొనుచున్నవి. ధైర్యముఁ జెప్పుకొనుఁడు మీరే యధైర్యపడి దుఃఖించుచుండిన నింకి పిల్లల గతియేమి? ఈ బిడ్డలను మీకప్పగించితిని. వీరిరక్షణము, వీరిసౌఖ్యము మీది. నాకును, మీకును నేఁటితో ఋణము తీరిపోవుచున్నది.

బు:- నీవుపోయిన తరువాత నాకీలోక మెందుకు? ఈ సంసార మెందుకు? ఈ పిల్లలను నేనెట్లు రక్షింపఁగలను? ఇంక సంసారముఁ బరిత్యజించి మునివృత్తి నవలంబించెదను.

కా:- అయ్యో, యిట్టిమాటలచే నామనస్సు కలఁతపెట్టకుఁడు. మానవునకు దాటశక్యముగానికష్టము వచ్చినపుడు అనుభవింపక, మానెదననిన తప్పునా? దుఃఖించినందున నేమియుఁ

గార్యము లేదు. నానోము ఫలమువలననే యిట్టి పుణ్యస్త్రీ మరణమును ప్రాప్తించినది. పూర్వజన్మమునెట్టి నోముల నోఁచితినో? భర్త కంటె మున్నపరలోకమున కేగినట్టి స్త్రీయే సతులలో నోఁచినది. అట్లుగాని నాఁడామె ప్రజలచే నిందింపఁబడును. మీకుమాత్రము మీధర్మశాస్త్రపు నీతులు తెలియవా? నాతదనంతరము మీరు ధైర్యహీనులయి వనవాసవృత్తినున్న పిల్లలు లోకజ్ఞానము లేనివారై చెడిపోవుదురు. కాఁబట్టి నాయందుఁగరుణ వహించి నాకొక్క వర మొసఁగుఁడు. ఇదితక్క నీజన్మములో మఱియొక వరము వేడుకొనను.

బు:- నీమాటలేమో నాకర్థములు కాలేదు. నాగుండెలు గొట్టుకొనుచున్నవి. నీకోరికయేదియో చెప్పుము. తప్పక నెరవేర్చెదను.

కా:- నాచేతిలోఁ జేయివైచి యొట్టుపెట్టుకొనినఁగాని దానిఁ దెలుపను.

అంత బుద్ధిరాజు ఆమె చేతిలోఁ జేయివైచి యొట్టుపెట్టుకొని, యాశానేత్రములతో నామెముఖమువంకఁ జూడ దొడఁగెను.

కా:- నామరణానంతరము, మీరుతిరుగ వివాహముఁజేసికొని, యీ దిక్కుమాలిన పిల్లలను రక్షింపవలెను. మీవంశము నభివృద్ధిపఱుపవలెను.

బు:- ఎంతమాటపల్కితివి? నాశరీరమునఁ బ్రాణములుండునంతకు నామాటగూర్చి ప్రశంసించను. ఎన్నినాళ్లు తపస్సు, చేసినను నీయట్టి యిల్లాలిని మఱిపడయగలనా?

పయిమాటలు కర్ణపుటములఁబడిన తోడనే కామమ్మ కన్నులనుండి యశ్రుజాలములు జారఁజొచ్చెను. ఆమె

ముఖము కళాహీనమయ్యెను. కనులయందు దైన్యభావ ముదయించెను. ఆమెనోటినుండి యెట్టిమాటయు వెడలలేదు. ఆమె స్థితినిఁజూచి బుద్ధిరాజు, తాను వివాహముఁ జేసికొనన నని చెప్పుటయే, యామె యీస్థితికిఁగారణమని యూహించెను. ఆమె యెన్నఁడును మగని మనస్సునకు వ్యతిరిక్తముగా మాటలాడి యెఱుఁగదు. కనుక తాను జెప్పిన మాట మగని కనిష్టముగనున్నదని తలవాంచి యూరకుండెను. బుద్ధిమంతుఁడగు బుద్ధిరాజు ఆమెకుఁదనపయిఁగల ప్రేమకుఁబరమానంద మొంది కనులనశ్రులఁ జార్చుచుఁ "ప్రియసీ యట్లే పెండ్లియాడెదను. నీమనస్సునఁగల విచారముఁదొలగుము. దుఃఖింపకుము. కనులవిప్పి నాతోమాటలాడుముఁ

కా:- అంఖలనమ్మను. నా చేతిలోఁ జేయువైచి యొట్టుపెట్టుకొనుఁడు. అప్పుడుగాని నాకుమనశ్శాంతి గల్గదు.

బుద్ధిరాజట్లే యామె చేతిలోఁజేయివైచి వాగ్దాన మొనర్చెను. తత్క్షణ మామెముఖమండలము వికసించెను. అందు మనస్సంతోషము ప్రకటితమయ్యెను. కాని కాఱు మేఘముల చేఁగ్రమ్మబడుచున్న నాటిపద్మమెంతకాలము వికసించి యుండును? చూచుచుండఁగనే దివాకరుని పరోక్షమున ముకుళీభావమును వహించుపద్మములఁబోలి యామెకన్నులు మూసికొనిపోయెను. ఆకన్నులుతిరిగి తెరచికొనలేదు. అవియట్లే సుస్థిరభావము వహించెను.



3వ ప్రకరణము.

ఆహా! యాఁడుబిడ్డలఁగన్నవారి బ్రదుకెంత కష్టభాజన మైనది. ఆతఁడెప్పుడు దుఃఖితుఁడు. కుమార్తెకుఁ బదిపదునొకండు వత్సరములు వయస్సు వచ్చినది మొదలుగా వరాన్వేషణమున వాని కష్టములెవరు వర్ణింపగలరు? ఆతఁడు తినినకూడు వంటబట్టక

నిరంతరము తదేకధ్యాన పరుఁడయి, తన యింటికివచ్చిన బంధువుల నేమి, యతిథులనేమి, యెక్కడనేని మాయమ్మాయికిఁదగిన వరుఁడున్నాఁడా? అని యడుగుచుండును. దైవవశమున నెక్కడనయినఁ గుమార్తెకనుకూలమగు భర్తలభింపకపోయిననింక వాని దేశయాత్రాగమనమేమని వర్ణింతుము. అతఁడొక గ్రామమునుండి వేరొకగ్రామమునకుఁదిరుగుచు నేయూరిలో నైననుఅనుకూలవరుఁడున్నాఁడని విన్నముందుగా వారియింటికిఁబోక యితరుల యింట్లనేదయిన సంబంధముఁ గల్పించుకొని బసచేసి, యాయింటివారినుండి వారి యైశ్వర్యసాంప్రదాయములు, వయసు గుణశీలములు మున్నగునవి కనుగొనును. అవియన్నియుఁ దన మనస్సునకునచ్చినను వారేమి కట్నము లడుగుదురోయని హృదయమాందోళనముఁ జెందుచుండును. కాక, వారివంశము, సాంప్రదాయము, ఐశ్వర్యము మున్నగునవి తనకనుకూలముగానున్నను, వరునియందేదియైనా నొకలోపముండును. ఎట్టివంకలును, ఎట్టిలోపములును లేని వరుఁడు దొరకెనా యింక వేనవేలు కట్నములు. ఇట్టికట్నముల విషయమున, తన యావదాస్తియు, లేదా తనయావదాజ్ఞము సులభముగా వెచ్చపెట్ట వలసివచ్చును. మాచి, ఏమనుష్యుఁడు తనపుత్రిక వివాహవిషయమునఁ దనకుటుంబమునకు యావజ్జీవనాధారమయిన స్థిరాస్తిని విడువగలఁడు. ఇదియొక విషమసంకటము. ఎవ్వని యింటికి బోయి, మాపిల్లదానిని వివాహానికిచ్చెదను చేసికొనుఁడని యడుగగానే, వారు తమయింటికిఁ బిల్లనిచ్చెదమని వచ్చుటచేఁ దమయైశ్వర్యములకుఁదామే విఱ్ఱవీగుచు ముందుకన్యకయొక్క వయోగుణాదులడుగుటకుఁ బూర్వ మెంతకట్నమిచ్చెదరు? మాచిరాజు వారు నూటబదార్లిచ్చెదమన్నారు. కాశీరాజువారు వేయిన్నూటపదార్లు ఇచ్చెదమని యిప్పటికిఁ కబురు పంపుచున్నారు. అని తమ మనోభిప్రాయముల నీతీరుగా వ్యక్తీకరించెదరు. అది విన్నతక్షణమే యాపుబిడ్డతండ్రి నేలఁగ్రుంగును. ఇంకవరుల చదువు సాములననుసరించి కట్నములు కానుకలు వృద్ధిచెందుచుండును. ఎంత యధమము చూచికొనినను వేయిన్నూటపదార్లకు తక్కువయుండదు.

అయ్యో, ఆబీదగృహస్థు తనకుమార్తెకుఁ దనకుఁదూఁగినపుడు పెండ్లిచేసికొందునన్న వీలుపడదు. పిల్లకుఁబ్రాఁదేండ్లకంటె నెక్కువకాలము వివాహమొనర్పక యుంచుటకు వీలులేదు. లేనియెడల ఘోరనరకములోఁ దలిదండ్రులు పడిపోవుదురట. అదిగాక బంధువులును దక్కినవారును జాతినుండి వెలివైచెదరు. అక్కటా, ఎక్కడదాపురించినవి యిక్కడి శాస్త్రములు, నిజముగా ముందుకుఁబోయిన నూయియు వెనుకకుఁబోయిన గోయియు నన్నసామెత యిచ్చట సార్థకమాయినది. కుమార్తెకు వివాహము మహోత్సవ మొనర్చిన వెనుక నింకనానిర్భాగ్యుఁడగు గృహస్థుఁడు చేత చిప్పఁబట్టికొనవలసినదే? ఆహా, ఇవి యెక్కడి శాస్త్రములు. ఎక్కడి ధర్మములు. ఒకని జీవనమునకు, భంగకరములయినవి శాస్త్రములా, మఱియురిత్రాళ్లా?

ఆహా, లోకమంతటికి యాధారమునకునగుచున్నది. తమ గృహమున లేనిది, తమకు ప్రైవద్యము కానిదియగు ధనము నొకని బాధించి, కట్నములు, కానుకలని దండించి పుచ్చుకొనినవి వారికిఁ దక్కునా? ఒకని ధనమునకాశించుట కేవలము నింద్యము. అదిగాక యిహపరసౌఖ్యసాధకమగు కన్యాదాన గుణాదుల గణింపక యస్థిరముగు ధనము చేకొనుచున్నారు ధనము వెఱ్ఱివానిబుద్ధివలె నతిచంచలమని వారూహింపరు? నేడిక్కడనుండిన రేపింకొక్కయెడ నుండునని వారు తలంచరు. ధనవంతులగు లోభులీరహస్యమును నెఱుంగరు కాంక్షులు. ఎవనికయిన దాహముగానున్న మధుర రసాయనముల నిచ్చి వాని దాహముఁదీర్పవచ్చునుగాని, లోభివాని ధనదాహముఁ దీర్పనెవ్వరికిని శక్యముగాదు. ఆదాహము వానిజీవనముతోడనే నశింపవలెను. దానికి వేఱొండునౌషధము లేదు. లోభులును యుక్తాయుక్త వివేకశూన్యులునగు వరుల తలిదండ్రు లీధనదాహమునకు లోనయి, యాడుబిడ్డలు గలవారి సంసారములెన్నియో కూల్చుచున్నారు. తుదకు ఆడుబిడ్డగలతండ్రి తనయావదాస్తియు నమ్మి, కుమార్తెకు వివాహమొనర్పవలెను. ఇంతకష్టపడి తన యాస్తినంతటిని ధారపోసినను వారుసంతుష్టిపొందక వివాహ

కార్యమునకొప్పుకొన్న ధనముకాక, కాశీ, గయా ప్రయాగముల లోని గయావళీల తెరగున, నేమేమియో యాచారములని చెప్పి, మరింత ధనమును నిచ్చినగాని పెండ్లికిఁదరిలిరామని బెదరించి వారినుండి లాగుచుందురు. అయ్యో, మనము వారినుండి నేడింత ధనము గైగొంటిమి రేపుమనకు నాఁడుబిడ్డలు గల్గిన మనగతియేమగునాయని వారికివివేకముండదు. కనుక నాఁడుబిడ్డలగనిన తల్లి దండ్రుల విచారమేమని వర్ణింతుము. ఎచటనయిన వరుఁడొకఁడున్నాడన్న వేనవేలు గృహస్థులచటికిఁ బోయి, తమ కుమార్తెల నిచ్చెదమనితిరుగుచుందురు. ఆభారము తీరుదాక వారికొకబండ కట్టుకొని నట్లుండును.

అటులనే బుద్ధిరాజు భార్య మరణించిన కొలదికాలము లోనే పెక్కురు గృహస్థులు తమ తమ పిల్లలనిచ్చెదమని బతిమాల దొడగిరి. కామమ్మ గతించినది మొదలు బుద్ధిరాజునకుఁ బ్రపంచకము పయినేవగలిగెను. అతని మనస్సు మునుపటివలె లేదు. ఆతనికి సంసారము నిస్సారమనియు, నదిదుఃఖముల కాటపట్టనియు దోచెను. కావున నతఁడు తనభార్యతోఁ జేసిన వాగ్దానముఁదన్ను బాధించుచున్నను తిరిగి వివాహ ప్రయత్నమున నూరకుండెను. కాని యతని కప్పుడప్పుడు తన భార్యతోజేసిన వాగ్దానము నెరవేర్పక యధర్మమొనర్చితిగదాయను నొక భావము మాత్రము బాధింపక మానలేదు. ఇట్లుండ నొకనాటిరాత్రి యట్లితలంపుతోడనే శయ్యపయి బరుండియుండెను. ఆతఁడు శయనించియుండినేగాని నిద్రపట్టుట లేదు. ఆతని మనసున ననేకములగు నూహాలు సముద్రవేచికల పోటువాటునుబోలి పొడమ చుండెను. ఎట్టకేల కతఁడు తన రెండు కన్నులును బలవంతముగా మూసికొనెను. ఇంచుక మబ్బు వానికిఁగ్రమ్మినదేమో, ఎట్టయెదుట నొకదివ్యసుందర విగ్రహముఁబొడసూపెను. ఆతఁడామెను జూచిన వెంటనే యట్టిదివ్య సుందర విగ్రహము నింతకుముందెన్నఁడో చూచినట్లు తలఁచెను.

ఎచటఁజూచినదియు వానికి స్ఫురింపలేదు. అతఁడింకను నట్టియవస్థలో నేయుండెను. ఎట్టకేలకతఁడు ఆ విగ్రహమెవరో తెలిసికొనఁ గోరి యామెతో నిట్లు సంభాషింపఁదొడఁగెను.

బుద్ధి:- సుందరీ, "నీవెవ్వతవు? ఇదివఱకెక్కడనో నిన్నుఁజూచినట్లు స్ఫురించుచున్నది. దయయుంచి యెవ్వతివో నుడివి చెప్పుము."

ఆ మాటలాలకించి యాదివ్యసుందర స్త్రీమూర్తి యతనిపయిఁదన చంచల కటాక్షములు ప్రసరింపి, తన మెల్లని పెదవులఁగదల్చి, యిట్లు ప్రసంగింప నారంభించెను. నన్నింత శీఘ్రకాలములోనే మఱచితిరా? నేనెవతనుగాను. మీ పాదదాసిని; దీనురాలనగు కామమ్మను."

కామమ్మయను యక్షరత్రయమాతని చెవులఁబడుటతోడనే వానిగుండెలో రాయిపడినట్లయ్యెను. ఒడలెల్లఁ జెమ్మటలు గ్రమ్మసాగెను. శరీరము కంపింపఁదొడఁగెను. మాటలాడదనున్న నోటమాట వెడలకుండెను. అంత నాతనికిఁ బూర్వపు సంగతులొకటి వెనుక నొకటి యానుపూర్విగ జ్ఞప్తికిరాఁదొడఁగెను. ఆ విగ్రహమింకను నతని పయినట్లె తనదృష్టివాల్చి చూచుచుండెను. ఎట్టకేలకతఁడు తనమనస్సు పదిలపఱచుకొని యామెతోనిట్లు ప్రసంగింప నారంభించెను.

బుద్ధి:- "ప్రేయసీ! నీవిప్పుడెచ్చటనుండి వచ్చితివి? నీ మొగము కళావిహీనమయి తెల్లబాఱినదేమి? ఇన్ని దినములదాఁక నెందుంటివి?"

కా:- ప్రాణేశ్వరా! నేనెక్కడికిఁ బోవుదును. ఇక్కడనే యున్నాను. ఆనాఁడు మీరునాకిచ్చిన వరము దలఁపోయుఁడు. అది నెఱవేర్చినఁగాని నేను దృప్తిఁజెందను. మీరు నాకోరిక నెఱవేర్పువఱకు నేనిచ్చటనే యుందును. నేను దమసన్నిధి నుండి యంతర్హితనైన తక్షణమే తాము నాకిచ్చిన వాగ్దానమును మఱచినారు. మీరది నెఱవేర్పకున్నన్నినాళ్లు నా గతియిట్లే."

అని పలికి కన్నులనుండి యశ్రులు పలుచని చెక్కుల పయినుండిజాఱ నేడ్వసాగెను. ఆమెను జూచిన బుద్ధిరాజు మనస్సు ద్రవించిపోయెను. వానిమనస్సునందొక్క గొప్ప తప్పొనరించినట్లప్పుడు పొడగట్టెను. అంతనతఁడు మఱలఁదనభార్యతో "ప్రేయసీ! మఱువలేదు. ఇన్నినాళ్లు మనస్థిమితములేక యీ విషయమయి యూరకుంటిని. ఇంక నెంతమాత్రము అశ్రద్ధ వహింపను". అని పలికి యామెచేతిలో మఱలఁ జేయివైచి వాగ్దాన మొనరించెను. బుద్ధిరాజట్లు తప్పక తాను వివాహము మఱలఁజేసికొందునని యామెచేతిలోఁ జేయివైచి వాగ్దానముఁ జేసి, యామెకరమును దనకరమునఁబట్టికొని యామెను బిగ్గ కౌఁగిలించుకొనుటకయి మంచము మీఁదనుండి తటాలున లేవఁబోయెను. అతఁడట్లు ప్రయత్నింపఁబోవుచుండఁగనే తెలివివచ్చెను. ఇంతదనుకఁ దాను జూచి, మాట్లాడినయా దివ్యసుందర విగ్రహమేమయ్యెనో మఱిగన్పడుట లేదు. అది కలయా, లేక భ్రమయాయని సందియపడఁజొచ్చెను. ఆతని మనస్సు పరిపరి విధములఁ బోనాఁదొడంగెను. ఎట్టకేలకతఁడు చెదరిన మనస్సును కుదుటపఱచుకొని యెట్లయినను వివాహము జేసికొనవలెనని నిశ్చయించి, ప్రయత్నముఁ జేయింప మొదలిడెను.



4వ ప్రకరణము.

బుద్ధిరాజు మంచిపేరు ప్రతిష్ఠలుగల కుటుంబమున జనించిన పిల్లను బెండ్లాడఁదలఁచుటచేఁ గట్నములు కానుకలు కోరక మిక్కిలి గౌరవముగాఁ బెండ్లిజేసికొనెను. ఆబిడ్డయు నతనికి ననుకూలవతియై, మెలఁగుచుండెను. ఆమెపేరు నరసమ్మ. ఆమె సత్స్వభావయగుటచే సవతి బిడ్డలయందు నైజమగు నీర్ష్యనహింపక వారినిఁ దనకన్నబిడ్డలఁబోలి చూచుకొనుచుండెను. కొలఁది దినములకామె కొక కూఁతురును నొక కుమారుఁడును బుట్టిరి. వారునల్వురు కలసి మెలసి యాడుకొనుచుఁ గ్రమ క్రమముగాఁ బెద్దవారయిరి. బుద్ధిరాజు తల్లిలేని తనప్రథమ భార్యపుత్రుల నెక్కుడు గౌరవ ప్రేమలతోఁ జూచుచుండెను. కామమ్మ కొడుకునకు వేంకటరాజనియుఁ గూమార్తెకు రాజ్యలక్ష్మమ్మయనియు, నరసమ్మ కొడుకునకు రామరాజనియుఁ, గుమార్తెకు సత్యవతనియు నామకరము లొనర్చెను. బుద్ధిరాజు వీరందఱికి విద్యాబుద్ధులు చెప్పించి, యభివృద్ధిఁ జేయుచుండెను. ఇట్లుండఁ రాజ్యలక్ష్మమ్మ వివాహయోగ్య వయస్కయయ్యెను. కావున నామెకు వివాహము చేయవలసి వచ్చెను. కాని, తనదగ్గిర బంధువు శేషగిరిరావునకు విశ్వనాథమను కుమారుడుండుటచే వరాన్వేషణమున వానికిఁ బ్రయత్నమక్కఱ లేక పోయెను.

విశ్వనాథుఁడును రాజ్యలక్ష్మమ్మయు రూపమునందును, నీడు జోడునందును, దగియుండిరి. శేషగిరిరావు ఆయనతో మఱింతదగ్గర సంబంధముఁగలిపికొనుటకాయ కుతూహల పడుచుండెను. కాఁబట్టి యతఁడు తనకుమారునకు వానికుమార్తె నియ్యవలసినదని కోరెను. అతఁడును నింటికివచ్చిన సంబంధముఁ ద్రోసివేయరాదను, పెద్దల మాటప్రకారముఁదనకుదగ్గిరబంధువగు శేషగిరిరావు కుమారునికే యియ్యనిశ్చయించెను. విశ్వనాథుఁడంతటి సౌందర్యవంతుఁడు గాక పోయినను, సామాన్య రూపలావణ్యములు గలవాఁడే. విశ్వనాథుఁడును, రాజ్యలక్ష్మియు నొండొరులను బ్రేమించుకొనిరి. కాఁబట్టి యెట్టియాటంకమును లేక, వివాహము శుభప్రదముగ జరిగి పో

యెను. ఆ వివాహము జరిగిన కొలఁది కాలములోనే బుద్ధిరాజు వేంకటరాజునకు సత్యవతికిని వివాహములు సేయనిశ్చయించెను. వేంకటరాజునకు దక్షిణమునన్న రామచంద్రపురమునుండి యొక గొప్ప సంబంధము వచ్చెను. మంత్రిప్రగడవారు చాలా పేరు ప్రతిష్ఠలుగలవారు. వారి కుటుంబము మంచి సంప్రదాయము గలది. ఆయింటి యజమానుఁడు సుబ్బారావు. అతనికి నల్గురు కుమార్తెలు, నిద్దఱు కుమారులు గలరు. ఇతఁడు తన పెద్దకుమార్తెకుఁ బెండ్లిచేసి రెండవ కుమార్తెకు వరుని వెదకుచు బుద్ధిరాజు నింటికేతెంచి, తనకుమార్తెకుఁదగిన సంబంధము దొరికెనని సంతోషించి, తనద్వితీయ పుత్రికను వేంకటరాజునకుఁ జేసికొనవలసినదని ప్రార్థించెను. బుద్ధిరాజు అందఱనలెఁ గట్నములు కోరక, పిల్లనుజూచి యామెయందు రూపసౌందర్యము లుండుటచే నాసంబంధమున కంగీకరించెను. సుబ్బారావు మితిమీఱిన యానందముఁజెంది, యతిశీఘ్రముగా వివాహప్రయత్నములు సేయించి, యొకశుభముహూర్తమున పెండ్లికార్యము గావించెను. ఆ వివాహమయిన కొలఁది దినములలోనే సత్యవతికిఁగూడ విశాఖపట్టణమునుండి యొకసంబంధము వచ్చెను. వరుఁడంత గొప్పవాఁడు కాకున్నను సౌందర్యమును, సౌందర్యమునకుఁదగిన విద్యాబుద్ధులును గలవాఁడు. అతనిపేరు పద్మనాభము. అతనిసుగుణ సంపద జూచి బుద్ధిరాజు సత్యవతిని, నతనికిచ్చి వివాహము మహావైభవముతోఁ గావించెను. లోకమున గృహస్థులకుఁగల భారములలో నెల్ల తమపుత్రులకు వివాహములొనర్చుట యొకటికదా! అట్టి భారము బుద్ధిరాజునకిప్పుడు తీరిపోయెను. ఇఁకనతఁడు నిశ్చింతుఁడయి కాలక్షేపముచేయ మొదలిడెను. ఇప్పుడు వేంకటరాజున కిరువదియేండ్లు వయస్సు. అతఁడు లోకజ్ఞానము తెలిసి స్వతంత్రజీవనముఁజేయు శక్తిగలవాఁడయ్యెను.

కాని జగన్నాటక సూత్రధారియగు భగవంతుఁడెల్లపుడొకే విధమున దినములు నడువనీయఁడుగదా? ఇట్టి సమయమునఁ బా

వము బుద్ధిరాజునకుఁజాల జబ్బుచేసెను. అతఁడు నెలలకొలఁది మంచముఁబట్టి లేచుటకయిన శక్తిలేనివాఁడయ్యెను. వ్యాధి దిన దినము హెచ్చుదొడఁగెను. అచ్చటి వైద్యులు అతఁడింక బ్రతుకుట దుస్తరమనిరి. వేంకటరాజు దిగులుపడి వెంటనే చెన్నపట్టణము నుండియుఁ గలకత్తానుండియు మిక్కిలి పేరుమోసిన వైద్యులను రప్పించి, చికిత్సచేయింపసాగెను. గానియది నిష్ఫలమయ్యెను. దైవము ప్రతికూలముగ నున్నపుడు మనప్రయత్నములన్నియు నీటివ్రాలగును గదా? బుద్ధిరాజునకుఁ గూడ దానింక బ్రదుకుట దుస్తరమని తెలిసెను. కావున నతఁడు తన నల్వురుబిడ్డలను జేరబిలిచి వారికిట్లు హితోపదేశము సేయసాగెను. "నాయనలారా, నేనింక బ్రదుకుట దుర్లభము. నాకయి మీరింక నిష్కారణముగ ధనము వ్యయము సేయింపకుఁడు. నాయనంతరము మీరు చక్కగా నడుచుకొనుచు, లోకనింద్యములకు వెఱచుచుఁ బ్రవర్తింపుఁడు. దయయుఁ బ్రేమయుఁ బ్రతిమానవునకుండదగినవి. దానధర్మములు నేనుండు నప్పటివలె జరుపుచుండుఁడు. అతిథుల నాదరించుఁడు. ధనము నెప్పుడు దుర్వ్యయము చేయకుఁడు. దుష్టులతోడి సహవాసమును, సభల ప్రసంగమును నెప్పుడు సేయకుఁడు. పెద్దవారలను గౌరవించుఁడు. అది సర్వశ్రేయస్సులకు మూలము. దైవభక్తి గలిగియుండుఁడు. బ్రాహ్మణధర్మమునకు స్వల్పలోపముగా నెన్నఁడును బ్రవర్తింపకుఁడు. మీలో మీరెన్నఁడును గలహములఁ బడకుఁడు. ఐకమత్యము సర్వవిధముల శ్రేయస్కరము. మన మేకీభవించియున్న యెడల నెట్టి ప్రబలశత్రువయినను మనలను గన్నెత్తి చూడఁజాలఁడు. సేవకుల నెన్నఁడు వారి గుణస్వభావాదులఁ జక్కగ నెఱుంగనిది విశ్వసింపకుఁడు. వారు మీయొద్ద మంచిమాటలాడి మీచేత ధనము నెల్లయు వెచ్చపెట్టించి తాము సుఖముగాఁ గాలక్షేపము సేయుదురు. మీదగ్గర ధనమంతయు వ్యయమయిన వెనుక మిమ్ముల నెవ్వరుఁ గన్నెత్తియయినఁ జూడరు. ధనమున్నపుడే బంధువులును స్నేహితులునుగాని, యితర సమయములలో నొక్కరును గానఁబడరు. ఎంతకలిమిగల్గియున్న నంతయడఁకువ గల్గియుండుట

సజ్జన లక్షణము. మాకింత ధనమున్నదికదా యని యేనాఁడును గర్వపడకుఁడు. అధనమతి చంచలము. దానికిఁదగిన యుపయోగము చేయనినాఁడది నిలువదు. కాఁబట్టి పాత్రమెఱిఁగి దాని నుపయోగించుఁడు. ప్రాణహాని వచ్చినను, మానహాని వచ్చినను నసత్యము లాడకుఁడు. సత్యము సర్వశ్రేయము. అదిలేనిచో నెన్ని సద్గుణములున్నను బ్రకాశింపవు. నిర్మలోదక పూరితమయిన సరోవరము పద్మ శోభితముకాకున్న శోభించునా? నాయనలారా, ఇంతకంటె నేనేమిమీకు జెప్పవలసినవి గలవు? మీరు మాత్రము విద్యాబుద్ధులు గడించి, పేరు ప్రతిష్ఠలు గల్గి, జీవించుటయే నా యాశయము." అని హితముగఁజెప్పి వేంకటరాజు నుదప్పఁ దక్కిన వారిని గది వెడలిపొమ్మని యాజ్ఞాపించి వానితోనిట్లు సంభాషింపఁ దొడఁగెను. "నాయనా నీవు నల్వురిలోఁ బెద్దవాఁడవు. నిజముగా నల్వురిలోఁ బెద్దవాఁడవు బ్రవర్తనపుము. నీపించుకి జ్ఞానము గల వాఁడవగుటచేత నీయాస్తినంతయు నీకప్పగించుచున్నాను. నీచిన్న తమ్ముఁడు కేవలము బాలుఁడు. వానికి బుద్ధి విద్యలు చెప్పించి లోకములో నొక మనుష్యుఁడగువఱకు వాని యాస్తినంతయు నీ స్వాధీనమునందుంచుకొని భద్రపఱుపుము. మఱియుఁబ్రస్తుతము మనము నివసించియున్న యింటిని నీవు గయికొనుము. నీతమ్మునకుఁ దగినయింటి నొకదానినిఁగొని యిమ్ము. మనయింటి వెనుకనున్న రెండు మేఁడలలో నొకటి నరసమ్మకును, మఱియొకటి సత్యవతికిని నిమ్ము. మిగిలిన యావదాస్తిని మీయిద్దఱన్నదమ్ములును బంచుకొనుఁడు. ఇది నామనోద్దేశము. దీనిని నీవు తు, చ. తప్పకుండఁ బాలింపవలెను. అని పలికి వానియంగీకార సూచక ప్రత్యుత్తరమువిని సంతోషమంది "నాయనా, ఇఁక మాటాడఁ జాలను నా శరీర మవశమగుచున్నది. తల తిరుగుచున్నట్లున్నది. కనులు మూసి కొనిపోవుచున్నవి." అని పలుకుచు నిమీలిత నేత్రుఁడయ్యెను. ఇంక వాని శరీరముపయి చైతన్యములేదు. చూచుచుండఁగనే వాని జీవానిలములు దేహమును బాసిపోయెను. శరీరము నిశ్చేష్ట మయ్యెను.

5వ ప్రకరణము.

బుద్ధిరాజు కాలగతినొందిన వెనుక, వేంకటరాజు తండ్రి యాజ్ఞ శిరసావహించి, యతఁడు చెప్పిన విధమున నా యాస్తి యంతయుఁ బంచి యిచ్చెను. స్వగృహమునకు వెనుకనున్న మేఁడలు నరసమ్మకును, సత్యవతికిని నిచ్చివేసెను. వారక్కడనే కాపురములు సేయుదలఁచి యందుఁ దమభర్తలతో వాసముఁ జేయఁ దొడఁగిరి. వేంకటరాజు తన తమ్ముఁడు చిన్నవాఁడగుటచేతను, లోకజ్ఞానమంతగా లేనివాఁడగుటచేతను, వాని కాగృహమునిచ్చి తానా యూరివెలుపలనున్న యొక దివ్యగృహమును విలిచికొని, వేఱుగా నందుఁ గాపురము చేయసాగెను. అతఁడు స్వల్పకాలములోనే సకల విద్యలయందును కృతార్థుఁడయి, గొప్ప యుద్యోగమును సంపాదించెను. పాఠకులారా! మన వేంకటరాజు ఇప్పుడు ప్రస్తుతపు టుద్యోగస్థులవలెఁ గాక, ప్రవాసము వెళ్లినను వెళ్లక పోయినను సర్కారునుండి భోజనపుఁ గర్చులుఁ బుచ్చుకొనక తన యుద్యోగపు గర్వముచేతఁ దనక్రింది వారిని బాధింపక, వారి యొద్ద లంచములు గైకొనక, తనకు సాధ్యమయినంతవఱకు నెల్ల వారికిని సహాయముఁ జేయుచుండెను. వారి జీతముల యోగ్యతానుసారముగ హెచ్చించుచు వారికిఁదగిన ప్రోత్సాహము గల్గించుచుండెను. వారి కేలోపము గల్గినట్లు వినినను, దాను స్వయముగా నచ్చటికిఁబోయి వారి కొఱంతలను దీర్చుచుండెను. ఇప్పటికి వేంకటరాజునకు నల్గురు కుమారులు గల్గిరి. వారుకడు బుద్ధిమంతులు. గురుభక్తి గలవారు. తల్లిదండ్రుల మాట యిసుమంతయు జవదాటక యడుగులొత్తు చుండిరి. బుద్ధిరాజు వారినిగూర్చి తనవంశపుఁ గీర్తి నిలువఁబెట్టగల వారని సంతోషించుచుండెను.

ఆనలువురిలో మూఁడవ వాఁడు బహుతేజస్వి. ఆజానుబాహుఁడు. సుందరగాత్రుఁడు. బుద్ధిమంతుఁడు. కుశాగ్రబుద్ధులగు మా చదువరులాతఁడే మన కథానాయకుఁడని తప్పక గ్రహింపఁగలరు. తండ్రికీతనియందెక్కువ ప్రేమ. ఆతఁడును దండ్రియనిన

వైప సమముగా జూచువాఁడు. వాని పేరు కామరాజు. వేంకట
రాజు వారి నల్వురికి విద్యల గఱపించెను. పాపమాతని కొడుకు
బిడ్డలు లేరు. ఆ కొఱంత వాని హృదయమున నెక్కువగా బాధిం
చుచుండెను. వేంకటరాజునందు వాని బంధువుల కమితమగు
ననురాగము కలదు. అతఁడు తప్పక తమ కష్టసుఖములకగునని
వాని సౌజన్యతఁబట్టి యూహించుచుందురు. వేంకటరాజు భార్య
అన్నపూర్ణమ్మ. నిక్కమయిన దాంపత్యము చూడవలెనన్న వారి
కడనే చూడనగును. ఆమె సర్వసద్గుణభూషితయగు నిల్లాలు.
ఆమె సర్వకార్యములందు మనోహరునికి సహాయపడుచు, భోజ
నావసరమునఁ దల్లియుఁ గార్యాలోచన సమయమున మిత్రుఁడును
సేవా విషయమునఁ బరిచారికయునయి సంచరించుచుండును. వినయ
మును, వినయమునకుఁ దగిన విద్యయు, విద్యకుందగిన వివేకజ్ఞా
నమును గల్గి యామె యొప్పుచుండును. ఆమె బాంధవుల కిష్ట
దురాలు. పరిచారకులామెను దైవముగాఁ జూచుచుందురు. ఎంత
కఠినమయిన తప్పుఁ జేసినను నామె యితరుల నొక కర్కశవాక్యమాడి
యెఱుఁగదు. ఇట్టి సుగుణ సంపదలచే విలసిల్లు నా యిల్లాలికి ఆఁడు
బిడ్డలు లేని లోపమొకటి బాధించుచుండెను. ఒక్క యాఁడుబిడ్డ
గలిగిన నామెకుఁ దగిన వరునకిచ్చి సాలంకృతకన్యాదాన మొ
నర్చి జన్మము సార్థక పఱచుకొనవలెనని కుతూహల పడుచుండెను.
తన యింటికి వచ్చు నితరుల యాఁడుబిడ్డలను జూచి వారిని చేర
దీసి, వారిని దన పిల్లలవలెఁ జూచుకొనుచుండును. వారిచేతఁ దన
యింటిలో నేమయిన నోములు పట్టించి, వారిచే నుద్యాపనములను
పేరంటకమునకు పిలిపించి సంతోష పడుచుండును. మనదేశములో
స్త్రీలు, దసరా నవరాత్రులలోఁ దమ యింటఁగల బొమ్మలన్నియు
నొకగదిలో బెట్టి వాని నలంకరించి, ముత్తైదువలను బిలిచి,
తమలపాకులు చెక్కలిచ్చి వారిని గౌరవించుచుందురు. పాపము
అన్నపూర్ణమ్మ ఆఁడు బిడ్డలు లేకపోవుటచేఁ బయివారి పిల్ల
లను బిలిచి వారిచేతనే యిట్టి యుత్సవములు సేయించుచుండెను.

అంతఁగా నా సమయమున నెవ్వరి పిల్లలు రాకపోయిన తన చిన్నారి ముద్దుకుట్టిలకు గౌనులు తొడగి నగలుపెట్టి ఆఁడుపిల్లలవలె ముస్తాబులుగావించి అందరి ఇండ్లకు బంపించి, వారలను బిలిపించి సంతోషించును. అహా! ప్రపంచక ప్రకృతి యెంత చిత్రమయినది. పుత్రవంతులగు దరిద్రులు తమ పుత్రులను బెంచలేక "హా, దైవమా, మాకేల నీసంతాన మిచ్చితివి? బిడ్డలు లేక పరితపించు ధనవంతుల కిచ్చిన వారెంత సుఖపడుదురుగదా!" అని విరక్తిఁజెందుచుండ, అనపత్యులగు ధనవంతులు బిడ్డలు బిడ్డలనుచుఁ బరితపించుచు, నితరులు తమ బిడ్డల నెత్తికొని, ముక్తాహార కర్పూరసాంద్రపరాగచంద్రికా శీతలమగు తత్పరిష్వంగసౌఖ్య మొందుచుండఁ, దాము తప్పుచేసిన వారివలె నిలువఁబడుచు, కనరాని చోట్లుగాంచుచు, ద్రొక్కరాని దైవముల మ్రొక్కుచుఁ, గ్రుంకరాని తీర్థములఁ గ్రుంకుచు, తమయనంతరము తమ ధనాధికము ననుభవించుటకును దమకు నివాపోదకముల స్వర్గగతుల నొనర్చుటకును ఒక్క పుత్రుని బడయనోచుకొనలేకపోయితిమి గదాయని దుఃఖించుచుందురు.

దీనిని బట్టియే కాఁబోలు పెద్దలు ధనవంతులకు బిడ్డలుండరనియు, దరిద్రులకు పుత్రులధికమనియు పల్కుచుందురు. కాని, వేంకటరాజునకట్లుగాక రెండు సంపత్తులును నొక యాఁడుబిడ్డ లేదను కొఱంతతప్ప చక్కఁగా వెలసియుండెను.

వేంకటరాజునకు నల్గురు కుమారులు గలరని మాచదువరులకిదివరకే తెలియును. అందు వేంకటరాజు కులాచారముగాఁ దనపెద్ద కుమారునికిఁ దన తండ్రిపేరును, రెండవ వానికిఁ దన మామగారి పేరును, మూఁడవ వానికిఁ దన తల్లిపేరును, నాల్గవ వానికి గాశీవిశ్వనాథుని పేరునిడెను. ఆ నలువురు దినదినాభివృద్ధిఁజెందుచు మంచిబుద్ధి గలవారయి మెలఁగుచుండిరి. వేంకటరాజు తానుండఁగనే తన కుమారులకు వివాహములు చేయఁదలఁచెను.

వేడుకఁబోయిన తీగ కాళ్లఁదగిలినట్లు తన యింటికొక సంబంధము వచ్చెను. పెండ్లికుమార్తె సౌందర్యరాశియై సుగుణముల దొంతియైయుండెను. అందుచేత వేంకటరాజు వెంటనే మంచి ముహూర్తమునఁ బెద్దవానికిఁ బెండ్లిచేసెను. పెద్దవాని పెండ్లియైన కొలఁది దినములలోనే రెండవవాని పెండ్లియు మహావైభవముతోఁ గావించెను. అంతటితోఁ వేంకటరాజునకు సగము భారము తీఱిపోయెను.

6వ ప్రకరణము.

వేంకటరాజు గృహమునకు సమీపముననే భారతము వారి గృహము గలదు. వీరి కుటుంబము పేరు మ్రోసినదే. ఇంటి యజమాని నరసింహముపంతులు. ఇతఁడొక గొప్ప పేరుపొందిన న్యాయవాది. ఇతఁడు వేంకటరాజునకు బాల్యస్నేహితుఁడే గాక; దగ్గఱ బంధువగుటచేతను, నరసింహము పంతులు సలహా వేంకటరాజునకును వేంకటరాజు సలహా నరసింహమునకును అవసరమగుచుండుటచే, నొకరింటికి ఒకరు తఱుచువచ్చుచుఁ బోవుచుండుట జరుగుచుండెను. వారి స్నేహము దినదినమున కెక్కువయై అన్నదమ్ములవలె మెలఁగునట్లు చేసెను. ఆయిండ్ల యజమానుల స్నేహముఁబోలె నాఁడువాండ్రి స్నేహము సయితమటులే నిష్కల్మషముగా, నిరంతరాయముగా, నభివృద్ధి జెందుచుండెను. ఇట్లు రెండిండ్లవారును పేరునకు మాత్రము వేఱుగానుండి తక్కినయన్ని విషయములలో నొకటియై మెలఁగుచుండిరి.

నరసింహము తఱుమగఁదనకు గూఁతురు గల్గిన వేంకటరాజు కొడుకునకునిచ్చి పెండ్లిచేసెదనని యనుచుఁ దన్మూలముగా,స్నేహమభివృద్ధిజెందఁగోరుచుండెను. ఇట్లుండ దైవమాతని కోరిక నెర

వేఱ్పఱదలఁచి కాఁబోలు,నతనికి నొకకూఁతును బ్రసాదించెను. లేక లేక చాలాకాలమునకుఁ గల్గిన సంతానమగుటచే నాదంపతుల సంతోషమేమని వర్ణింతుము. వారు బిడ్డపుట్టిన వెనుక జరుపవలసిన జాతకర్మాది శుభకార్యములు ఎంతో వైభవముగా జరిపిరి. ఆబిడ్డయు నేకపుత్రిక యగుటచే, దల్లిదండ్రులచేఁ గడుగారాబముగాఁ బెంచఁబడుచుండెను. నరసింహాము తనకూఁతును నొక్కక్షణమైనను వీడలేక యెల్లకాలము ఆపిల్లతోఁ గాలక్షేపముఁజేయుచు నపరమితానందముఁ జెందుచుండును. ఆహా! చిరకాలవాంఛిత పుత్రికాజనన మెంత ఆనందదాయకము! ఆపిల్లపుట్టిన మూహూర్తబలమెట్టిదోగాని; ఆమెపుట్టిననాటినుండి నరసింహామునకు వ్యాజ్యములలో మఱింత యెక్కుడు ధనము వచ్చుచుండెను. ఇట్లు ధనము తనకు హెచ్చగుటకుఁదనముద్దుల కూఁతు జననమేయని కొందఱు జోస్యులు చెప్పిరి. అందుచే నతఁడామెకు ధనలక్ష్మియని నామకరణముగావించెను. ఆమెకు సర్వవిధముల నాపేరు సార్థకమైనదే. ఇప్పటికి నరసింహాము ఏబది అరువదివేల ధనసంపన్నుఁడు.

ధనలక్ష్మినిగాంచుచు ఆదంపతులందుచుండెడి సంతోషమునకు మేరలేదు. ఆమెకు విలువగల దుస్తులుకొని యాడుకొను సామానులు లెక్కలేనన్ని తెచ్చిరి. ఆమె ఏడ్చుటయే తడవుగా నామెనోదార్చుటకుఁ జెప్పఁజాలనంత యాందోళము పడుచుందురు. నరసింహాము వేంకటరాజును జూచి దినదిన ప్రవర్ధమానమగు శుక్లపక్ష చంద్రరేఖబోలిన ధనలక్ష్మిని జూచి, ఇదిగో మీకోడలు అని చూపుచు ముఱియుచుండువాఁడు. వేంకటరాజాతని మాటలు విని నవ్వుకొనుచుండెడివాఁడు. ధనలక్ష్మి దినదిన ప్రవర్ధమానయై తన బిలిబిలిపల్కుల, చిఱునవ్వులఁ, దల్లిదండ్రుల కర్ణోత్సవ నేత్రోత్సవములు గావించుచుండును. కాళ్లగజ్జెలుగల్లుగల్లుమనుచుండ బుడుగులిడుచు, నింటదిరుగుచుండునపుడు నరసింహాము సంతోషమేమని వర్ణింతుము. అమ్మా, చిట్టి, ముద్దియ్యవేయన్న నెగిరిగంతిడుచుఁ దండ్రిని గౌఁగలించుకొనుచు వాని శరీరమున కమృతసేచనసౌఖ్యమొసఁగును. ఇప్పటికి ధనలక్ష్మి నాలుగైదేండ్ల వయస్సు బాలిక.

నరసింహము సంఘసంస్కరణాభిలాషి. తాను నమ్మిన విధానములను కేవల వాగాడంబరముతో వెలడింపక యాచరణలోఁ బెట్టఁగల కార్యశూరుఁడు. కుమార్తెకున్నత విద్యలచెప్పించి సన్మార్గవర్తినిఁ జేయవలెనని యాశయము గలవాఁడు. ఇతఁడు ప్రస్తుతపు శారదాచట్టము నామోదించిన వారిలోనొకఁడని చెప్పుటకుఁదగినవాఁడు. స్త్రీశక్తి, పురుషుఁడు సాధనము. స్త్రీ పురుషులు కలసినప్పుడే ఒక సంపూర్ణ వ్యక్తియేర్పడునని యాతని యాశయము. స్త్రీలుగాని, పురుషులుగాని ప్రత్యేకము కార్యాచరణమునకుగాని, సంసారనిర్వహణమునకుఁగాని చాలరని వానియాలోచన. కాన పైన చెప్పిన యంశములన్నిటను పురుషులతోఁ బాటు స్త్రీలకుఁగూడ బాధ్యత గలదనియు వీనికన్నిటికిని స్త్రీవిద్యయే ముఖ్యసాధనమనియు నాతని నమ్మకము. స్త్రీ విద్యయొక్కటియే దేశోద్ధారణమునకుఁ గూడ ముఖ్యసాధనమని యందురు. స్త్రీలకు చదువుట, వ్రాయుట, లెక్కగణితములతోఁ బాటు గృహకృత్య నిర్వహణమునుగూడ నేర్పించు చుండవలెననియు, అవియే కాక పాకశాస్త్రము కుట్టుపనులు, శిశుపోషణము ప్రసవ చికిత్స శిశుశిక్షణము ఇత్యాదులు గూడ నేర్పింప వలయునని యాతని యభిప్రాయము.

ఇట్టి యభిప్రాయము గలవాఁడగుటచే, రజస్వలానంతరము విద్యావతియై, లోకజ్ఞాన మెఱింగిన బాలికయైన వెనుక నామెకు వివాహముఁ గావింపవలయునని తలచుచుండె. కాని యాతని భార్య పూర్వాచారపరాయణురాలగుటచేఁ దన కూఁతునకు శాస్త్రోక్తముగా వివాహముఁ గావింపవలయునని కోరుచుండెను. ఈ విషయమై భార్యాభర్తల కప్పుడప్పుడు వివాదము జరుగుచుండెడిది. ఆమెను ఎంతమాత్రము స్త్రీలకు స్వాతంత్రితకూడదనియు వారికి విద్య అనవసరమనియు వారుపురుషులవలననే విచ్చలవిడిగాఁ దిరుగఁగూడదనియు వాదించుచుండెడిది. నరసింహము ఆమె నీసందర్భమున తనయభిప్రాయము తప్పని ఒప్పించుటకు ప్రయత్నించెను గాని యదిసాధ్యము కాలేదు.

ఇఁక తన యుద్దేశమునకెట్టులైన తన భార్యయడ్డువచ్చు చుండునని చింతించుచుండెడివాఁడు. అతఁడు తీరికయునప్పుడెల్ల నావా క్యమునచ్చు చెప్పుచుండెడివాఁడు. అదియెట్లనఁగా "అష్టవర్షా భవేత్ కన్యా నవవర్షా చ రోహిణీ, దశవర్షా భవేద్గౌరీ తదూర్ధ్వం రజస్వలా" యనియెడునట్టి పెండ్లి చేయు కన్యాదానకర్తలు ఘోర నరకాంధకారమున బడుదురనియు దలంచుచుండెను. ఇందుచే నరసింహము సంకల్పమునకు కళ్యాణముచే యాటంకము కలుగుచుండెను. అయిన నతఁడు తన యభిప్రాయము నిర్వహింప ప్రయత్నించుచుండెను.

పాఠకులారా! నాయనలాడ సమర్థుఁడగు భగవంతుని లీలలెట్లుండునో నెఱింగితిరా? ఒకనాఁడు మాణిక్యాంబ నందనుఁ బెంపుగ నోలలాడించుచును ఇంటిలోకిటికీ దాపున నాగరికముగ నుంచుకొనుచుండెను. ఇంతలో తనయుని తనయుఁడు చెల్లెలుతో ముద్దుమాటలాడుచుండ చూచి యానం దింపఁ దలంచెనేమో నరసింహమునకు గాలము ప్రాప్తించె నయ్యెను. "తండ్రి మాటలు వినకుండ తప్పుడు పని చేయకుము" అని చెప్పెను. నరసిం హము భార్యతోడ "నా కన్నతల్లీ! నీకు మృత్యువు వచ్చుటల నీయుండక మునుపే నేను నీకు బోధించుచున్నాను. నీవిండ్లకు బోయి మాటలు వినవలదు. నీ పెద్దల మాటలు వినుము" అని యాతఁడు దానిని దుఃఖముతో వెక్కి వెక్కి యేడ్చి "ఓ, పరమేశ్వరా! నా తదనంతరము నా బిడ్డను భద్రముగాఁ గాపా డుము. ఈ బాలిక సత్ప్రవర్తనగలదై మా కులమునకు పేరు తెచ్చు నట్లు చేయుము. పుట్టినింటికి మెట్టినింటికి కీర్తి దెచ్చునట్లు చేయుము" అని ప్రార్థించెను. ఆహా! అంతలోనె ప్రాణములు విడిచెను. అని ప్రార్థించి యాతఁడు తన భార్యచేతి కప్పగించి "నీవు నిరంత రము భారము నీది. నేను నీకిప్పుడు చెప్పు మాటలు మఱువకుము. మన యింటి పేరు సంరక్షణమునకు నీవు పాటుపడి సహించవ లెను. పెమ్మరాజైన జ్ఞానవతియైన వెనుక మన వేంకటరాజు కుమా రునకిమ్ము" అని చెప్పి చాలా మంది వారును బుద్ధిమంతులును. వినయ విధే

యసమన్వితుఁడు. నేనీమెను బుట్టినప్పుడే వానికియ్య సంకల్పించితిని. కావున, నామాట కెదురుచేయక, ధనలక్ష్మిని వానికిచ్చి వివాహము చేయుము. ఆమెకు విద్యాబుద్ధులు చెప్పించుము. ఉన్నతాశయుగాఁ చేయుము. పుట్టినింటికి మెట్టినింటికి వన్నె తెచ్చునట్లు చేయుము." అని యెన్నియో సంగతులు చెప్పి కుమార్తె నప్పగించి, వేంకటరాజును దరికిఁబిలిచి యిఁక వీరిరక్షణ మీ కేచూచుచుండవలయును. దిక్కులేని వీరికి నీవే దైవము వంటివాఁడవు. వీరిని ఆపదలయందు రక్షించి వీరిక్షేమము కనుగొనుచుండుము.'' అని ఇంకేమేమియో చెప్పి, బంధుమిత్రసమక్షమున సునాయాసముగా దన నాటక మీ ప్రపంచకమునఁ జాలించి పరలోకగతుఁడయ్యెను.

తరువాత వాని పరలోక క్రియలు నిర్వర్తింపఁ బడినవి. కాని, ఇంతదనుక జన్మించినదాదిగాఁ గష్టమన్న నెట్టిదియో యెఱుంగని నరసింహాము భార్యయగు కనకమ్మ, కూఁతురగు ధనలక్ష్మియు నిక్కట్టులకు లోనయిరి. భర్తృవియోగానల దందహ్యమానయై సతతము కనకమ్మ కన్నీరు కాల్వలై కార దుఃఖించుచు శుష్కించి కడుదుర్బలయై మంచము పట్టెను. ఎట్టకేలకు స్వస్థయై కనకమ్మ పొంగిపొంగిపొరలి వచ్చుచున్న దుఃఖము. నాఁపుకొనుచుఁ దాను నిరంతరము దుఃఖించుచున్నఁ దన పిల్లగతి యేమగునోయను చింత నొంది ధైర్యము వహించి కుమార్తెకు ధైర్యము చెప్పుచుండెను. మఱియు వేంకటరాజు మున్నగునారు తఱచువచ్చి యామెకు ధైర్యము చెప్పుచుండుటచేతను దానిప్పటి స్థితియందున్నదియుఁ గనకమ్మ గ్రహించుకొని తన దుఃఖమును క్రమముగా నడఁచుకొని, తనకుమార్తెయే సర్వమని నమ్ముకొని, యీ బాలిక సంరక్షణములోఁ దత్పరయై కాలము గడుపసాగెను. ఆమెనిరంతరముఁ దనకర్మమునే నిందించుకొనును గాని, దైవము నెగ్గాడదు.

ఆమెకు ధనమధికముగా నున్నదని మనకుఁదెలిసినదే; కావున ఆమె కొంతధనముఁబెట్టి భూములుకొని, కొంత ధనము వడ్డీలకిచ్చి వచ్చిన ధనమువలన జీవనముచేయదలఁచెను. అంతయాస్త్రియు నొక్కస్త్రీ వ్యవహరించుట కష్టముగదా? పాపము కనకమ్మకుఁ బురుషసహాయ మెవ్వరును లేరు. అందుచేనామె తెలివితేటల యందు నేర్పరియయిన వేంకటరాజు నద్దకుఁబోయి తన వ్యవహారముఁజూడవలసినదని కోరెను. వేంకటరాజు జేరికయిన నుపకారము సేయుస్వభావుఁడు; కాఁబట్టి యామె వ్యవహారముఁ జూచుటకయి యొప్పుకొనెను. తన వ్యవహారమంతయు వేంకటరాజు జూచుచుం డుటచేతఁ గనకమ్మ తఱచు నతనియింటికి వచ్చుచుఁ బోవుచుండు టచే నీకుటుంబములు రెండును గ్రమక్రమముగాఁ బాలునీరును బోలి నైక్యభావమునొంది మెలఁగదొడఁగెను.

7 వ ప్రకరణము

కనకమ్మకు వేఱే సంసారపు బాధలు లేకపోవుటచే నామె తన యేకపుత్రికయగు ధనలక్ష్మినే యన్నిటిగాఁ దలఁచుచు మిక్కిలి గారాబముతోఁ బెంపసాగెను. ధనలక్ష్మికి ఆరేండ్లు ప్రాయము రాఁగానే యామె తనభర్త యాజ్ఞానుసారము యక్షరాభ్యాసము సేయించి, విద్యచెప్పింపఁ దొడఁగెను. బుద్ధిమంతురాలగు నామెయుఁ ద్వరలోనే వ్రాయను జదువను నేర్చి, చదువుల సరస్వతివలెఁ బ్రకాశింపఁ జొచ్చెను. పురాణములన్న నెక్కుడు ప్రీతిపడు కనకమ్మ, నష్టాదశ పురాణములామెచేఁ జదివించియు, దానుజదివియు నందలి నీతులను నామెమన

న్నన లెక్క-ఁ జెప్పుచుండెను. ధనలక్ష్మి సహజముగా మృదు మధుర కంఠయగుటచే నామె పురాణము చదువు నప్పుడెంత యో మనోహరముగా నుండును. కనకమ్మ యామెకు సంగీతముం గూడఁ జెప్పించెను. విద్యారుచితోడ సంగీతమబ్బుటచే నామె పరి మళమబ్బిన బంగారువలెఁ బ్రకాశింపఁ దొడఁగెను. కనకమ్మ, ధన లక్ష్మికి సహస్ర సద్బుద్ధులు చెప్పుటయే కాక, పతిభక్తి మొదలగు సద్విషయముల నుపదేశములతోఁ [illegible] చుండెను. ధనలక్ష్మి వాని నన్నిటిని మిగుల శ్రద్ధాభక్తులతో నాలకించి. వానిని మనస్సు నందుంచుకొనెను. ఆమె సీత, సావిత్రిమున్నగు పరిశుద్ధ పతివ్రతా మతల్లుల చరిత్రలఁ జదువునప్పుడుగాని, వినునప్పుడుగాని, సంతోష పరవశురాలై నాఁటివలెఁ దానును బ్రతిదినము చిరకాల సౌఖ్యసంపత్తి శాలిని గావలెనని కోరుచుండెను. ఇదిగాక, సావిత్రి చరిత్ర చదువు నప్పుడు తానున్నన్నాళ్ళు భర్తను దన్ను విడిపోకుండ [illegible] వలెనని సంకల్పించుకొనెను. [illegible] శీఘ్ర కాలములోనే [illegible] స్త్రీలకు భర్త [illegible] [illegible]. ఆహా! [illegible] [illegible] [illegible]? [illegible] బుద్ధిమతి, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. మేము చెప్పలేము

గాని సాముద్రికమెఱిఁగిన బుద్ధిమంతులామె ముఖమండలముఁ జూ
చునపుడు మాత్రమామె కాపేరు సర్వవిధముల సార్థకమయినదని
పల్కుచుందురు. ఆమె చిన్నతనమునఁ దనతోడి బాలికలతో
బొమ్మల పెండ్లిండ్లుసేయుచు వారితో వియ్యము లందుచుండును.
గుజ్జన గూళ్లను వండి చెలికత్తెలకు వడ్డించి సంతోషముతో నా
డుకొనుచుండును. సాయంకాలములందు నందఱు బాలికల నొక
చోట గూర్చుండఁబెట్టుకొని, తాను జదివిన యష్టాదశపురాణము
లలోని చిత్రవిచిత్రములగు కథలఁజెప్పుచుఁ బతివ్రతలకథల వినిపిం
చుచు, దద్ధర్మముల వారిమనస్సుల కంటునట్లు బోధించుచుండును.
ఆమె తనతల్లితోఁగలసి తఱచు వేంకటరాజు నింటికిఁ బోవుచుండు
టయు, వాని పుత్త్రులతో నాడుకొనుచుండుటయుఁ గలదు. కామ
రాజునకుఁ జిన్ననాటినుండి యాటలాడుకొనుటయన్న మిక్కిలి
ప్రీతి. ధనలక్ష్మి తనయింటికి వచ్చి యాడుకొనుచున్నపుడు అతఁడు
ను నామెతో నెక్కువ చనువుతో నాడుకొన మనసుపడుచుండును.
ఇట్లాటలందు బ్రారంభమయిన వారి స్నేహము దినదినాభివృద్ధి
గాంచెనని వేఱుగ వ్రాయ నక్కఱలేదు. వేంకటరాజును గనకమ్మ
యు వారి స్నేహభావములఁజూచి మనస్సులో నేదియో తలఁ
చుకొని దైవసంఘటనమున నట్లయిన బాగుగనుండునని యనుకొను
చుందురు.

ఇట్లు దినదినాభివృద్ధిఁగాంచిన వారిరువుర స్నేహము, వారి
వయస్సు క్రమమున మోహముగాఁ బరిణమింపసాగెను. వారి
కొకరిపయినొకరికిఁ బ్రేమయుదయించెను. కామరాజు మిక్కిలిసౌం
దర్య వంతుఁడు. వాని సౌందర్యముఁజూచి యందఱాపేరు వానికి
సర్వవిధములఁ దగియున్నదని యనుచుందురు. సౌందర్యమునకుఁ
దగువిద్యయు, విద్యకుఁదగు బుద్ధియు, బుద్ధికిఁదోడు వినయమును
వానికి వన్నె తెచ్చుచుండెను. అతఁడు మిక్కిలి మెత్తని మనస్సుఁ
గలవాఁడు. అతఁడొకరికేదయిన యాపద సంభవించినదన్న సహిం

పనేరఁడు. తనయావచ్ఛక్తి వినియోగించి వారికిఁదోడుపడుటకే ప్రియత్నించుచుండును. ఇట్లుండ ధనలక్ష్మి శుక్లపక్ష క్షపాకరుని చందమున దినదినాభివృద్ధిఁ గాంచుచుండెను. ఆమె యెల్లప్పుడును గామరాజుతోఁ గలసిమెలసి యుండుటచేతను, నతని సుగుణ సంపద లన్నియు నెఱిఁగినదగుటచేతను నతఁడే తనకుఁదగిన భర్తయని తలఁచి యతనిని మనోవాక్కాయకర్మలఁ బ్రేమించుచు నాతనిఁ దప్ప నితరుని బెండ్లాడనని నిశ్చయించుకొనెను. మఱియు నామె ఎల్లసమయములందును, నతనినే భర్తగాఁగూర్పుమని పరమేశ్వరు నికి మ్రొక్కులిడుచుండెను. ఎల్లపుడునామె వాని నేతలఁ దుకొనుచుం డెను. ఆమెకు అతఁడు తప్పఁ బ్రపంచకమున వేఱేదియుఁగానబడ లేదు. ఇప్పుడామెయాతని తనమనస్సులోనిల్పి మునుపటి స్నేహభావమున గాక యొక యనిర్వచనీయ పూజ్యభావముతోఁ జూడసాగెను. మోహమెపు డుదయించినదో, యప్పుడే సిగ్గును దలచూప సాగెను. అప్పుడామె కామరాజునొద్దకు బూర్వమువలె గాక యించుక లజ్జతో నవనతశిరస్కయయి పోవును. తానాటలా డుకొనువేళలఁ గామరాజక్కడకు వచ్చినఁ, దటాలున లేచి యొక ప్రక్కకొదికి, తలవంచుకొనుటగాని, లేదాయాటకు స్వస్తిచెప్పి యక్కడనుండి పోవుటగాని చేయును. లేదా, తానతనిఁజూడనట్లు నటించి క్రీఁగంటి చూపులువానిపయిఁ దొలకించును. ఇప్పుడామె కామరాజునొద్ద మునుపటి చనువుతోఁ దిరుగుటలేదు. కామరాజు మనస్సునఁగూడ గాలక్రమమున నామెపయి మోహముదయించి, యల్పకాలములోనే యదితన ప్రభుత్వముఁ జూపసాగెను. ఇప్పు డతఁడుకూడ నామెవద్దకు మునుపటివలెఁబోవుటకు సిగ్గుపడుచుం డును. పూర్వమువలె నిప్పుడామెతో నాటలాడుటయున్నను నా మెతోఁ బ్రసంగించుటయున్నను లజ్జావశుఁడగుచుండెను.

ఆమె యెదురయినచో మఱియుఁ దలవాంచి యేదయినఁ బనికల్పించుకొని యచ్చటనుండి పోవుచుండును. ఆమె పేరు వినినం తనే వానిహృదయసీమనొక యనిర్వచనీయానందము వెల్లిగొల్పు చుండెను. ఆసంగతివాని ముఖలక్షణములే చెప్పక చెప్పుచుండెను. కామరాజు ఆమె సుగుణసంపదలు స్వయముగా నెఱిగినవాఁడగుట చే నామె యందుబద్ధానురాగుఁడయి, యామెనుదప్ప నితర స్త్రీ నెవతెనయినను వివాహమాడనని నిశ్చయించుకొనెను.

బ్రాహ్మణులలో నాచార ప్రకారము, తమ బాలికా బాలకులకు వివాహ విషయమున స్వతంత్రతలేదు. వారుతమ తల్లిదండ్రుల యిష్టానుసారము నడుచుకొనవలెను. తల్లిదండ్రులు తమ మనస్సునకెక్కిన వారికిచ్చి పెండ్లి సేయుదురు. పాపము తమ బాలురకును, బాలికలకు నొండొరులయందుఁ బ్రేమ యున్నదిలేనిది కనుఁగొనరు. పాపమా! ఆపిల్లలు సిగ్గువిడచి తమకు వారిపయి ప్రేమగలదని యెట్లుచెప్పగలరు? పోనీ, ఎవరేని సిగ్గువిడచి తమకు వారిపయి ప్రేమగలదని చెప్పినను, విని వారికిచ్చి వారికి బెండ్లి చేయరు. వారు బలవంతముగా వారికిష్టములేని వారితోగూర్చి వారిజీవనము నధోగతిపాలుసేయుచున్నారు. వారి యావజ్జీవ సుఖ దుఃఖ మూలాధారకమయిన వివాహములో నిట్టి పద్ధతియేమి సమంజసము? అయ్యో! మనసంఘమింత నీచస్థితియందున్నది కదా?

ధనలక్ష్మి కామరాజుల మోహామంతకంతకును వృద్ధికాఁజొచ్చెను. తుట్టతుద కావిషయము వేంకటరాజుకును, గనకమ్మకును దెలిసెను. వారి యన్యోన్యాను రాగమునకా యిరువురు మిక్కిలిగా సంతోషింపసాగిరి.

అంత వేంకటరాజు తన కుమారునికి, ధనలక్ష్మినిచ్చి పెండ్లి చేసిన బాగుండునని కుతూహలపడ జొచ్చెను. అత్యంత స్నేహితుఁడును బంధువునగు నరసింహాము కుమార్తె తన యింటికి వచ్చునని యువ్విళులూరఁదొడఁగెను. కనకమ్మకూడ వారియన్యోన్యానురాగమున కెంతయో సంతసించెను. ఎట్లయినఁదనకుమార్తెను గామరాజునకిచ్చి పెండ్లిఁజేసినఁబిల్ల సుఖపడుననియుఁ,దనకన్నులయెదుటనే యెల్లప్పుడుండుననియు నామె దలఁచెను. వేంకటరాజు తన భూములను వ్యవహారములను నతిజాగ్రత్తతోఁ జూచుట చేతను, వానిసాత్వికభావముఁ దానెఱిఁగినదగుట చేతను గనకమ్మ తప్పక తనకుమార్తెను గామరాజునకే యిచ్చి పెండ్లిచేయవలెనని దృఢనిశ్చయయయ్యెను. ఆమె చిన్ననాటినుండియుఁ గామరాజు విద్యావివేకములు, వినయ సౌశీల్యములు ప్రత్యక్షముగాఁ జూచినదగుటచేత నొకనాడు వేంకటరాజుతోఁ దన మనోభిప్రాయముఁ దెలిపెను. వేంకటరాజు ఇగివరకే యీవిషయమయి యాలోచించుచున్న కారణమునను నరసింహాముకోరిక నెరవేర్పఁదలచియు నామె చెప్పిన సంగతి కత్యంత సంతుష్టాంతరంగుఁడయి తన సమ్మతిని సూచించెను.

8 వ ప్రకరణము

పవలెల్లను దన కిరణజాలముల నలుప్రక్కల వెదజల్లి యలసటఁజెందిన సూర్యుఁ డపరసముద్రమునజలకమాడఁబోవుచున్నట్లు గ్రుంకెను. పశ్చిమదిక్తటమున వరుణుని కాంతయొండఁబోసినకుంకమముఁబోలి సంధ్యారాగము క్రమ్ముకొనెను. గొల్లలు తమ తమ యావులమందలను దోలుకొని నెలవులకువచ్చుచుండిరి. మేఁతకయి పోయిన పక్షులు తమతమ మేఁతలు చాలించి నీడాభిముఖములయి బారులుగట్టిచేరుచుండెను. పగలెల్ల కార్యస్థానములఁ బనులు చేసి యలసిన యుద్యోగస్థులు ఊరివెలుపలి మయిదానములయందును నుద్యానవనములందును విహరింపసాగిరి. క్రమక్రమముగా ౬ గంటములనుండి కారుమేఘములవలె చీకటు వ్యాపింపఁ దొడఁగెను. ఆకసమున నొకటిరెండు నక్షత్రములు తమ యల్పకాంతులతోఁ దలసూపసాగెను. అనంతరము ఏవారికిఁగాని కష్టములు శాశ్వతములుకావని కాలపురుషుఁడు చాటఁవెచ్చిన ఢమరుకమట్లు చంద్రుఁడుదయించెను. దుఃఖానంతరము సౌఖ్యములు గల్గునపుడు మనుష్యుల హృదయములువలెఁ జంద్రోదయమునఁ గలువలు వికసించెను. అనంతరము చంద్రకాంతశిలలు దయార్ద్రుని హృదయము వలెఁ గరఁగసాగెను. సముద్రము కృతకృత్యుని యంతరంగము కరణి నుప్పొంగఁ దొడఁగెను. చీకట్లు బలవంతుని బారికోడి పారిన దీనునివలె జెదరి పోఁజొచ్చెను. పరాభూతుని ముఖమండలమట్లు దిక్కులు వెలవెల బాఱెను. ఉపాధ్యాయుని రాకచే బాలుర దుష్కృత్యములట్లు చంద్రోదయమున జారచోరుల సంచారము లాఁగిపోయెను. పగలు సూర్యతాపము చేఁదపింపఁబడిన భూమి, మిత్రునిచే నోదార్పఁబడిన మానవునిహృదయము తెఱఁగున చంద్రికాశీతలమున నుపశమిల్లెను. ప్రబలులయెదుట నల్పులు నిలువ లేరనునది దెల్పునట్లు చంద్రోదయమున నక్షత్రములు క్రమక్రమముగాఁ గాంతిహీనములయి యదృశ్యములయ్యెను. జ్ఞానోదయానంతరము యోగీశ్వరుని మానసము చందమున లోకము చంద్రికా సంశోభితమయి ప్రసన్న భావమొం

దెను. అట్టి హృదయాహ్లాదకరమగు వెన్నల వృథాపఱుపఁగూడదని కాఁబోలు పెక్కురుజను లనేకవిధముల నావెన్నెలబయట విహరింపఁ దొడఁగిరి.

ఆ నాఁడు కృష్ణపక్షపుఁ ద్వితియ చంద్రుఁడు తన త్రయోదశ కళల నొప్పారుచు నెల్లవారికి నానంద సంధాయకుండయి, యుండెను. అట్టి సమయమున ధార్మికపురమునందలి బాహ్యోద్యానమున నెవ్వరో విహరింపసాగిరి. వారిద్దఱుస్త్రీలును నొక పురుషుఁడునొక బాలికయునైయుండిరి. వారి యప్పటిచేష్టితములుచూడ నా వేసవి వెన్నెలలో విహరించుటకు వచ్చినట్లు పొడఁగట్టును. పురుషుఁడును స్త్రీయు నొకే వరుసగా నడుచుచుండిరి. వేఱొక తె వారి వెనుక ననుసరించి పోవుచుండెను. బాలికమాత్రము వారి నెవ్వరిని ననుసరించి పోవుట లేదు. ఆమె యా యుద్యానవనమందు గుబురుగా బెరిఁగిన పూలచెట్లయందుఁ బూవులఁ గోసియు, నొక చెట్టు కడనుండి వేఱొక చెట్టుకడకు బరువులిడుచు నాడుకొనుచుఁ జెట్ల నీడలఁ దాఁగుకొని వారు తమ్ముఁ బిలుచుదాఁక మఱుఁగువడుచు వినోదించుచుండెను. మధ్య మధ్య నా స్త్రీపురుషులామెను జెట్ల పజ్జకుఁ బోవలదనియు, బురుగుబుట్టలుండుననియు, మందలించుచుండిరి. కాని చపలస్వభావులగు పిల్లల కీమాటలు వినఁబడునా? ఆ బాలిక వారిమాటల లెక్కసేయక సహజచపలత్వముచే నట్లె తిరుగుచుండెను. అప్పుడట్లు విహరించుచున్న స్త్రీ పురుషులకీక్రింది సంభాషణము జరిగెను.

పురుషుఁడు:—వీరికి దినదినము నొకరిపైనొకరికి మోహా మభివృద్ధి చెందుచున్నది. ఇట్టి యీయిరువురకు వివాహాము జరిగినచో నది నిరంతరాయమయిన ప్రేమతోఁ జెలువొందుచు శోభించును సుమీ. అన్యోన్యానురాగము లేని పెండ్లి యెప్పుడు సౌఖ్యదాయకముగాదు. ఏమి నీయుద్దేశము?

మొదటి స్త్రీ:—వారి యన్యోన్యానురాగముఁ జూచిన నాకు ముచ్చ టవేయుచున్నది. పెండ్లికాక మును పేయొకరిపయి నొకరి కింతటి ప్రేమానురాగములు కలవు. ఇంక వివాహమయిన వెనుక నెంతగా వృద్ధి పొందునో?

రెండవ స్త్రీ:—నాకును నట్లే తోఁచుచున్నది. దైవానుగ్రహము వలన నా యిరువురకును శీఘ్రముగా వివాహమగుగాక. నాకు వారివివాహమహోత్సవము శీఘ్రముగాఁ జేయింప వేడుక పొడముచున్నది. ఆహా! అలక్ష్మి సద్గుణముల నెంతని వర్ణింపఁగలము. వెదకిన నొక్క దుర్గుణమైననామెకడఁగానఁ బడదు. ఆమె కీసద్గుణములీచిన్నతనములోనే యెట్లుఁగలిగెను?

పురుషుఁడు:-అవి స్వభావసిద్ధమగు సద్గుణములు. నేర్చుకొందుమనిన నలవడునవి కావు. అవునుగాని; వారి వివాహము శీఘ్రము గాఁజేయవలసినది. నాయదృష్టము చేతనే నాకిట్టికోడలు రాఁగలుగుచున్నది. ఆమె మెట్టిన యేయిల్లు పవిత్రముఁ గాకయుండును?

రెండవస్త్రీ:- నిజమే, నిన్న నేనామెను నావద్దఁగూర్చుండఁ బెట్టు కొని నీవెవరిని బెండ్లాడెదవని యడిగితిని. పాపమామె తలవాంచుకొని చిఱునవ్వునవ్వి యూరుకొనినది. కాని నే నామె ముఖలక్షణముఁ బట్టి గ్రహించితిని. అయిన నామె నోటినుండి వినవలెనని యితరుల పేరులఁగొన్ని చెప్పి వారినిఁ బెండ్లాడుదువాయని ప్రశ్నించితిని. అంతనామె కన్నుల నీరుకార్చుచు నిస్తబ్దయయినది. అంతనేనామె హృదయము నొప్పింపఁగూడదని తలఁచి మారాజును బెండ్లాడుదువా యని ప్రశ్నించితిని. అంతనామె ముఖము ఇంతయైవికసిత మయినది. లోకజ్ఞానమెఱిఁగిన బాలిక లింతకంటెఁ దమ మనోభిప్రాయముల నెట్లువ్యక్తీకరింతురు?

అని యింక నేమేమో చెప్పఁబోవుచుండ వారిప్రసంగమున కంతరాయముగ నొక ధ్వనివినవచ్చెను. వెనుక దిరిగిచూడ వారికి ఆబాలిక కనఁబడ లేదు. అంతవారామె చెట్లచాటుననడిచివచ్చుచుఁ గాలుజారి యందుఁజెట్లక్రిందఁగల నూతిలోఁ బడెనని గ్రహించి తత్తరములో నాదిక్కునకుఁ బరుగెత్తివెళ్లిరి. అక్కడనొక నేల నూయియుండెను. ఆబాలికయునందు మునిఁగి తేలి కనఁబడెను. గాని వారికామెను రక్షించు నుపాయమేమియుఁ దోఁచినదికాదు. ఆమె రెండవపర్యాయము మునిఁగి తేలెను. పాపమాపురుషున కేఁతరాదు. ఆతఁడేమి చేయుటకునుదోఁచక యూరకవాపోవఁజొచ్చెను. ఆహా! విపత్సముద్రమునఁ జిక్కువడిన వారికి రోదనముతప్ప యేది కర్తవ్యమగును? ఇంక స్త్రీల యార్తనాదమునకు మేర యే లేదు.

ఇంతలో నాకస్మికముగా నాతోఁటలోనుండి యెవరో యతి శీఘ్రగమనమున వచ్చునట్లు వారికి పదశబ్దము వినఁబడెను. వారందఱా దిక్కునకు దుఃఖపరవశులయి, దేవుఁడే సుగుణములరాసి యగు నాబాలికను రక్షింప మనుష్యవేషమున వచ్చుచున్నాఁడని తలఁచిరి. శీఘ్రగమనమున బరువెత్తి వచ్చుచున్న యా విగ్రహము వీరెవ్వరితోడను మాటలాడక తటాలుననూతిలో దుమికి వీరికాశ్చర్యముఁ గల్గించెను. దుఃఖమగ్నులయి యేడ్చుచున్న వీరావచ్చిన వారెవ్వరో కనుఁగొనజాలక పోయిరి. ఇంచుకసేపులో నూతిలో నుండి "త్రాడు దిగవిడువుఁడు. ఆలస్యము జేయకుఁడు" అను కేకలు వినఁబడెను. తక్షణమే యాపురుషుఁడు నూతికిఁగట్టిన యేతాము త్రాడునువిప్పి గబగబలోనికిఁ జాగవిడిచెను. ఇంతవఱ కాబాలిక నీటిలో మునిఁగియున్నదికదా. ఇంక నెట్లు బ్రతుకఁగలదని మావారకులు సందేహపడనక్కఱ లేదు. నూతిలోనికి దుమికిన నూతనపురుషుఁడామెను వెంటనే పట్టుకొని తనతొడపయి నాసించుకొని నూతిప్రక్కలకు కాళ్లుచాఁచి నిలువఁబడియుండెను. కొన్నినిముషములకు ఆమనుష్యుఁడు ఆబాలిక నొకకరమున గట్టిగఁబట్టుకొని,

స్త్రీ తాను వేఱొక చేతఁబట్టుకొనివీూఁది కెగఁబ్రాఁకి వెలుపలికిఁదెచ్చెను. తెచ్చియామె కుపచారములు సేయఁదొడఁగెను ఇట్లుకొంతసేపు ఉపచారములు సేసిన వెనుక నాబాలిక కనులువిప్పి చూడసాగెను. కానియేలొకో మఱలఁదన కనులుమూసికొని తలవాంచుకొని యూరకుండెను. ఆరక్షకుఁడెవ్వఁడు?

ఆబాలిక తెలివిఁగాంచిన వెనుక నాపురుషుండు ఆబాలికను రక్షించిన వాఁడెవడని తేరిపారిజూచెను. పోల్చికొనిన వెనుక వాని ఆశ్చర్యమేమని వర్ణింతము. అతఁడు వెంటనే "ఓరీ! రాజా! నీవఁటరా! ఎంతసాహసించితివి. నీమూలముననఁగదా యీబిడ్డ బ్రతికినది. నీసాహసమునకు మెచ్చితిని." అనియాతని కౌఁగలించుకొని, యాస్త్రీలతో "ఇదిగో వీఁడుమన రాజే" అనిచెప్పి నప్పుడా స్త్రీలు, నా బాలికయు బొందిన సంతోషమున కవధియేది? ఇంక నా మొదటి స్త్రీ యానందము వర్ణించుటకంటె నూహించుట సుగమమని మాయభిప్రాయము.

9 వ ప్రకరణము

చదువరులారా, ఆనాఁడుద్యానవనమున విహరించుచున్న స్త్రీపురుషులు బాలికయు నెవ్వరో మీకుఁ, దెలిసియేయుండును ఆదిన మువెన్నెలయత్యంతమనోహరముగనుండుట చేతను, ఇంటివద్దచల్లని వాయువు లేకయుమ్మదముగానుండుట చేతను వెంకటరాజు తనభార్యతోఁగనకమ్మతోఁగలసియుద్యానమునకు విహరింపఁబోయెను. వారి ననుసరించిధనలక్ష్మియుఁజనినట్లుమాపాఠకులకుఁదెలిసియేయున్నది. కామరాజుకూడ వారితో ననుసరించి, పోవుటకు సంసిద్ధుఁడయ్యెను, గాని వెంకటరాజు అతనినింటివద్దనుండి చదువుకొనుమని యాజ్ఞా

పించియుండెను. కనుక వానికి వారితో ననుసరించిపోవుటకు వీలుపడలేదు. చదువరులారా, కామరాజున కింటివద్ద రాజనియు, ధనలక్ష్మికి 'లక్ష్మి'యనియుఁ బిలుచుచుందురు. ఆనాఁడు వారా యూద్యానమునఁ జక్కఁగఁ దమ యనిర్వచనీయపరిమళముల దిక్కుల వెదజల్లుచు ఘ్రాణరంధ్రముల కాహ్లాదముఁ గల్గించు పుష్పగుచ్ఛముల కలరుచు, తెలివెన్నెలలోఁ గనుల కానందకర మగు ప్రకృతి సౌందర్యమును నేత్రోత్సవముగాఁ జూచుచు హాయిమీరఁదమ శైత్యగుణము విస్తరించుచు, వీఁచు తెమ్మెరలకు, మైమరచుచు, నిష్టాగోష్ఠి ప్రసంగించుచు విహరింపసాగిరి. ఆ యుద్యానమందు బారులుతీరి పుష్పగుచ్ఛ పరిశోభితము లగు పలువిధముల పూలచెట్లుగలవు. వానినిఁ జోద్రిదిసేసి,రక్షిం చుటకొక తోటమాలి, యందొకచిన్న గుడిసెకట్టుకొని వాసము చేయుచుండెను.

ఆపూల చెట్లను వర్షకాలమునందక్కఁ దదితర కాలముల నీరువోసి పెంచుటకొక దిగుడుబావియు,నక్కడక్కడ నొకటిరెండు ఏతాములుగల నేల నూతులును గలవు. ఆనాఁడు వారట్లుద్యాన మున విహరించు చున్నపుడు బాలికయగు ధనలక్ష్మి తనతల్లి మున్నగువారిమాటలు లెక్కసేయక యాతోటయందుఁ బెక్కువిధ ములఁగ్రీడించుచు విహరింపసాగెను. అట్టి సమయమున నామె యొక చెట్టునీడఁగల నేల నూతిలోఁ గాలుజారిపడెను. పడిన శబ్దము కర్ణ పటములఁబడుటయె తడవుగ నీముప్వురు నచ్చటికిఁ బరుగెత్తి వెళ్ళిరి. కాని యేమియుఁజేయలేక యార్తనాద మొనరింప సాగిరి

ఇట్లుండఁ దండ్రిచే నింటివద్దఁగూర్చుండి పాఠములఁ జదువు కొన నాజ్ఞాపింపబడిన కామరాజు పుస్తకములఁబట్టుకొని కూర్చుం డెను, గాని నిజముగా వానిదృష్టిపాఠము మీఁద లేకుండెను. వాని మనస్సు మాటిమాటి కాయుద్యానమున వారితోఁగూడఁ

గలిసి విహరింపవలెనని తొందరపెట్టుచుండెను. బాలుర స్వభావము లతిచంచలములు కదా? కనుక నతఁడు తనపుస్తకముల నొకమూల విసరివైచి, యాతోటఁజొచ్చి, తండ్రిచూచినఁ గోపించునేమోయని భయమున వారికంటఁబడకుండ వారివెనుకనే యుండందు విహరింపసాగెను.

ఇంతలో ధనలక్ష్మి నూతిలోఁబడిన చప్పుడును,దల్లిదండ్రుల యొక్కయుఁ, గనకమ్మయు నార్తనాదమును వీని చెవినిబడెను. తక్షణమే యితఁడందులకు శీఘ్రగమనమునఁబోయి, యీఁతనేర్చిన వాఁడును సాహసుఁడును గనుక తటాలునలోనికి దుమికి యామెను జేతబట్టుకొని రక్షించెను. మఱికొన్ని నిముసములాలస్యమయిన ధనలక్ష్మి బ్రిదుకుట తప్పక దుర్లభమయి యుండును. నూతినుండి వెలుపలికిఁదీయఁబడిన ధనలక్ష్మి సమీపమున నల్వురు గూర్చుండి యుపచారములు సేయుచుండఁ, గామరాజామె శరీరమును బాడి బట్టతో నొత్తియు, గాలుసేతులురాచి, నూతఁబడిన వారికిఁజేయ వలసిన ప్రథమచికిత్స యత్యంతనైపుణ్యముతోఁ జేయసాగెను. కొంతసేపటి కాయుపచారముల వలనఁ దెలివినొంది, కన్నులవిచ్చి యామె తనయెదుట మూర్తీభవించిన సౌందర్యరాసియా యన్నట్లు కన్పడుచుఁ దనకుపచారములు సేయుచు, దనవిలాస మనోహర దృక్ప్రసారమునకయి యాశించి వేఁచియున్న కామరాజును, జూచి, పులకితశరీరయై, లజ్జవెంపున నీషదవనత శిరస్కయయ్యెను. ఆముహూర్తమెట్టిదియోకాని, యిప్పటినుండియు వీరిరువురకు నొండొరులపైఁగల ప్రేమ మఱింత గాఢముగా హృదయసీమలఁ బాదుకొని విస్తరింపసాగెను. ఆతని నామాక్షరములు కర్ణపుటములఁ బడినంత నామెసంతస మొందుచుండును. ఆదినమునుండియు, గనకమ్మకును, వేంకటరాజుకును, దప్పక వారిరువురకుఁబెండ్లిచేసి తీరవలెనను దృఢనిశ్చయము గలిగెను.

తరువాత మృత్యుముఖమునుండి తనకుమార్తె కామరాజు వలన నుద్ధరింపఁబడుట కమందానంద మొంది వేంకటరాజుతో నొకమారు కామరాజుఁ దన యింటికి దోడ్కొనిరాఁ కోరెను. వేంకటరాజును వారిరువురకు వివాహకార్యము చేయుటేయవశిష్టముతప్ప, నింక నెట్టియాటంకములును లేనందున, గామరాజును వారింటికిఁ బంపఁ దలఁచియట్లే వెళ్లనిశ్చయించెను. కామరాజు మిక్కిలియానంద మొంది, మరునాఁడు కనకమ్మ మున్నఁగువారితోఁ గలిసిఁ కాఁబోవు నత్త వారింటికిఁబోవుదుననియుప్పొంగెను. కనకమ్మయుసుగుణరాసియగు తననూతనజామాతస్వగృహమునకురానుఁట చేబొందినయానందము కవధిలేదు. ఇంక మనోహరుని యాగమనమున ధనలక్ష్మి యానందము వర్ణించుట కంటె నూహించిన బాగుగనుండును. ఔను! అట్టి సుగుణ సంపదలతో విరాజిల్లు బుద్ధిమంతుని నేతల్లిగూఁతులు అల్లునిగా మనోహరునిగాఁ గోరి యువ్విళు లూరకుందురు? కనకమ్మ యింటికి వాఱందరు ఆనాఁడు గుఱ్ఱపుబండ్లతోఁ బోయిరి. కామరాజుతో, వానితల్లి యన్నపూర్ణమ్మ కొత్తవియ్యాల వారియింటికి వెళ్లినదని వేఱుగ, జెప్పనక్కఱ లేదు. అందఱును వేఱువేఱు గుఱ్ఱపుబండ్లలో గూర్చుండిరి.

వారుపోవుత్రోవలో ననేకములగు నుద్యానములు, నిజ పుష్పపరిశోభితములై నిజవాసనాప్రభాసముల దిక్కుల వెదఁజల్లుచుండెను. వారికాయెడ మెలమెల్లగా వీఁచుచున్న చల్లతెమ్మెరలును, గృహాగతములగు శకుంతముల మధురరుతములును, సాంధ్యారాగప్రకాశిత రక్తవర్ణాకాశమును వేయేల సర్వప్రపంచమును, సర్వజీవరాసియు, దమ దాంపత్యమును స్తుతించునట్లు పొడఁగట్టసాగెను.

వారు గృహముఁజేరుసరికి రాత్రి కావచ్చెను. కామరాజ పరిమితానందకందళిత హృదయుఁడై తనమనోహరి యింటికి నేఁడు అల్లునిగా రాఁగల్గితినని యుప్పొంగ సాగెను. అతఁడుచావడి యందు నిలువఁబడఁగాఁ బెక్కుఱు సేవకులు, బంధువులు ఇరుగు పొరుగు నమ్మలక్కలువచ్చి, మూఁగి వీరి దాంపత్యముకత్యంత సంతుష్టాంతరంగులయిరి.

బంధువులయు, బరిచారకులయు, నిరుగుపొరుగు నమ్మ లక్కలయు సందడులడఁగిన తరువాత మన కామరాజాచావడిలోఁ బచారుసేయుచు నప్రియత్నముగాఁ దన కెదురుగనున్న గదిలోనికి దృష్టిసారించెను. అంతట వానికొక్క ఛాయాపటము కన్నులఁబడి యాశ్చర్యచకితునిఁ గావించెను. అది యెవ్వరి ఛాయాపటము? తనదే. దానికెదురుగ వేఱొక ఛాయపటము దృష్టిగోచరమయ్యెను. అది ధనలక్ష్మిదని కుశాగ్రి బుద్ధులగు మాచదువరులూహించియే యుందురు. వెంటనే యతఁడా గదిలోనికిఁ బోయినిలిచెను. అం దొక, కుర్చీయు నొకబల్లయు గలవు. ఆగఁడా కుర్చీపైఁ జతికలఁ బడిన వెనుక నతనికాబల్లపయిఁగల పొత్త మొకటి కనఁబడెను. చూడఁగానే దానిపయి ధనలక్ష్మియనిపేరు వ్రాయఁబడి యది యెవ్వరిదో తెలుపుచుండెను. ప్రేరిత హృదయుడయి కామరాజం దేమివ్రాయబడియున్నదోయని దానిని దెఱచిచూచెను. దానియం దేమియున్నది? భక్తులు రామకోటి వ్రాయుతెఱఁగునఁ దనపేరే యాపుస్తకమునిండను బునరుక్తిదోషమనక వ్రాయఁబడి యుం డెను. అంతనతఁడు తనమనస్సులో "నిజముగా ధనలక్ష్మియే వ్రా సినదా? లేక యెవ్వరయిన వ్రాసిరా? ఎవరైన వ్రాయుటకేమి యవసరము? ఇది తప్పక నాప్రియురాలు ధనలక్ష్మియే లిఖించి యుండవలెను. ఆహా, ఆమెకు నాపయిఁగల నిర్మలానురాగము నెంతకొనియాడఁగలను? దీనికిఁబ్రతిగానేమి యొసఁగి యామెకు నాకృతజ్ఞత చూపఁగలను.? నిజముగా బూర్వజన్మమున గొప్ప సుకృత మొనరించినవాఁడను. లేకున్ననిట్టి నిర్మలాంతఃకరణయగు

సతినెట్లు బడయఁగలను?" అని యింక నేమేమో యాలోచించు కొని పరవశుఁడయియుండ నింతలో నొక సేవకుఁడచటికివచ్చి వాని యూహాప్రవాహమున కంతరాయముఁ గల్పించెను. అంతనతఁడా మె యెట్లుతన్ను నిర్మలప్రేమతో వరించుచున్నదో యట్లేతాను నామెనువరింప దృఢముగ సంకల్పించుకొని మెల్లనఁనచ్చోటు వాసి వెలుపలికిఁ బోయెను.

---

10 వ ప్రకరణము

ఆమఱునాఁడు కనకమ్మ యింట గొప్పవిందు చేయఁబడెను. అందుఁగనకమ్మ స్వయముగా శ్రద్ధవహించి, యాకార్యము నిర్వ హించెను. ఆవిందునకుఁ బెక్కురు బంధువులు స్నేహితులువచ్చి విందారగించి ధనలక్ష్మి కామరాజుల యనుకూల దాంపత్యమున కత్యంత సంతుష్టాంత రంగులైరి. కనకమ్మ తనయల్లునింకొక దినముఁగూడ దన యింటనిలువుమని నిర్బంధపెట్టుటచేఁ గామరాజు అందులకు సమ్మతించెను. సాయంసమయమునఁ గామరాజత్తవారి తోటలో విహరింపఁబోయెను. ధనలక్ష్మియుఁ దల్లియొద్ద సెలవు గయికొని, తనతోడనాడుకొను కొందఱు బాలికల సహాయముగాఁ జేసికొని కామరాజునకుఁ దెలియకుండ నచ్చటికిఁ బోయెను. అందు ధనలక్ష్మి తన యీడుబాలికలతో విహరించియుఁ, దీగ యుయ్యాల నూఁగియు, నారముగ్గిన ఫలముల భక్షించియు, దుమ్మె దల మధురనాదముల కలరియుఁ బక్షుల శ్రావ్యరుతముల సంత సించియుఁ బెక్కుగతుల వినోదింపసాగెను. ఇట్లుకొంతసేపు తన యీఁడుజోడుగల బాలికలతోఁగలసిమెలసివిహరించి,యనంతరముఁ గొన్ని పుష్పములఁ గోయసాగెను. ఇట్లుకోసియాపుష్పములఁదన

యొడిలోఁ బెట్టుకొని, యచ్చోటఁగల యొక సుందర శిలావేదికపయి నుపవసించి వానిని నొక దండగాఁ గుచ్చుచుఁ జెలికత్తెలతో ముచ్చటలాడుచుండెను. అప్పటికి వారి సంభాషణమున కవధియు నాదియుఁ గలిగినట్లుఁ గనఁబడదు. వారు సంభాషణాసముద్రమున మగ్నులయి సర్వమును మఱచియుండిరి.

ఇంతలో నచ్చోటకు విహారణార్థము పోయిన కామరాజా ప్రదేశమునకు మందమంద గమనమునవచ్చి, ధనలక్ష్మితోఁ బ్రసంగింప నుత్సుకుఁడయ్యెను. అంతనతఁడొక సందర్భముఁ గల్పించుకొన నుద్దేశించి వారిని సమీపింపదొడఁగెను. దూరమునుండియే వానినిఁ జూచిన మనధనలక్ష్మియు నామె చెలికత్తెలు హాస్యములాడ సాగిరి. కామరాజు వారి హాస్యపూర్వక ప్రసంగమునువిని, తాను బ్రసంగింపఁబోవుటకు సందర్భము దొరికెనని సంతసించి మెల్ల మెల్లన వారున్న యెడకరిగి "నాగార్కి మీరేమి సంభాషించుచున్నారు? అని ప్రశ్నించెను. ధనలక్ష్మి తనసహజసుందరమంద హాసాలంకృతవదన మించుకవాంచి నిరుత్తరయయ్యెను. అంతనతఁడు తత్సమీపముఁగల యొకశిలాతలముపయిఁబానునుగూర్చుండియిట్లు సంభాషింపసాగెను. "లక్ష్మీ! నీముఖ లక్షణములుచూడ మిగుల నలసినట్లు గన్పడుచున్నావు. ఇంతశ్రమపడి యీపుష్పములఁ గోయుటకుఁ గారణమేమి? ఏదయిన దేవతాపూజ చేసెదవా యేమి.?

ధనలక్ష్మి: అవును. అందును గురించియే.

కామరాజు: అట్లయిన నెందునిమిత్త మీపూజ సేసెదవో వినఁదగిన దేని చెప్పుము.

ధ:- దాని కారణము మీకేఁదుకు? ఆకారణము మీకుఁ జెప్పఁదగదు.

కా:- (చిఱునవ్వుతో) కారణము నీవు చెప్పకున్నను నేను గ్రహించితిని.

ధ:- అట్లయిన మఱల నన్నడుగ నేల?

కా:- మృదుమధురమగు నీనోటనుండి వినవలెనని.

ధ:- అట్లయిన వినుఁడు. ఇవి యీ రాత్రిదేవ్రని పూజకొఱకు.

కా:- ఈ రాత్రియేమి పూజ సేసెదవు? ఈ దినము శుక్రవారము కాదే. లక్ష్మిపూజ సేయుటకు.

ధ:- శుక్రవారముకాకున్నఁ బూజసేయఁగూడదా?

కా:- ఏలచేయఁగూడదు. కాని, ఇది యిందునిమిత్తము కాదు.

ధ:- ఎట్లు గ్రహించితిరి?

కా:- పరేంగిత మెఱుంగఁగల వారన్నియు నెఱుఁగుదురు.

ధ:- అట్లయిననేమి కారణమో మీరే చెప్పుఁడు.

కా:- చెప్పెదనా? చెప్పినదాఁక నుండి యదికాదనఁగూడదు.

ధ:- కాకున్న, ననఁగూడదా?

కా:- ఎందుకిన్ని మాటలు వినుము. ఎవ్వని నీవు దైవముకంటె నెక్కుడుగా భావించి, వానికయి రాత్రింబవళ్లు ధ్యానించు చున్నావో వానికొఱకు.

ధ:- ఇదికేవల మబద్ధము. నాకెవరు దైవముకంటె నధికులు? ఇది మీరెట్లు గ్రహించితిరి?

కా:- ఎట్లా, మొట్టమొదటనే చెప్పితిని. పరేంగిత గ్రాహులన్ని యు నెఱుఁగుదురు. ఒకరు చెప్ప నేల? ఈ లతలు చెప్పు చున్నవి. ఈ పుష్పములు చెప్పుచున్నవి ఈ శకుంత సం తానములు చెప్పుచున్నవి. ఈ మందమలయానిలుఁడు చె ప్పుచున్నాఁడు. ఈనీలవర్ణాకాశము చెప్పుచున్నది. ఈ నీ ముఖము చెప్పుచున్నది. నీమనస్సు చెప్పుచున్నది. వేయేల నీగదియందలి సర్వపదార్థములును నెలుఁగెత్తి చెప్పుచున్నవి. అవునా, కాదా?

ధనలక్ష్మి యింకఁదన మనోభావమును నాతనికడ దాప లేకపోయెను. ఎంత ప్రయత్నించినను నామె సుందరమందహాసాలంకృతమై సంపూర్ణానురాగ సూచకమయిన యక్షియుగమే యీ సంగతినిఁ జెప్పక చెప్పుచుండెను. నిర్మలజలసదృశమగు నామెహృదయమున నీగంభీరభావము ప్రతిఫలితమగుచుండెను. చతురుఁడగు కామరాజువద్దఁ దన మనోగతమును దాపలేక పోయితినని విచారమప్పుడు ధనలక్ష్మి హృదయమునఁదోఁచెను. అంతనామె యింక దాచుట వలనఁ బ్రయోజనము లేదని యెఱిఁగి యింతవఱకుఁ దాను గ్రుచ్చిన పూలదండ వానిమెడలోవైచి యమందానందమొంది సరసగోష్ఠిఁబ్రసంగింప సాగెను. వారటుల మయిమఱచి యొకరితో నొకరు సరసగోష్ఠి ప్రసంగించుచుండ సూర్యుఁ డపరవారధి మునిఁగి యింక గృహాభిముఖుఁడైచను వేళయయినదని తెలుపఁదొడఁగెను. అంతనామె తనతోడ వచ్చిన చెలికత్తెలఁ బిలుచుకొని ప్రియుని యొద్ద సెలవుఁగయికొని గృహాభిముఖయై పోసాగెను.

కామరాజు వారి వెనువెంటనే తానును గలసి పోవుటకు సిగ్గుపడియో, లేక మఱికొంత సేపుండి పోవనుద్దేశించియో, యింక గొంతవఱకందు మసలెను. ఆతఁడట్లందు గొంతవఱకాగి, తదేకహృదయముతో గృహోన్ముఖుఁడగుచుండ, నాయుద్యానవన సమీపముననుండి నొక కాషాయాంబరములు ధరించి వచ్చుచున్న సన్న్యాసి వానికి దృష్టిగోచరమయ్యెను. అతఁడు కామరా జుండుచోటికే వచ్చుచుండెను. కామరాజతనిచూచి ఆతండు గొప్పయోగివలె గానఁబడుచుండుటచే నాతని సత్కరింప బుద్ధిపొడముటచే నాతనివద్దకుఁబోయి యాతనికి నమస్కారము గావించి, మహాత్మా! మీవంటి పెద్దలు ఏదియో గొప్పకార్యముండకపోయిన మావంటి అల్పులకు మీదర్శన భాగ్యమియ్యరు. కాన దయచేసి స్వల్పమర్యాదలను గైకొని మీరువేంచేసిన కార్యము చెప్ప వేడుకొనుచున్నాను." అని యాతని తోడుతెచ్చి యచ్చటగల యొక శిలావేదికపయి గూర్చుండఁబెట్టెను.

అట్లు నా యోగిపుంగవుఁడు ఆసనముపై నధిరోహించి కామ రాజుపై తదేకదృష్టితోఁ గొంతవఱకుఁ జూచి "ఓయీ! నీకొక విష యమున సహాయమునుసలహాయు నియ్యవచ్చితిని. అది ఏమియనిన నీ ముఖలక్షణములఁ జూడ నీవొక సుందరాంగినిఁ బ్రేమించినట్లు కనఁబడుచున్నది. ఒరుల యభిప్రాయముల ముఖదర్శన మాత్రమున నెఱుంగు శక్తి నాకుఁ గలదు. నాయనా, దానికిఁ బెక్కు విఘ్న ములు తటస్థింపనున్నవి. మీబంధువులె మీకీప్రయత్నమున సంత రాయములు గల్పింతురు. పాపము, ఆసుందరాంగిపై నీకెంత మోహమున్నదో యామెకు నీపయినంత ప్రేమయున్నది. నేను మీ ప్రియకర విషయమునకు అనిష్టము చెప్పితినని కోపగింపకుము" అని పలికెను.

ఆమాటలు వినుచుండిన కామరాజునకు మిక్కుటమగు విచారము కలిగెను. ఆవిచారముచే నతఁడు కొంతకాలము నిస్తబ్ధుఁ డయిపోయెను. ఆతని కామాట గ్రొుక పిడుగుపాటువలెఁ దోఁచెను. అంతనతఁడు దీనమగు కంఠస్వరముతో "అయ్యా నయ్యా, నేనాసుం దరాంగినిఁ బెండ్లాడకున్న జీవింపఁగలనా? నాయాశాలత మొద లంట ద్రుంప నుద్దేశించిన క్రూరులెవరు? దయయుంచి చెప్పుఁడు ఇప్పుడు కర్తవ్యమేమి?"

సన్యాసి:- "నాయనా, దుఃఖపరవశుఁడవు గాకుము. దుఃఖము ధైర్యము నడఁచును ధైర్యహీనులు ఎట్టికార్యము సాధింపఁజాలరు. వర్తమానస్థితినిబట్టి చూడ నీశుభకార్యమునకుఁ బెక్కువిఘ్న ములు చూపట్టుచున్నవి. అయినను నిరుత్సాహుఁడవుగాకుము సత్కార్యములకే యెప్పుడును విఘ్నములు గలుగుచుం డును. నీవు బుద్ధిమంతునివలెఁ గన్పట్టుచున్నావు. జాగరూకుఁ డవయి, యేకార్యమయినను జేయుము, లెస్సగా నాలోచిం చి చేసినపనియు, లెస్సగా నాలోచించివచించిన మాటయు చాలా కాలమువఱకు నశింపవని పెద్దలు పల్కుదురు. కాన

నీకార్యము బాగుగా నాలోచించి, చేయుము. నీబంధువుల నెవ్వరిని నమ్మకుము. వారందఱుం బయికి మీక్షేమము కోరినట్లుగానఁబడుదురు. కానివారు మీయైశ్వర్యమునకు మత్సరులగుచు మీకువ్యతిరేకులయి యున్నారు. ఈవిషయ నము నేను నీకు సాధ్యమయినంత సహాయముఁ జేసెదను. పోయివచ్చెదను." అని పలుకుచు నా యోగిపుంగవుఁడు కామరాజునుండి సెలవు గయికొని యాసంజ కెంజీకటులలో నదృశ్యుఁడయ్యెను.

11 వ పరిచ్ఛేదము

యోగిమాటలు మన కామరాజునకు హృదయశల్యములయి బాధింపఁదొడఁగెను. అతని కేమియు దోఁచుటలేదు. అతనికిఁ బ్రపంచకమంతయు నంధకారబంధురముగాఁ గనఁబడఁజొచ్చెను. అతఁడు యోగిమాటలు నిజములగునాయని తలపోయసాగెను. అతనిమనో వీథిఁబొడమిన యాలోచనల కేమియు నవధిలేకుండెను. ఇన్ని దిన ములు తనహృదయసీమఁ నాటి పెంచిన యాశాలత యొక్కసారి నిర్మూలమ యినట్లయ్యెను. అతని కింతకుఁ బూర్వ మిట్టి యూహలెన్న డును బొడమలేదు. అతఁడు ధనలక్ష్మితన సమీపమున నున్నపుడది శాశ్వతమని భావించియుండెను. ఇప్పుడు యోగిమాటలు కర్ణపుట ములఁబడుట శిరస్సున వజ్రపాతమయినట్లయ్యెను. యోగిమాటలు నిజమయ్యేనేని తనకింక నీప్రపంచమునఁ దాపులేనట్లు తోఁచెను. అతఁడు ఎవ్వరో నీర్ష్యావశమున నిట్లొనర్చియుండురని యూహిం చెను. ఇట్లతఁడు డోలాందోళితహృదయుఁడయి, కింకర్తవ్యతామూ ఢుఁడయి ప్రియురాలి కీవిషయము నెఱుకపఱచుచుదునా మానుదునా

యని గొట్టుకొనసాగెను. ఎట్టకేల కాతని కీసంగతి నెఱుక పఱచిన, నామెయు చింతావ్యాకులత్వ మొందునని తలఁచి గుప్తముగానుంచుటకు సంకల్పించుకొనెను. అతని హృదయమునకు శాంతి లేకుండెను. నిరంతరముగ నీవిషయమే వానినిఁ బరవశునిగఁ జేసివైచుచుండెను. ఎట్టకేలకతఁడు గృహాభిముఖుఁడయి బయలుదేరెను. అతఁడు నడచుచుండెనే గాని యెటుపోవుచున్నాఁడో జ్ఞప్తి లేకుండెను. అతఁడుమాటి మాటికి దిగులుపడుచుఁ గరస్థమగు వస్తువును బోగొట్టుకొన్న మనుష్యునివలెఁ బరితపింపసాగెను. అతఁడట్లు పోవుచున్నపుడు దారిలో నొకరిద్దరు వీని పూర్వపరిచితులు కలసి, తన్నతఁడు పలుకరించునని యూహించిరిగాని, యతఁడూరకొనియుంట వారాశ్చర్యమగ్నులయిరి. నిజముగా వారినతఁడు చూచియుండలేదు. మనస్సన్యథాయుండినపుడు ఎవ్వరికయిన నెదుట జరుగునదియు నగ్రాహ్యముగ నుండునుగదా? ఇట్లతఁడు పోవుచుఁ దనయత్తవారింటికిఁ బోవలసిన దానికి మాఱుగ నాత్రోవదాటి యింకను నెందో పోవుచుండెను.

అంతఁ గామరాజుకంటెముందుగ గృహమునకుఁజేరుకొన్న ధనలక్ష్మి తనప్రియుఁడింతకును రాకుండుటకుఁ జింతించి వాని యాగమనమునకయితమ గృహారామమునందలి కొలనిసోపానమున గూర్చుండి యాశానయనములతో నెదురుచూచుచుండెను. అంత, నామె తమగృహమునకు వచ్చుమార్గముదాటి యొంటరిగా నెందో పోవుచున్న మనోహరుని సుందరవిగ్రహమును దూరమునుండి చూచి మృదుమధుర కంఠమెత్తి సంబోధించెను. సంధి రోగపీడితునకు దివ్యౌషధము తెలుఁగునను, స్వప్నస్థితునకు ప్రబోధవాక్యము విధముగను నీపిలుపు, చింతాపరవశుఁడయి గమ్యస్థానం మఱచిపోవుచున్న కామరాజునఁ బ్రబోధించెను. అంతనఁతఁడు ఒక్కసారిగ జ్ఞాతచేతస్కుఁడయి, మొగమెత్తి ధనలక్ష్మి వైపుతిలకించెను. అప్పుడామె తద్గృహారామ సరఃసోపానముల గూర్చుండుట గోచరమయ్యెను.

ఆమెను జూడఁగానే సన్యాసిచెప్పిన సకలవిషయములను వాని స్మృతికివచ్చెను. అప్పుడతఁడు సచేతనుఁడయి హృదయసీమ యొక్క యనిర్వాచ్యపరితాపమునకు లోనుగా నిట్లువిచారింపసాగెను. "ఈసంగతి నాప్రేయసికిఁ జెప్పమానుదునా? మానివేసిన నామెకుఁ దెలియుటెట్లు? తెలిసినఁదప్పక చింతాపరవశయయి దుఃఖసాగరమున మునుఁగునుగదా? ఆమెయత్యంత మృదుహృదయ. ఈ వార్త వినిన నెంతగాఁ గష్టపడునో? నవమాలతీలత నుష్ణోదకసేచనము నసహించునా?" ఇట్లు ఎన్నేనియూహాప్రవాహములు మనోవీధి ప్రవహింపనతఁడు మందమందగమనమున నామెసన్నిధికేఁగఁబోయెను. పోయితనకెట్టెదుటతుమ్మెదకొప్పుతో, మృణాలబాహువులతో, పద్మనేత్రములతోఁ, జెంగావిపావడతోఁ, బ్రాణేశ్వరుని యంఘ్రిఁబద్మాకరము వెడలివచ్చిన, పద్మినీకాంతయా యను భ్రమగల్గించు తన మనోహారిణిఁజూచెను.

అహా! అప్పటియామెసైఖరిఁజూచిన యేమానవుఁడు సౌందర్యలాలసుఁడు గాకుండును! వెంటనే యతఁడు, తనమనస్సులోని యూహాలన్నియు మఱచి,యించుకసేపు స్తబ్ధుఁడయిపోయెను. పిదప లబ్ధచేతస్కుఁడయి యామెపార్శ్వమునఁ జతికిలఁబడెను.

అంత ధనలక్ష్మి మృదుమధుర స్వరముతో "కలయింతయాలస్యము చేసితిరి?సాయంకాలమగుటచే మీరునుదక్షిణమేఁదత్తురనితలచితిని. ఇంతవరకెచ్చట నాగితిరి? ఎవ్వరయిన స్నేహితులెదురుపడితిరా?ఇంటికి వచ్చితినేగాని, నామనస్సున స్థిమితము లేదు. ఎంతసేపు నేదియో యనిష్టమునుసూచించుచు నేయున్నది. మీరాపలోకమున నీయల్పకాలము ఎంతో సేపయినది. నిజము చెప్పుఁడు. మీమొగము చూడ నేదియో విచారకళగన్పట్టుచున్నది. నిరంతర ప్రసన్నభావము వహించియుండు మీమనస్సుకూడ వ్యాకులపాటు చెందినట్లున్నది? నాకింటిదగ్గర నొకనిముసమైనఁ దోఁచకపోవుట నిచ్చోట మీయాగమమునను నిరీక్షింపవచ్చితిని?" అనెను.

కామరాజంతట కంఠగతమగుచున్న దుఃఖమాపుకొనలేక, యెట్టకేలకు దృఢమనస్కుఁడయి యోగిచెప్పిన విషయములన్నియు దాఁచలేకప్రియురాలికెఱింగించెను. "ప్రేయసీ! మనవివాహమునకు

మనబంధువులు కుత్రలు పన్నుదురట. ప్రేయసీ! నిన్ను బెండ్లాడలేని నాఁడునా కేల యీజన్మము.'' అని రుద్ధకంఠుఁడయి పలికెను. ఈ చివరమాటలు పలుకునపుడు వాని నేత్రములనుండి యొకటి రెండశ్రుబిందువులుకూడఁ జారిపడెను. తనమనస్సున నేదియో యనిష్టము శంకించుచున్న ధనలక్ష్మి ప్రాణేశ్వరుని నోటినుండి యీ విపరీతభాషణము వినినప్పుడు కనులనుండి యశ్రుజాలము జాలుగ ప్రవహింపఁ జేసెనని వేఱుగ వ్రాయనక్కఱలేదు. ఎట్లయిన స్త్రీ హృదయము కోమలముగదా? ఆమెముఖము వర్షాకాలమేఘచ్ఛన్నమగు చంద్రమండలమువలెఁ గళాహీనమయ్యెను. ఆమెమూర్తి యొకశిలావిగ్రహము ననుకరించెను. ఆమె రక్తనాళములు రక్తప్రసారమాఁగినట్లయ్యెను. ఆమె నిర్వచనయయ్యెను. ఎట్టకేలకామె కామరాజుచేఁ బ్రబోధింపఁబడి కన్నులనుండి జాఱు బాష్పముల జాలు తుడిచికొనుచు వానియొడిలో వ్రాలెను.

అహా! ఆదృశ్యముఁ జూచి కరుణారసపూరితులగు నేరిహృదయము జాలువారదు? చిన్నతనమాది పరస్పరానురాగము బెంచుచున్ననారి యాశాలత నిర్మూలింపఁబడనున్నపు డెవ్వరిమనస్సుఁ ధైర్యమువహింపఁగలదు? పాపము! ధనలక్ష్మి సంపర్కమునఁ గామరాజు హృదయముఁ గూడఁ గరఁగి దుఃఖమశ్రుచ్ఛలమున వెలివారసాగెను. అప్పటి వారియవస్థ దృశ్యమాత్రముగాని వర్ణ్యముగాదు. వారట్లు కొంతసేపు ఒండొరులపై వ్రాలి యెట్టకేలకు పద్మషండమున నెలుగెత్తి రోదచేయు చక్రవాకీశశబ్దమునఁ బ్రబోధితులయిరి. అనంతరమతఁడు తెప్పరిల్లి ధైర్యమున నామెకరము పట్టుకొని దుర్దినమునఁ గాంతివోఁగిన పద్మముఁబోలి కళావిహీనమగు నామె మొగముఁ జూచి రుద్ధకంఠముతో "తన్వీ! చింతిలకుము. ఎన్నికష్టములు వచ్చినను ధైర్యము విడనాడకుము. ఇంతకష్టపడి పెంచి పెద్దచేసి నీసౌఖ్యమునే తనసౌఖ్యముగాఁ జూచుకొను తల్లి, పరులమాటలను విని నీకు విరుద్ధముగాఁ బ్రవర్తింపదు. ఒక్కవేళ దైవదుర్విపాకమున నట్లు తటస్థించిన నీవేమిచేయ నిశ్చయించితివి?''

ధన:- "నాథా, ఎన్నఁడు నట్లుజరుగదు. ఒకవేళ నట్లు తటస్థించిన నాయావచ్ఛక్తి వినియోగపఱచి యామెమనస్సుత్రిప్పఁ

ప్రయత్నించెదను. అప్పటికిని కాకున్న తుదకు మరణమే శరణము.

కా:- ప్రేయసీ, తొందరపడకుము. ఇప్పుడు నాకు జ్ఞప్తి వచ్చినది. అట్లు తటస్థించినపుడా యోగీశ్వరుఁడు తగినంత సహాయ పడెదనని వాగ్దానమిచ్చియున్నాఁడు. కనుక చింతిలవలదు. దైవానుగ్రహమున సర్వమును మనకు సుఖప్రదమగును గాక." అనిపలికి, తనవ్రేలి యంగుళీయకము ప్రేయసీ కోమలకరాంగుళిని తొడిగి, యామె యంగుళీయకమును దాను తొడిగికొని, "ఇదియే మనయన్యోన్యప్రేమకు సాక్షియగు గాక" యనిపలుకుచు నామెతో నింటికేఁగెను.

12వ ప్రకరణము

కామరాజు మరుచటిదినము కనకమ్మవద్ద సెలవుగైకొని స్వగృహమునకుఁబోయెను. ఆతనికి ధనలక్ష్మినివిడిచి స్వగృహము నకుఁబోవుట యెంతో కష్టముగాఁ దోఁచెను. ఎట్లో యతఁడు స్వనిలయమునకేగి యథాప్రకారము చదువుకొనఁ బ్రయత్నించెనుగాని, వానిమనస్సు నిరంతరమామెయొద్దనే సంచరించుచుండెను. వాని హృదయమున సర్వకాలములందు నాసౌందర్యమయియగు ధనలక్ష్మిరూపమే పొడసూపుచుండెను. కనులు మూసినను తెఱచినను గన్నుల నామనోహరమూర్తియే తాండవమాడుచుండెను.

ఇట్లుండ పీనికిఁ బలువురు తమకుమార్తెలనిచ్చెదమని చెప్ప వచ్చుచుండిరి. కొందఱు బెక్కుకట్నము లిచ్చెదమనియుఁ గానుక లిచ్చెదమనియు, వస్తువులిచ్చెదమనియు, వాహనములిచ్చెదమనియు, భూములిచ్చెదమనియుఁ బూజించెదమనియు దమమనోభిప్రాయముల వెల్లడిపఱుచుచు నిరంతరము చెప్పుచుండిరి. వేంకటరాజునకు ధనమునగాని, భూములఁగాని కొదువలేదు. వానిమనస్సు ఎప్పుడు

నశాశ్వతమగు భూసంపత్తిపైఁ బ్రసరించుట లేదు. అతఁడెంత సేపును స్థిరమయిన సుగుణసంపదనే కోరుచుండెను. ఆతనికి మంచిసాంప్రదాయముగల కుటుంబమునందుఁ బుట్టి, విద్యాగుణరూపభూషిత యగు కన్యక నిచ్చి తనకుమారునికిఁ బెండ్లిసేయ నుద్దేశముండెను. ఇట్టిగుణరూప సంపత్తులఁగూర్చి యాలోచించునపుడు వానికి ధనలక్ష్మికంటె నింకెవ్వరును గానబడ లేదు. ఆతఁడన్నివిధములఁ దన కుమారునికి ధనలక్ష్మియే తగిన భార్యాగాఁ దలఁచెను. కానిమృదు హృదయుఁడయి యితరుల మనస్సునకు నొప్పికలుగఁజేయు నిష్టము లేనివాఁడగుటఁ దనయింటికి వచ్చు కన్యాదాతలకుఁ దననిశ్చితార్థము చెప్పలేక, ఈయేఁడు తొందర లేదు. మా వాఁడింకను నొప్పుకొన లేదు. మీఁదటికి నాలోచించుదము” అని సాత్వికపుమాటలతో వారిని నంపుచుండెను. ఆ వచ్చు కన్యాదాతల కిట్టిమాటలు నిరుత్సాహకరములు కాకపోవుటచే నీతఁడు భూసంపత్తి కోరియో, విశేషధనము, కట్నము కోరియో యిట్లు చెప్పుచున్నాఁడని తలఁచుచుండిరి. కనుక వచ్చుచుండఁ బోవుచున్న కన్యాదాతలకు లెక్క లేకయుండెను.

అట్టివారిలో నెవరయినఁ దనకు బిల్లనిచ్చుటకుఁ దనతండ్రి నడుగుటకయి వచ్చినారని విన్నవెంటనే కామరాజు ఏదో పనిఁ గల్పించుకొని పోవుటగాని, లేకున్న నింటయుండే దాఁగి కనఁబడక పోవుటగాని చేయుచుండును. అతఁడెవరయినఁ గన్యాదాతలు పిల్ల నియ్య జెప్పవచ్చిరని వినినప్పుడు తనమనోద్దేశము వారికిఁ జెప్ప మనియున్నట్లు ధనలక్ష్మినాఁడు తన వ్రేలి నలంకరించిన యంగుళీయకమును జూచుచుండును. మఱియు దనయింటికివచ్చిన కన్యాదాతలఁ జూచి యసంతుష్టుఁడగు నయ్యేగాక తమ యన్యోన్యప్రేమ మెఱిగిన త[illegible] వారికేల వాస్తవపుసంగతి తెలియఁజేయఁడని విసుఁగుకొనుచుండెను. ఒకవేళ కన్యాదాతలే తనకెదురయి ప్రశ్నించునపుడు “తండ్రిపెద్ద వాఁడుగలఁడుగదా? ఇప్పుడు తొందర యేల”? యని పలుకుచు నెట్టి జబాబును వారికీయకయే యచటనుండి తొలఁగి పోవుచుండును.

కథానాయకుఁడగు కామరాజు నవస్థనలనే మనకథానాయిక ధనలక్ష్మియవస్థయు నగమ్యమయియుండెను. ఆమె యొక్క సద్వంశసంభూతయు, విద్యావివేకసంపన్నయు, సుగుణవిరాజితయునగు కారణముచేఁ బెక్కురు ఆమెను దమ కుమారులకిచ్చి పెండ్లిసేయుమని కనకమ్మనుగోరుచుండిరి. ఇట్లునిరంతరమును గామరాజు నింటికిఁ బిల్లనిచ్చెదమనివచ్చు బంధువుల సంఖ్యవలె ధనలక్ష్మిని దమకుమారులకిమ్మని యడుగవచ్చిన బాంధవులసంఖ్యయు మితిమీరుచుండెను. ఆమెతల్లి "మాపిల్లకు ఒకసంబంధము కుదిరియేయున్నది. మీరువట్టి యడియాసలుపడకుఁడు." అని యెంత చెప్పుచువచ్చినను, గన్యయొక్క గుణరూపాభిజాత్యములకుఁ గాకున్నను నామెనామము నందుగల గూడార్థమునకై మోహపడి పెక్కురు రా మానకుండిరి. అందుచే నిరంతరమువచ్చు బంధువుల రాకపోకలవలన సరళహృదయయగు ధనలక్ష్మికిని మనస్సు స్థిమితములేకుండ నుండుచుండెను. అప్పుడప్పుడామె త్వరలో వివాహమయిన నిట్టియలజడి యెవ్వరికిని లేకుండ నుండునుగదాయని తలఁచుచు, దమవివాహము శీఘ్రముగా సలుపుఁడని యిష్టదేవతలకు నిత్యము మ్రొక్కులిడసాగెను.

ఇట్లుదినములు గడచుచుండ నొకప్పుడు కనకమ్మకధికమైన జబ్బుచేసెను. వైద్యులామె విషయమై సంశయచిత్తులయిరి. పాపము ధనలక్ష్మి తల్లియొక్క దురవస్థకుఁ బెల్లుంచితిల్లి శక్తికొలఁది యుపచారములుసేయుచు నావిచారముచే శుష్కించి సగమయిపోయెను. వేంకటరాజును, వారికుటుంబమును దఱచుగవచ్చి యామెకుపచారములు చేయుచుండిరి.

తల్లి రోగావస్థనూచినపుడు ధనలక్ష్మికిఁ దనభవిష్యదవస్థయంతయు గాఢాంధకారబంధురమై, విచారహేతువై కనుపట్టసాగెను. పాపమామె యేమిచేయఁగలదు? కంటికి మంటికి నేకధారగా నేడ్వసాగెను. ఇట్లుండ నొకనాటిరాత్రి కనకమ్మకు రోగము విజృంభించెను. వేంకటరాజుఁగూడ నప్పుడక్కడనేయుండి యామెకుపచారములు సేయుచుఁదగిన వైద్యులనుబెట్టి చికిత్స చేయింపఁ దొడఁగెను. కొందఱు బుద్ధిమంతులగు వైద్యులు

అప్పటికిఁదగిన చికిత్సచేసి, "అయ్యా! ఇక్కడనుండిన యీ జబ్బు కుదురదు. విశాఖపట్టణమునకుఁ దీసికొనిపోయిన నక్కడ నీయెకు మంచివైద్యులు చికిత్సచేయఁగలరు. అదిగాక యాతావుకూడ మిగుల నారోగ్యమగు స్థలము. ఆలస్యమొనర్పక త్వరలోనే యామె నచ్చోటికిఁ దీసికొనిపొండు. ఈ రోగమున కీదినము రేపు వచ్చిన యుపద్రవము లేదు. కనుక మేము చెప్పినట్లుచేయుఁడు" అని సలహాయిచ్చిరి.

అంత వేంకటరాజు ఆమెకు ధైర్యముగొల్పుచు, "మీకేమి ప్రాణహానియురాదు. ఈ జబ్బు ప్రాణహానికరముకాదు. గాని విశేషకాలము బాధపెట్టును. ఇచ్చటివైద్యులు నిన్ను విశాఖపట్టణమునకుఁదీసికొనిపోవలసినదని సలహాయిచ్చుచున్నారు. విశాఖపట్టణములో మీరోగమును నివారింపఁజేయు శక్తిగల గొప్ప వైద్యులుగలరు; గాక యది మిక్కిలి యారోగ్యకరమైన స్థలము. మీరక్కడికి వెళ్ళిన కొలఁదికాలములోనే స్వస్థురాలు గాఁగలరు. కాఁబట్టి యీ రెండుమూఁడు దినములలో విశాఖపట్టణమునకుఁబోవ నాలోచనము చేయుఁడు" అనెను. ఆమాటకు గనకమ్మ "నాయనా! నన్నక్కడికి దీసికొనివెళ్ళినను బ్రతుకను. వైద్యులారక ప్రయాసలు గల్పింపకుఁడు. నేనింకఁ బ్రతుకను. నాయనంతరము తల్లిలేని యీపిల్లను సంరక్షించు భారమునీది" అని జాలిగొలుపఁ బలికెను. అంత వేంకటరాజు "అమ్మా! ఊరక నీవిపోని యనిష్టపుమాటలనేల పల్కెదవు? వైద్యులు నీరోగము సాధ్యమయినదని చెప్పలేదే? మీరు వ్యర్థముగ భీతికల్పించి బాలికయగు ధనలక్ష్మి మనస్సును కష్టపెట్టుచున్నారు" అని వచించెను. అంతఁ గనకమ్మ "అయ్యా, లేదు. నేనుండిన నేను నీవు భీతిపడుట లేదు. నాకు నోటినుండి సరిగా మాటలు వెడలుటలేదు. సర్వావయవములు నిస్త్రాణములయినవి. [illegible] బ్రతుకను. [illegible] నింకను బ్రాణములు ధరించుటకుఁగారణము సద్గుణసిధనలక్ష్మియే. అకష్టమంతయు మా పిల్లపుట్టుకఁ గూడ నేమియు కారణము. ఎక్కిళ్ళములనయినను మాఁపివేయఁజాలునది లేదు, యాశ. ఈ రెండును లేని నాఁడు మానవుఁడు ప్రపంచకమున బ్రతికియుండలేఁడు. ఆమెకు

వివాహము చేసియుండిన నామె సౌఖ్యమునకయి పాటుపడువారలు పెక్కురుందురు. అట్టిభాగ్యము నేను నోచుకొనలేదు. అయిననాపరోక్షమునఁగామారాజునకేయిచ్చి పెండ్లిచేసి,యీమెను మీపుత్రికవలె సంరక్షింపుఁడు" అనివచించి యింకమాటలాడఁజాలక, 'యూరకుండెను. వెంటనే ధనలక్ష్మి తల్లిని కౌఁగలించుకొని యేడ్వసాగెను. అంత వేంకటరాజు ధనలక్ష్మినిజేరఁదీసి "అమ్మాయీ! దుఃఖింపకుము. నీవిప్పుడేడ్చిన మాత్రమున నీతల్లిరోగము తగ్గునా? బాధపడకుము. నీవ్యసనముచే ముఖము తిరిగి యుండవచ్చును" అని పలికి, వాఁడాస్త్రీని యామె ముఖముపైఁజల్లి శైత్యోపచారములు చేయసాగెను. కొంతవడికామెకుఁ దెలివివచ్చెను. అంత వేంకటరాజు "ఇది రోగలక్షణముగాదు. దుర్బలత్వముచే ముఖము తిరిగినది. అమ్మా! నీవు భయపడకుము. ఎల్లుండి విశాఖపట్టణమునకుఁ బోవ ప్రయత్నము చేయుము. నేను నీవెనుకవచ్చి నీకుమంచి వైద్యునిచేఁ జికిత్సఁ జేయించెదను" అని పలికెను.

అంతఁగనకమ్మ "అన్నా! నిన్నాసపెట్టి నాకు దగిన సహాయముచేయుమని మాదిష్టి చుట్టఁదిప్పుక విశాఖపట్టణమునకు వెళ్లెదను. మీరింత నాయెడనున్న నాకేభయమును గలుగదు" అని తన యంగీకారసూచక ప్రత్యుత్తరమిచ్చెను.

అంతట నామె యంగీకారమును సూచించినవెనుక వేంకటరాజు నాఁటిదినముచూచి, యీరెండు మూఁడుదినములలో నామెను విశాఖపట్టణమునకుఁ దీసికొనివెళ్లుటకు నిశ్చయించెను.

ధనలక్ష్మికూడఁ దల్లిననుసరించి వెళ్లవలసినదేగదా? వేంకటరాజామెను దనయింట నుంచివేయఁదలఁచెనుగాని కనకమ్మయొప్పక ధనలక్ష్మిని నాతోడనే రానిమ్ము. ఎందుకైనను మంచిది. కాలు నేఁడు రాయుటకైనను బనికివచ్చునుగదా" అనిపలికెను.

కామరాజును నిరంతరము కనకమ్మదురవస్థచూచి మిక్కుటముగా దుఃఖించుచు యప్పుడప్పుడు దుఃఖపరవశయైయున్న ధనలక్ష్మికి ధైర్యముగఱపుచుండెను. ధనలక్ష్మి కనకమ్మతో విశాఖపట్టణమునకుఁబోవలసినది, అనివిన్నప్పుడు కామరాజు హృదయము చింతావ్యాకులమయ్యెను. అతనికి ధనలక్ష్మిని దమయింట దిగవిడిచిన

బాగుగనుండునని తోఁచెను. కాని వెంటనే విదేశమునకు రోగపీడితురాలై పోవుచున్న తల్లికుపచారములు సేయుటకనుసరించి వెళ్లుట భావ్యముగనే తోఁచెను. వానికి ధనలక్ష్మి తనసమక్షమున నుండక పోవుట యేదోయనిష్ట హేతువుగాఁ బొడగట్టెను. అతఁడప్పుడట్టి యనిష్టము రాకుండ జేయుమని పరమేశ్వరుని ప్రార్థించు చుండెను. మఱునాఁడు కనకమ్మ విశాఖపట్టణమునకుఁ బ్రయాణమయ్యెను. ఆమె తోఁ గూడ వేంకటరాజును బయలుదేరెను. ప్రయాణసమయమున ధనలక్ష్మి ప్రేమ పూర్వక కటాక్ష వీక్షణములు గామరాజుపై బ్రసరించి, పోయివచ్చుట కనుజ్ఞ నిమ్మని వేడుకొనెను. కామరాజును మొగము వాల్చి యాజ్ఞా పూర్వక నేత్రములతో నామెవైపు చూడ్కి నిగుడించుచు వారినంపకము పెట్టి విచారపూరిత హృదయముతోఁ గృహోన్ముఖుఁడాయెను.

13వ ప్రకరణము

విశాఖపట్టణము మంచియారోగ్యమునయిన ప్రదేశము. అక్కడికెట్టి రోగులు పోయి కొంతకాలము వసించినఁ దప్పక స్వస్థులగుదురు. మఱునాఁడు వెంకటరాజు కనకమ్మ, ధనలక్ష్మి తో విశాఖపట్టణము చేరెను. విశాఖపట్టణమునందు ఇప్పుడు వేంకటరాజు చెల్లెలగు సత్యవతియు, యామెభర్తయగు వెంకటప్పయ్యయు కాపురము చేయుచుండిరి. సత్యవతికి ఒకానొకప్పుడు జబ్బు చేయుటచే వెంకటప్పయ్య యామెను విశాఖపట్టణమునకు తీసికొనివచ్చియుండెను. ఆమె రోగము నిమ్మళించినను ఆప్రదేశము మనస్సున కానందదాయకముగను సంతోషముగను నుండుటచే నక్కడనే తనస్వగృహమున కాపురము చేయుచుండెను.

వెంకటప్పయ్యకు నిద్దరు కుమార్తెలు నొక కుమారుఁడు గలరు. కానివారంత రూపసౌందర్యవంతులు కలవారుకారు.

వెంకటప్పయ్యకుమారుఁడు పద్మనాభము. మనకనకమ్మ వేంకటరాజు ధనలక్ష్మియు వీరియింటనే బసచేసిరి. వారును వీరిని సాదరముగా నాదరించిరి. కనకమ్మ యచటికిఁబోయిన కొలఁదికాలములో మంచివైద్యుల చికిత్సవలనను, నీరు, గాలిమున్నగు నితర విషయముల వలనను స్వస్థతఁగాంచ నారంభించెను. క్రమక్రమముగా నామె బలముసంపాదించి మెల్లనఁ దిరుగాడసాగెను. ఆమె ఆరోగ్యముగా నున్నను వైద్యులామెనింకఁ గొన్నిదినము లక్కడనేయుండి పిదపఁ బోవుటయుచితమని తెలిపిరి. కనకమ్మ యటులనే చేయఁదలఁచెను.

వేంకటరాజు స్వగ్రామమునఁ జాలతొందర వ్యవహారములుండుటచేతఁ, గనకమ్మను నచటి వైద్యులకును, దన చెల్లెలకును, నామెభర్తకును నప్పగించి, తన చెల్లెలితో నామెను జాగ్రత్తగాఁ జూచవలసినదని మరిమరి చెప్పి యామెవద్ద సెలవుగయికొని మరలి వచ్చెను. ధనలక్ష్మికి వేంకటరాజు వెనుక తననింటికి బోవలెననియుండెను. కాని, తల్లిసంరక్షణము నిమిత్తమచటనుండక తీరినదికాదు. ఆమె మనస్సు ఎల్లప్పుడు రామరాజునందే లగ్నమై యుండెను. ఆమెకచ్చోటనున్న దినములు పెనుయుగములుగాఁదోఁపసాగెను. ఆమె జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలయం దెల్లప్పుడును రామరాజునే హృదయసీమఁ జిత్రించుకొనుచు నెప్పుడు స్వగ్రామమునకుఁబోవం గలుగుదునాయని తొందరపడుచుండెను. వెంకటప్పయ్య కొక కుమారుఁడు నిద్దరుకుమారెలుగలరని చెప్పియుంటిమికదా? ఆకుమారుడు మనధనలక్ష్మికంటె రెండేండ్లు పెద్దవాఁడు. కనకమ్మ జబ్బు ప్రత్యేకముగా నెమ్మదిపడిన వెనుకనుండి వెంకటప్పయ్య స్వభావము మారినది. ఆతఁడు ధనలక్ష్మిని జూచినప్పటినుండియు నామె సౌందర్యమును జూచినప్పుడును నామెను తనకుమారునకై తన కోడలిగఁ జేసికొనవలెనని తలఁచెను. ధనపిశాచము ఎట్టివానినైన నెట్టి వానినిగాఁ జేయును గదా! బంధువులనిగాని స్నేహితులనిగాని వివక్షణ లేకుండఁ జేయును గదా! ఇట్టి యుద్దేశముతో నొకనాఁడు వెంకటప్పయ్య కనకమ్మ దగ్గరకువచ్చి ప్రసంగమున మాటసందర్భము గల్పించుకొని తన కుమారునకు ధనలక్ష్మి నిమ్మని యడిగెను. అందులకుఁ గనకమ్మ ధనలక్ష్మినివివాహ కే వేం

కటరాజు కుమారునికియ్య నిశ్చయించుటయు నతఁడు తనకుపకారిగానుండుటయు, ధనలక్ష్మి కామరాజుల కొండొరులపయింగల ప్రేమయునుఁ దెలిపి మీఁదిమిక్కిలి నీకుమారునికి ధనలక్ష్మినియీయాదు గాదనియుఁ బలికెను.

ఆమె యిట్లుఁ జెప్పినను వెంకటప్పయ్య వినక యామె నెట్లయినను దనకుమారునికిఁ జేసికొన్నచో వారియాస్తియంతయుఁ దనవశమగునని, ఫలాపేక్షచే నామెను బలవంతపెట్టసాగెను. తానుజెప్పుటయేగాక తన కత్యంతావశ్యకులగు బంధువులచేఁ గూడనామెకు జెప్పింపఁదొడఁగెను. స్వార్థపరులగు వారును వీని యుద్దేశమును బలపరచుటకు అనేక విధముల నామెకు బోధించుచు నీయిరువురకుఁ దప్పక పెండ్లిసేయవలెననియు, నీసంబంధము తప్పక యీడుజోడుగల్గి బాగుగనుండుననియుఁ జెప్పఁదొడఁగిరి. పాపము! కనకమ్మ వెంకటప్పయ్యచే నుపకృతయగుటచే నిశ్శంకముగా నతనితో నేసంగతియుఁ జెప్పలేక యూరకుండవలసి వచ్చెను. కాని వెంకటప్పయ్య మాటిమాటికిఁ జెప్పుచు నామెమనస్సున కస్వస్థతఁ గలుగఁజేయసాగెను.

ఆఁడువాండ్రెవ్వరైనను లజ్జాపరవశలుగదా! అతఁడెట్లు తదేకదీక్షగా నీవిషయమున బలవంతపెట్టుచు నేనిపోనియూహలు కల్పించుచు నుండుటచే నెట్టకేలకామె పూర్వపు సంగతులన్నిటిని మఱచి, ధనలక్ష్మినడిగి యామె సమ్మతమునుఁ దెలిసికొని మాట యిచ్చెదనని చెప్పెను. అందులకు అతఁడు మిక్కిలి సంతోషించి యొకనాఁడు ధనలక్ష్మిని బిలుచుకొనివచ్చి యామెవద్ద విడిచెను. ధనలక్ష్మి తనతల్లివద్ద నిలుచుండి, యామె తన్నెందుకుఁ బిలిపించినదో కారణమూహింపసాగెను.

అటులామె నిలువఁబడుటచూచి కనకమ్మ యామెను జేరదీసి, తనప్రక్కను గూర్చుండఁబెట్టుకొని, యామెతో నీవిధముగా సంభాషింప నారంభించెను.

క:— అమ్మా! నాకు నస్వస్థత పూర్తిగా నెమ్మళించినది. రెండు మూఁడు దినములలో మనము బయలుదేరి మనయూరికిఁ బోవచ్చును.

ధ:— అమ్మా! దైవానుగ్రహమున నాజబ్బు శీఘ్రకాలము లోనే నిమ్మళించినది. నాకు నిరంతరము మనయూరికిఁబో వలెననియే తొందరగానున్నది.

క:— అమ్మా! నీకిచ్చట సౌఖ్యముగా లేదా? ఇదియెంత యారోగ్యకరమైన స్థలము. మన పద్మనాభము మున్నగువారు నీకు పరిచయము కాలేదా? వారెంత మంచిపిల్లవాండ్రు! అతఁడెంత చక్కనివాఁడో యంతసుగుణవంతుఁడు. ధనమానాదికిఁ గొఱత లేదు. నీవతనిని బెండ్లాడినఁ జాలబాగుగనుండును సుమీ! మీయిరువురకు నీడుజోడుతగి యున్నది.

కనకమ్మ నోటినుండి యీమాటలు వెడలునపుడు ధనలక్ష్మి కోపపరవశయై, మొగమెత్తిచేసికొని యావలకుఁ ద్రిప్పుకొనెను. ఆమెకుఁదల్లి యటులేల యనినదోయని సంశయముఁదోఁచెను. ఆమె మనస్సు పరిపరివిధములఁబోవఁదొడఁగెను ఆమెదృష్టి యాకస్మికముగ నప్రయత్నముగఁ దన వ్రేలినున్న యంగుళీయకముపయిఁ బ్రసరించెను. తోడనేయామెకుఁ గామరాజు సుందరరూపము మనస్సునఁ బ్రతిఫలించెను. వెంటనే యామె దానిని గన్నులకద్దుకొని తల్లితో "అమ్మా నీవనుచున్నమాటలు నాకేమియు బోధపడలేదు. ఇక్కడ నాకెంతసౌఖ్యముగానున్నను నాకుఁదోఁచుటలేదు. శీఘ్రముగా మనయూరికిఁ బోవ మనస్సుఁ గోరుచున్నది.

క:— అట్లనే పోవుదము. గాని నేనొక సంగతిఁ జెప్పఁదలఁచితిని. వినుము. దానికి నీవు సమ్మతించవలెను. అదియేదియనగా మన వేంకటప్పయ్య కుమారుఁడు పద్మనాభము మిగులఁ జక్కనివాఁడు. నీకును వానికిని నీడుజోడుగనుండును. కామరాజునకు వీనికి హస్తిమశకాంతరము మున్నది. సుగుణసౌందర్యములందేమి, విద్యాబుద్ధులందేమి వీనితో వాఁడు సరి రాఁడు. వీఁడును సామాన్యధనవంతుఁడే. కనుక నీమనస్సు త్రిప్పుకొని వీనిని పెండ్లాడి సకలసౌఖ్యముల నొందుము. వీఁడును మనకుఁగావలసినవాఁడే. నామాట వినుము.

ఆమాటలు వినినవెంటనే ధనలక్ష్మి కపరిమితమగు కోపము గల్గెను. తనకనిష్టమగు నీక్రొత్త విషయమును జెప్పిన తల్లిపయి యసూయత జనించెను. ఆమెకట్టి విపరీత బుద్ధిపుట్టుటకుఁ గారణము గ్రాహ్యమయ్యెను. అంతనామె తల్లితో "అమ్మా! యింతలో నీమనస్సు మారుటకుఁ గారణమేమి? నీకుఁ బిచ్చియెత్తినదా? లేక దుష్టులు దుర్బోధలు నేర్పిరా? వేంకటరాజు మనవిషయమై చేయుచున్న యుపకారములన్నియు మఱచితివి. ఆతని కుమారుడు నాకుఁ బ్రాణదాన మొసంగెనను సంగతి మఱచితివి. అహహా! ఎంత కృతఘ్నురాలవు! ఇందులకే స్త్రీబుద్ధి ప్రళయాంతకమని పెద్దలందురు. ఇట్టిమాటలాడి నామనస్సు నొప్పింపకుము. నిశ్చయముగాఁ జెప్పుచున్నాను. మనోవాక్కాయ కర్మలచేఁ [illegible]మరాజునుదప్పఁ బరపురుషులను నేను బొందను. అతనినే భర్తగా భావించుకొనుచున్నాను. ఇఁక నెవరు చెప్పిన నాలుచే నామనస్సు బాధింపకుము. నీవు చదువని నీతులుండ గలవా? అపుడన్నియు నెక్కడికిఁ బోయినవి? ఎప్పుడైనను స్త్రీ తానుగోరిన పురుషుని పెండ్లియాడిన సౌఖ్యములందఁగలదు గాని, యితరుల బలవంతమున సౌఖ్యము లందఁగలదా? అదిగాక, మనోవాక్కాయ కర్మములలో మనస్సే ప్రధానము గావున; మనస్సునం గోరుకొన్న భర్తనువిడచి యితరుల వరించుట నీతి బాహ్యముగాదా? కురూపియైనను గుణశీలయైనను, రోగపీడితుఁడైనను స్త్రీ తాను వరించినవానినే పూజింపవలెను. వానినే దైవముగా భావింపవలెను. ఈ సంగతులన్నియు నీకుఁ దెలియవా? చెలిమిని వా! ఇంతవరకు శ్రేష్ఠములు, సద్విషయములు నేర్పిననీవే నేడిట్టిపతితవాక్యము లాడుటకేమి? నిజముగా నీ విట్టిమాటలాన్యబుద్ధిచే ననలేదు. ఎవరి ప్రోత్సాహముచేతనో పలికితివి. ఇకనైన నాయందుఁ గనికరముంచి నామనస్సునకిష్టమగు కలిగింపక సంతోషముగా మనయూరికిఁ బ్రయాణమగుటకు సిద్ధముకమ్ము" అనిపలికెను.

ఆప్రక్కనుండి యీ మాటలన్నియు వినుచుండిన వెంకటప్పయ్య ప్రభృతు లామెమాటల కాశ్చర్యమగ్నులయిరి. అంత వెంకటప్పయ్య కంఠగతమగుచున్న కోపము నాపజాలక యున్మత్తుఁడయి వారివద్దకు వచ్చెను. వచ్చి కోపాతిరేకముచేత పండ్లుగొఱుకుచు "అమ్మాయి! నీకీబుద్ధి యెవరు నేర్పిరి? ఇన్ని నీతులెక్కడఁ జదివితివి? వయస్సునకుఁదగిన మాటలాడుము. ఇన్ని నీతులు చెప్పినదానవు; ఇన్ని శాస్త్రములు చదివినదానవు; తల్లిమాట జవదాట వచ్చునా? నీవుచదివిన యేశాస్త్రములలో నీసంగతి వ్రాయఁబడియున్నది? లోకజ్ఞానమిసుమంతయు నెఱుఁగనిదానవు. ఇంత నీల్గుచున్నావు. మాపద్మనాభము మంచి గుణములు, విద్యావివేకములు నీవేమి యెఱుఁగుదువు? నేను జెప్పునది వినుము. చక్కగ మాపద్మనాభమును బెండ్లాడి సకల సౌఖ్యములందుము. మఱియు నేని మాపద్మనాభము మీయింటికే వచ్చి యిల్లఱికముండును. నీవు నీతల్లిని విడచి యెక్కడకు రానక్కఱలేదు. రామరాజు, రామరాజని పలవరించుచున్నదానవు. వానిగురించి నీకేమి తెలియును? అజ్ఞానురాలవు. వాని మాయలలోఁబడి మోసపోవుచున్నావు. అతఁడు వట్టి బుద్ధిహీనుఁడు. త్రాగుబోతు. నీకీ సంగతి తెలియదు. మంచిమాటలతో పద్మనాభమును బెండ్లాడితివా, సకలసౌఖ్యము లనుభవించి సుఖపడఁగలవు. లేకున్న నిన్ను బలవంతముగా వానికిఁ బెండ్లిచేసి తీరుదును. అట్లుగాకుండ నీవేసమ్మతించిన లోకసమ్మతముగా నుండును" అని పరుషభాషణము లాడఁదొడఁగెను.

ఈమాటలు చెవులు సోకుటయె తడవుగఁ బాపము ధనలక్ష్మి నేత్రములనుండి జలజలఁగన్నీరు కారదొడఁగెను. శరీరము తీవ్రమారుతహతిచేఁగంపించు లేఁదీవె ననుకరింపఁ జొచ్చెను. గుండెలటలట కొట్టుకొన నామె గద్గదకంఠయయ్యు, నిస్సహాయయై, కంటికి మంటికి నేకధారగా

నేడ్చుచుండ దల్లియొడిలో వ్రాలి యామె యుత్తరీయమును దడపివైచెను. అంతఁగనకమ్మ, యేమికీడుమూడునోయని భయపడి మెల్లన నామెచెవులో "అమ్మా! ఏడ్వకుము. నిన్నిక్కడీతని కుమారునికిచ్చి పెండ్లిసేయను. విధిలేక నిర్బంధమువలన నీకిట్టియనిష్ట సంభాషణము చెప్పవలసి వచ్చెను. మనస్సులోని విచారమువిడచి నిర్భయముగా నుండుము." అనిపల్కి, వెంకటప్పయ్యతో "ఇపుడీమె మనస్సు స్వస్థతగ లేదు. మంచిచెడ్డలు బోధించుటకిది మంచి సమయము కాదు. నేను మాయింటికిఁజేరిన వెనుక క్రమముగా నామె మనస్సు త్రిప్పెదను." అనిపల్కి తనప్రయాణము స్థిర పరుపుమని తెలిపెను.

ఆమెయటుల గోరెను కాని, వెంకటప్పయ్య కింక నాల్గయిదు దినము లక్కడ నేయుంచి, యామె మనస్సు త్రిప్పవలెనని కోరెను. కనకమ్మ యందుండుటకు సమ్మతింప లేదు. కనుక, నామరునాఁడు ప్రయాణము సిద్ధముచేసి యతఁడు యింటికి పోయిన వెనుక ధనలక్ష్మికి మంచిచెడ్డలుబోధించి మనస్సు త్రిప్పవలెనని పలుమారుచెప్పి వారిని ధార్మికపురమునకుఁ బంపివైచెను.

14వ ప్రకరణము

విశాఖపట్నమునుండి వచ్చిన వెనుకఁ గనకమ్మను వేంకటరాజు తనయింట నుండవలెనని బలవంతపెట్టగా నామె వాని యింట కొన్నాళ్లు వాసము చేయఁదొడఁగెను. కొన్నాళ్లు అయినతరువాత నామె యథాప్రకారము బలము సంపాదించి తిరుగాఁడఁ జొచ్చెను.

ఒక దినమునఁ గనకమ్మ ధనలక్ష్మి వివాహము గుఱించి మఱల వేంకటరాజుతోఁ బ్రసంగము తెచ్చి, వానియనుమతిపయిని తత్ప్రయత్నములు సేయింపఁదొడఁగెను. అల్లుని కియ్యవలసిన పట్టుబట్టలు వెండిచెంబులు మున్నగునవి కామరాజునడిగి వాని యిష్టానుసారముగానే తయారు చేయింప సాగెను. కామరాజు వస్తువులు బాగుగా నుండినను బాగుగా నుండకపోయినను వ్యతిరిక్తపు జవాబునియ్యక యన్నిటికిఁ దన యంగీకారమును సూచించుచుండెను. ఆతనికి వెండిచెంబులు పట్టుబట్టలు ముఖ్యములుగావు. ఆతఁడు కోరినది గుణరాశియగు ధనలక్ష్మి. వేంకటరాజును గుమారుని పెండ్లికయి వలయు ప్రయత్నములు తానుగూడ సత్యోత్సాహముతోఁ జేయింప మొదలిడెను. కాని దైవమనుకూలుఁడు గాకున్న నా ప్రయత్నములన్నియు నిష్ఫలములు కదా?

లోకములో దేహికిఁ గాక కష్టసుఖములు ఎవరికి వచ్చును? నేఁడు సుఖపడినయతఁడు రేపు కష్టపడును. రేపు కష్టమనుభవించువాఁడెల్లి సుఖమనుభవించును. కాల వైపరీత్యమును నెవరు గడువఁగలరు? నేఁడు సుఖము గల్గినదని సంతోషించి రేపు కష్టము వచ్చినదని క్రుంగరాదు. వెన్నెలలు చీకట్లు కాల సహజములు కదా? బుద్ధిమంతులు వినినిమనస్సున మంచి ఫలవృక్షముల పోలఁగున సంపదలు వచ్చినప్పుడు వినమ్రులయి యుందురు. దుర్జనులు గర్వము వహించి మిక్కిలిగా విఱ్ఱవీఁగుదురు.

మఱియు సత్పురుషులు తాము చేయుచున్న కార్యముల కెన్నివిఘ్నములు వచ్చినను వెనుదీయక నిశ్చల హృదయముతోఁ జేయుచునే యుందురు; కాని యెన్నఁడును బరిత్యజింపరు. దుర్జనులట్లు గాక పరాఙ్ముఖులగుదురు. ప్రతి జీవియు సౌఖ్యమునే కోరుచుండును. వారికి సుఖములు స్వప్న తుల్యములుగను, దుఃఖములు

శాశ్వతములుగను దోఁచుచుండును. పామరులు దుఃఖములకుఁ దల్లడిల్లుదురు. దుఃఖమనునది లేకున్న సుఖమాధుర్య మెట్లు తెలియును? ఆకలి యనునది లేకున్న భోజన సౌఖ్యమెట్లు తెలియు? సౌఖ్యమువలన నత్యంత సంతోషమొందని మానవుఁడు దుఃఖము వలన దుఃఖపడఁడు గదా? లోకములో నెట్టి సంబంధమును లేదని ముక్కుమూసికొని యొకచోట తపముఁ జేసికొను యోగీశ్వరులకు సహితము సుఖ దుఃఖానుభవము తప్పదు. ఇట్టిచో నిఁక గృహస్థులమాట వేఱె చెప్పవలయునా?

వారు వివాహము నిశ్చయించుకొన్న దినములలోనే, పాపము కామరాజునకు మిక్కిలి జబ్బుచేసెను. దౌర్భాగ్యవశమున గ్రమక్రమముగా నాజబ్బు వృద్ధియై యతని జీవితము సంశయాస్పదముగ నొనర్చెను. దృఢకాయుఁడగు నతఁడు శల్యావశిష్టుఁడయ్యెను. వేంకటరాజు పెక్కురు వైద్యులను రప్పించి కుమారునికిఁ జికిత్స చేయింప సాగెను. కాని కార్యము లేకపోయెను. పిదప వేంకటరాజు తన కుమారుని జబ్బు నిమ్మళింపఁ జేసినవానికి వారడిగిన ధనమిచ్చెదనని ప్రకటించెను. ఆసంగతి వినిన పెక్కుమంది పెద్ద వైద్యులు దేశదేశములనుండి వచ్చి తమ యావచ్ఛక్తి వినియోగపఱచి చికిత్స సేయనారంభించిరి. కాని నిష్ఫలమగుచుండెను.

పాపము కనకమ్మయు నేకవిధములఁ బరితపింపఁ దొడఁగెను. ఆమె యత్యంత దుఃఖపరవశయై రాత్రింబవలులు విలపింపుచుండెను. ఇఁక ధవళలక్ష్మి సంగతి వర్ణించుట కెట్లు సాహసించుట సుగమము. ఆమె నిద్రాహారములు మాని, నిరంతరము దుఃఖపరవశయై తదేకచిత్తముతోఁ బ్రియుని స్వస్థతఁ గోరుచు దినము వేయి దేవతలకు మ్రొక్కుచుండెను. ప్రతిదినము నౌకరులచేఁ గామరాజు శరీరస్థితిఁ దెలిసికొనుచు తన యదృష్టమును నిందించుకొనుచుండెను.

మనస్సౌఖ్యము లేనియెడ శరీరసౌఖ్యముఁ గూడ దుర్లభము కదా? ఆమెయుఁ దద్విచారమున దిన దినముఁ గృశించి కామరాజుబోలి కృశీభూతయయ్యెను. కనకమ్మ యామె శరీరస్థితినిఁ జూచి ధైర్యము గొల్పుచు, నాదరమునోదార్చుచుండెను.

మూఢులగు మానవులు కష్టసుఖములు తమ కర్మఫలము లని భావింపక దైవకృతములని నిందించుచు, నాదైవములకు మ్రొక్కులిడుచుందురు. కొందఱు లంచములుగా బలులు, ముడుపులను సమర్పింతురు. ఇది కేవలము మహాభక్తులు జ్ఞానవంతురాండ్రగు మన కనకమ్మయు ధనలక్ష్మియు నట్టి మూఢ విశ్వాసములకు లోను గాక యకల్మషమగు, విశ్వాసహృదయముతో దైవమును ప్రార్థింప నారంభించిరి. ఇది సమంజసమే. మనఃప్రాణము లైక్యముజేసి, యనాథనాథుండగు శ్రీనాథుని స్మరించిననేని ప్రార్థనము వ్యర్థ మగునా? అనాథనాథుండగు భక్తసులభుండు తనయాశ్రితులగు పాద భక్తుల యాపదలను తొలగంజేసి రక్షించునని పురాణములు పల్కుచున్నవి కదా? ప్రస్తుతమున ధనలక్ష్మియార్తి విని యా భక్తవత్సలుం డెట్టులనుగ్రహించునో చూతముగాక! ధనలక్ష్మి తన మనఃప్రాణము లైక్యముచేసి, తనహృదయేశ్వరుని స్వస్థతంగోరి భక్తవత్సలుని నారాధించి, చేసిన యుపవాసములకును, వ్రతములకు మితి లేదు.

కనకమ్మ గృహమునకు సమీపమున ముక్తేశ్వరాలయమను పేరనొక యీశ్వరాలయము గలదు. ఇది భక్తులకు ముక్తిదాయక మగు నీశ్వరావాసమగుట నాపేరు వచ్చెనని ప్రతీతి. అదియత్యంత పురాతనకాల నిర్మితమని యనేకవృద్ధుల స్థలపురాణము చెప్పుచున్నది. మన కథాకాలమునాంటికా యాలయము కన్నుల పండువయి, మనోభిరామమయి, దేదీప్యమానమై శోభిల్లుచుండెను. మందిరము చుట్టు దృఢప్రాకారమును నచ్చటచ్చట గోపురములును గలవు. తత్పురోభాగమున స్వచ్ఛజల పూరితమయి, కమల కల్హారాది పుష్పపరిశోభితమయిన పుష్కరిణి యొకటి గలదు. తీర్థయాత్రికు లకనుకూలమగునట్లు లోనికి దిగుటకు శిలాసోపానములుగలవు. దేవాలయద్వారము విశాలమయినది. లోనగల యీశ్వర విగ్రహమున కెదురుగా నందీశ్వర విగ్రహము శిరోభాగముననొక గంటయు గలవు. లోనగల యీశ్వరమూర్తి సమక్షమున వెండిదీపస్తంభము పయి నఖండదీపము సర్వకాలముల శోభాయమానమగుచుండును. రాత్రులందు జాజ్వల్యమానములగు దీపములతో, మనోహర

ఘంటారావములతోఁ, భక్తుల స్తోత్రపాఠములతోఁ బూజారుల పూజావిధానములతో శోభించు నాదేవాలయము కన్నులమిఱుమిట్లుగొల్పుచు నేరిహృదయము భక్తిచేఁ జాలువారునట్లొనర్ప కుండును? అప్పుడప్పుడు నిశీథవేళలందు దేవతలుసైత మీదేవ దేవుని సందర్శింప నుత్సుకులయి వత్తురనియు, నట్టివేళ నెట్టినరవాసనయు నుండగూడదనియు, నక్కడిజనులు చెప్పుదురు. ఆగుడి యందు మధ్యభాగమున రత్నస్థగితసింహాసనమునందు నీశ్వరమూర్తి దేదీప్యమానమయి ప్రేక్షకుల మనస్సు భక్తిపరవశత్వమునఁ జాలువారునట్లుఁ జేయుచుండును. ఆగుడిలోఁ బూజారులు యాత్రికుల కతిమర్యాదతో స్వాగతమిచ్చి పూజాద్రవ్యములను, ప్రసాదముల నొసంగి, సంతుష్టులను జేయుచుందురు. వారును నాదేవునికి శక్త్యనుసారము ధనము సమర్పించి కృతకృత్యులగుచుందురు.

ఆదినమమావాస్య. చీకట్లు తమ సంపూర్ణాధిపత్యమును వహించి గహనారణ్యమందలి పెనుగాఢ తిమిరముల వలెఁ బ్రసరఁ గ్రమ్ముకొన సాగెను. నక్షత్రములాకాశమున తమ యుజ్జ్వల కాంతులతోఁ బ్రకాశింపఁ దొడఁగెను. మలయ వాయువులు తమ మంద మంద గమనముల నాపురవీధులఁ గ్రుమ్మరుచు నుద్యానవనముల కమ్మతావుల దొంగిలించి, ప్రచారము సేయుచుండెను. ప్రజలెల్లరు పవలెల్లఁ డాము పడిన యాయాసమపనయించుకొన విశ్రాంతిఁ గయికొని నిద్రాదేవియంకతలమున సుఖనిద్రాపరవశులయి పండు కొనిరి. రాత్రించరములగు పక్షుల సంచారము తప్పనితర సందడి యేమియు లేదు. ఎక్కడనో జారచోరులఁ జూచి కొంగెలు మొఱుగుచున్న యొక కుక్క యఱుపు మాత్రే మవిస్పష్టముగా దూరముననుండి వినవచ్చుచుండెను.

ఆట్టి సమయమునందొక యింటనున్న యొక స్త్రీవ్యక్తిమాత్రము నిద్రాదేవి వశము గాక మేల్కొని యుండెను. ఆమె యానిశీథ సమయమున యిలువెడలి సందులన్నియు దాఁటి రాజవీధిని బడి నడువ సాగెను. ఆమె చేత ఫలపుష్పములతోఁడ శోభించు నొక పళ్లెరముగలదు. ఆమెననుసరించి యింకొక స్త్రీవ్యక్తి నడుచుచుండెను. ఆమె యాబాలిక దాసి. ఆమె యాసమయమున ఫలపుష్ప

శోభితమగు పళ్లెరమును హస్తమునఁ దాల్చి పోవుటఁజూడ దేవాలయమునకుఁ బోవుచున్నట్లు తోఁచును. ఆమె యింత నిశీథసమయమున నేల యచ్చోటికిఁ బోవుచున్నదో మా చదువరులకుఁ గుతూహలము గలుగక మానదు. కనుక మనము గూడ నామె వెనుకఁ బోయి చూతముగాక.

క్రమక్రమముగా నా బాలిక ముక్తేశ్వరాలయము సమీపించి, చేతనున్న పళ్లెరమును, దాసి చేతికిచ్చి ముందలి పుష్పవాటికలోఁ గాలుసేతులు గడుగుకొని మరల నామె పళ్లెరమును గయికొని, నిశ్శబ్దముగానున్న యా దేవాలయములోనికి నడచి, తనతోడ వచ్చిన దాసి యావలనుండ నియమించెను. తాను భక్తిపరవశయయి లోనికి పోయినపుడు ఆమె వెనుక నొక వ్యక్తి పాదధ్వని వినఁబడెను.; గాని వెనుదిరిగి చూచినప్పటికి నామె కెవ్వరును గోచరింపలేదు. ఆమె యచటనుండి ప్రధానాగారమందున్న ముక్తేశ్వర విగ్రహమునుసమీపించెను.

పిదప వెలుగుచున్న నామె ముఖమును పరిశీలించి చూచినఁ, గాంభీర్యహీనమును, మహానిరాశయావహించినట్లు గోచరింపక మానదు. ఆమె యక్తేశ్వరమూర్తిని సమీపించి, యస్పష్టముగ వెలుఁగుచున్న నచ్చటి దీపమును వ్రేలితో నెగద్రోసి ప్రజ్వలితము చేసి, తాఁ దెచ్చిన పుష్పకుసుమములతో నా దేవునిఁ బూజించి, యనంతరము భక్తితత్పరయై యాదేవుని పాదపీఠమున నెన్నుదురు సోఁకఁ బునఃపునః ప్రణామములాచరించి, యించుక సేపు వెక్కివెక్కి యేడ్వసాగెను. ఊరడించువారు లేనప్పుడు దుఃఖము తనంతనుపశమించునుగదా? అంతనామె వెలికనుచు హృదయములోని సంకల్పము ముక్తేశ్వరు నుద్దేశించి "హా! జగదీశ్వరా, భక్తవత్సలా! యనాధురాలి ప్రార్థనమును ఆలకింపుము. నేనెవ్వని హృదయపూర్వకముగా నిశ్చలానురాగముతోఁ బరగించి ప్రేమించితినో యాతఁడు నాదురదృష్టవశమున నిప్పుడు రోగపీడితుఁడయి, శల్యావశిష్టుఁడయి యున్నాఁడు. నాయందు వాత్సల్యముఁగల వాఁడవయి యాతని నారోగ్యవంతునిగ నొనర్పుము. నాకుఁ బతి భిక్షయొసఁగుము. నీవాశ్రితకల్ప భూజమవని పురాణములు శాస్త్రములు

పల్కుటలేదా? ఇప్పుడీదీనురాలి మొఱవిని, యామె కోరిక దీర్చి సార్థకనాముఁడవుకమ్ము. హా! పరమేశ్వరా, త్రికరణశుద్ధిగాఁ బ్రేమించిన నామనోహరుని పరోక్షమున నేను జీవించియుండనని యెఱుఁగుము. అతనికొఱకు నాప్రాణములైన ధారవోసెదను. అతనిఁ బెండ్లాడనినాఁడు నాజన్మము వ్యర్థమని యెఱుంగుము. కావున నో దేవరతా! నీయాశ్రితురాలిని రక్షించి పుణ్యము గట్టుకొమ్ము. నాయీ యకల్మషప్రేమ నీవెఱుఁగనిది కాదు" అని యింకనేమేమో ప్రార్థించి, ప్రార్థించి కొంతవడిదాక నట్లె చిత్రప్రతిమవలె నిలిచిపోయెను.

ఇంతలో భక్తవత్సలుఁడగు నాపరమేశ్వరుఁ డామె మొఱవిని, కాఁబోలు "నీమనోరథము తప్పక నెఱవేరును. భయపడకుము" అను నొకశబ్దమామె చెవులకుఁ గోచరమగునట్లొనర్చి యామెను ప్రబోధితనొనర్చెను. ఆమె యామాటలువిని వికసిత హృదయయై, తనకష్టములన్నియుఁ దొలఁగినట్లు సంతుష్టాంతరంగయై సంపూర్ణోత్సాహముతో నామహాదేవునకుఁ బునఃపునః ప్రణామములొనర్చి తన్నిర్మాల్యముఁ గొని శిరస్సున వహించి, యాతని పాదములకడ సెలవు గైకొని ముక్తిమండపమునఁ గునుకుపాట్లుపడుచున్న పరిచారికను చేతితోఁ దట్టి లేపి, మెల్లగ నామెతో గృహోన్ముఖయై బయలుదేరి పోయెను.



15వ ప్రకరణము

లోకబాంధవుఁడు పశ్చిమాంబుధిలోఁ గ్రుంకెను. క్రమక్రమముగాఁ జీఁకట్లు నలుదెసల నల్లుకొనెను. చీఁకట్లెంతకెంత కధికమగునట్టులనే పాపము కామరాజు శరీరస్థితియు నధికమగుచుండెను. దుస్సాధ్యమగు రుగ్ణత సంభవించినప్పుడు మహావైద్యులు సహితము నేమిదోఁచని వారగుచుందురు. పాపము! కామరాజు చేతినాడియు సన్నగిల్లఁ దొడఁగెను. శరీరమంతయుఁ జెమ్మటలు గ్రమ్మి మంచువలెఁ జల్లపడెను. నోటినుండి యొక్కమాటయు లేదు. ఆతని యవస్థఁ జూచి వాని తల్లిదండ్రులు బంధువులు మిక్కిలి తల్లడిల్లసాగిరి. వేంకటరాజు మతిపోయిన వానివలెనయి నిరంతరము కామరాజు మంచముకడనే కూర్చుండి భోజన శయనాదులు మఱచిపోయెను. ఆతఁడు స్వతస్సిద్ధముగఁ గొంత ధైర్యవంతుఁడే, యయిన నీసందర్భమున నధైర్యుఁడయి విచారింపఁ దొడఁగెను.

ఆహా, యాశయనెడి పదార్థము! అది లేని యెడల నే జీవియు బ్రదుకఁజాలదు. అది మనస్సంతుష్టికిఁ గారణము. ఆశ సంతుష్టికి వశుఁడగుటచేతనే వేంకటరాజింతవరకు జీవములతో నుండఁగలిగెను. కాని యప్పుడప్పుడు పొడమిన నిరాశామారుతముచే వాని ధైర్యసాగరము కంపించుచుండెను. ఆప్తజనము ఆపద్దశలో నున్నప్పు డేమానవుని హృదయము శాంతిభావము వహించియుండ గలదు? వేంకటరాజెట్టి యవస్థలో నున్నాఁడో పాపము వాని భార్య నన్నపూర్ణమ్మ యంతకంటె వేయిరెట్లధిక దుఃఖవివశయయి యట్టి యవస్థలోనే యుండెను. ఇఁక ధనలక్ష్మియు, ధనలక్ష్మి ననుసరించి కనకమ్మయు మున్నగు వారందఱు దుఃఖ సముద్రములో మునిఁగి పోయిరి.

ధనలక్ష్మి మనోహరుని స్థితిఁజూడఁగానే దుఃఖవివశయై, తన పై మిన్నువిఱిగి పడినట్లు దుఃఖింపసాగెను. ఆమె దుఃఖ మెట్టులయిన నుపశమింపఁజేసికొన బ్రయత్నించెనుగాని, నిష్ఫలమయ్యెను. వర్షాకాల ప్రవాహమును వాలుకామయ బంధనమాపినోపునా? అంతఁగనకమ్మ కుమార్తెను జూచి అమ్మాయి! ఇప్పుడు విచారములోఁ బడి క్రుంగుట యుచితముకాదు. ఆపత్కా-

లమందే ధైర్యము వహింపవలెను. మనమిక్కడనుండి వీరికిఁదగిన ధైర్యముచెప్పుచు రోగికుపచారములు సేయుటమాని దుఃఖపర వశులమయినచో వారు మఱింత ధైర్యహీనులగుదురు. నీవెన్నటికి నధైర్యవంతురాలవు కాకుము. భక్తవత్సలుఁడగు నాపరమేశ్వరుఁడే రక్షించును. అని పలుకసాగెను. వేంకటరాజు, అన్నపూర్ణ, కనకమ్మ మున్నగువారు రోగిమంచమువద్దఁ గూర్చుండి తదేకహృదయముతో వానికుపచారములు సేయుచుండఁగనే చీకట్లునలుదెసల గ్రమ్ముకొనసాగెను. క్రమక్రమముగా రాత్రియు హెచ్చఁదొడగెను పాపము! వీరు భోజనము మాటయే మఱచిపోయిరి. అందఱును నట్లేరోగిని గనిపెట్టుకొని గూర్చుండిరి. కాని యెట్టకేలకందఱు నింతకు బూర్వము నిద్రలేనందునఁ జిన్నకునికి పాట్లుపడఁదొడగిరి. ధనలక్ష్మి మాత్రము నిద్రదేవతవశముగాక నిరంతరము తనప్రాణేశ్వరుని కారోగ్య మొసఁగుమని ముక్తేశ్వరుని భక్తితత్పరయగుచు ప్రార్థించుచుఁ గూర్చుండియుండెను. తల్లి, ధనలక్ష్మీ! నిద్రపొమ్ము లేకున్న నీశరీరమునకుఁ గూడవచ్చును. మేమందఱము లేమా, అని హెచ్చరించుచుండెను గాని, యావి ధనలక్ష్మి కర్ణకుహరములఁ జొఱలేదు. తనప్రాణముకంటె నెక్కుడుగాఁ జూచికొన్న వాని శరీరస్థితి యిట్లుండ నామెయెట్లు నిద్రింపఁగలదు?

ఇట్లు రాత్రిగడచినది పర్యవసానమెట్లున్నదో చూడఁగోరి కాఁబోలు లోకబాంధవుఁడు తూర్పుకొండ నెక్కెను. కామరాజు శరీరస్థితి వార్తయూరినందంతటను వ్యాపించెను. వేంకటరాజునకు పరిచయులగు బంధువులు మిత్రులు తెల్లవాఱిన వెంటనే కామరాజు శరీరస్థితిఁ గనుగొనుటకు వచ్చుచుఁబోవుచుండిరి. కొందఱు రోగముగూర్చియు, కొందఱు ఔషధములగూర్చియుఁ జర్చించుచుండిరి. కొందఱు వేంకటరాజునకు ధైర్యము గొల్పు నుద్దేశముతో "నీజ్వరమునకు మీరు భయపడ నవసరములేదు. మా పిల్లవానికిఁ గూడనిట్లేపరిసరి యనిపించినది. ఇప్పుడు మహారాజులాగున నున్నాఁడు. మీరెంతమాత్రము దుఃఖించి ధైర్యము పోగొట్టుకొనకుఁడు అని పలుకుచుండిరి. ఇఁకఁగొందఱమ్మలక్కలు వచ్చి లేనిపోనిమాటలు పలుకుచు బుడిబుడి యేడ్పులేడ్చుచుఁ

బాపము అన్నపూర్ణమ్మకు మఱింత యాశ్చర్యముఁ గొల్పసాగెను. ఇట్లుజరుగుచుండఁగానే సుమారు జాము ప్రొద్దు క్కెను. ఆగృహమున నొకని ముఖమునను గళకాంతులు లేకుండెను. వైద్యులు మాటిమాటికివచ్చుచు రోగినిఁజూచుచు వెళ్లుచుండిరి.

ఆసమయమున నొకసన్యాసి శరీరమునిండ విభూతిపూసికొని, కాషాయాంబరములుఁ గట్టుకొని చేతనొక కమండలముతోడ బాహుదానదీ నీరమునుబట్టుకొని, చేత రుద్రాక్షమాలిక ద్రిప్పుచు నోట 'నారాయణ నారాయణ' యనిస్మరించుచు దవ్ గృహాభిముఖుఁడయి రాఁదొడఁగెను. అతనిరాకచూచి నేదేని కార్యవేగమున వచ్చుచున్నట్లు పొడగట్టును. అతఁడు సుమారు నలువది వత్సరముల వయస్సు గలిగినవాఁడయిన నంతవయస్సుగల వాడుగఁగన్పడఁడు. ఈషద్దీర్ఘకాయముతోడి బ్రహ్మతేజస్సునఁ దేజరిల్లు వాని ముఖమండలమున నొకయపూర్వ స్వర్గీయ సౌందర్యముఁ జాలువారుచుండెను. శరీరమున గాఢముగఁ గ్రమ్మిన చెమ్మటచే వానివచ్చిన దబ్బవంటిశరీర మచ్చటచ్చట నస్పష్టముగఁ గనబడుచుండెను.

ఆవచ్చిన యోగీశ్వరుఁడట్లు వేంకటరాజు గృహముఁజేరి యచ్చట నెగాదిగజూచి, యింటిలోనికిఁ బోయెను. అతఁడట్లెందుకు బోవుచున్నాఁడో యెవ్వరెఱుంగకుండిరి. అందరు వాని యాగమనమున నాశ్చర్యమగ్నమానసులయి చూచుచుండిరి. అట్లుపోయిన యాసన్యాసి తిన్నగ రోగిమంచమును సమీపించి నిలువఁబడెను. రోగియొద్ద సేవసేయుచు నున్నవారు అట్లు నివ్వెరపాటుతోఁ జూడమొదలిడిరి. ఆతనిరాక కెవ్వరును గారణము నడుగ సాహసింపరయిరి. వేంటరాజంతట వాని యాగమనమున కేదయిన కారణముండకపోదను నమ్మకముగలవాఁడయి ముందునకువచ్చి చేతులుజోడించి నమస్కరించి వినయముతో "మహాత్మా! తమరాకచే మాగృహము పావనమయినది. మీఁబోటి మహాత్ములరాక శుభప్రదము కాకమానదు. దయచేసి యీ యాసనమలంకరింపుఁడు" అని పలికెను.

అందులకా యోగి యెట్టి ప్రత్యుత్తరము నీయక "అయ్యా, నేనిక్కడ విశేష కాల మాఁగువాఁడనుగాను. మీ మొఱ యాలించి యార్తరక్షకుఁడగు పరమేశ్వరుఁడు నన్ను బంపవచ్చితిని. మీరింక నట్టి యాందోళనముఁ బడకుఁడు. నాయొద్ద నొక దివ్యౌషధము గలదు. ఈ యౌషధ ప్రయోగముచే మీకుమారుఁడు పునర్జీవితుఁ డగును. ధైర్యము వహింపుఁడు." అని పలుకుచు నచ్చోటఁగల కల్వమున నొక యౌషధము, తన కమండలోదకమును బోసి యరుగ దీసి యొకమోతాదు నారోగికిఁ ద్రావనిచ్చెను. ఈదివ్యౌషధ మాహాత్మ్య మెట్టిదియో కాని, యింతవఱకు ప్రపంచక జ్ఞానము లేక మృతప్రాయుఁడయి పడియున్న కామరాజు కనులువిచ్చి చూచెను.

వేంకటరాజు నిర్భరమగు నానందపరవశుఁడయి "మహాత్మా మీమాటలు మంత్రములు. మీ మెట్టినది దివ్యక్షేత్రము. కరుణించి యీదాసుని సత్కారములు గైకొని యనుగ్రహింపఁ గోరుచున్నాఁడను," అని ప్రార్థించెను. కాని యామహాత్ముఁడు తన కత్యంతము తీరని పని యొండు గలదనియు, నింక రోగవిషయమై విచారింప నక్కఱ లేదనియు, నింక గంట పోయిన తరువాత నింకొక మాత్రయు, సూర్యాస్తమయ సమయమున వేఱొక మాత్రయు నిచ్చిన చాలుననియు రోగము నిర్మూలమగుననియుఁ బల్కి యచ్చోటి వారెంత దన్ను నిలిచి యతిథి సత్కారముగ గైకొనఁ బ్రార్థించినను "అనుగ్రహించినట్లే" అని ప్రత్యుత్తరమిచ్చి యొకనిమిషములో నదృశ్యుఁడయ్యెను.

వేంకటరాజు మున్నగువారు వారి పరోపకార శీలతకు వారి యౌషధ ప్రభావమునకు మిక్కిలి యాశ్చర్యపడి, తమ పాలిటి దైవమే తమ మొఱలాలకించి యిట్లువచ్చినవాఁడని తలఁచి యతనికనేక కృతజ్ఞతావందనము లాచరించి సంతోషింపసాగిరి.

~~~
~~~

16వ ప్రకరణము

ఆ యోగిపుంగవుడిచ్చిన యౌషధమహిమ యెట్టిదో కాని, కామరాజు దినదినారోగ్యవంతుఁడయి బ్రతుకు మొగము పడెను. రుగ్మత నిర్మూలముగాఁ బోయినను, నతఁడింక దుర్బలుఁడుగ నుండెను. అతఁడింక బ్రదుకఁడని యూహించుకొనిన వాని తల్లి దండ్రులమందానందమునుబొంది దైవసముఁడగు యోగసమునకు నకుఁజక్కగవచ్చి తనముద్దుల కుమారునికి సంజీవిపోసి బ్రతికించిన యోగీశ్వరుని మాహాత్మ్యమునకు వాని యద్భుత కార్యమునకు భక్తివివశులయిరి. ఆతఁడెందుఁ బోయినాఁడని యడిగినవారందరికి వేంకటరాజు తనకుఁ గనఁబడిన వారందరితోఁ జెప్పెనుగాని, మఱి వారిదర్శనమాకాశకుసుమమయ్యెను. వేంకటరాజంత నుపకారము జేసిన దర్శనము మఱలఁ దనకుఁ బ్రాప్తము లేదనియు, వాని సత్కరించు సదృష్టము తనకు లేదనియు విచారముతో నూరకుండెను.

ఆహా! సజ్జనుల, పరోపకారహృదయుల మహత్కార్యములెల్లయుండును. ఒకరికి సహాయముచేయుట తమ కృత్యముగాని; మఱల వారినుండి యెట్టియుపకృతియుఁ గోరరు. ఫలవృక్షములు నదీప్రవాహము లేదినుండి ప్రత్యుపకారమును వాంఛించి ఫలించుటయుఁ బ్రవహించుటయుఁ జేయుచున్నవి? పరోపకారుల హృదయతత్వమే యట్టిది.

కామరాజు క్రమక్రమముగా బలమునొంది సంపూర్ణారోగ్యవంతుఁడగు నుండెను. వైద్యులింక వానిని నట్టిస్వచ్ఛవాయుప్రచార ప్రదేశముననే కొన్నినాళ్లుంపవలెనని చెప్పిరి. వేంకటరాజును సన్నపూర్ణయు నత్యంత జాగరూకులయి వానిని సంరక్షించుచుండిరి.

పాపము! కనకమ్మ ద్వారలోఁ గుమార్తెకు వివాహమహోత్సవము జరిపి తనభారమును దీర్చుకొన నుద్దేశము పడుచుండెను. కాని, ఇన్నినాళ్లును గామరాజునకు జబ్బుగానుండుటచే నట్లుకొనరింపఁ జాలదాయెను. ఆమెయిట్టి ఆటంకములు వచ్చుటకు మిక్కిలిగా విచారించెను. కామరాజు కొంచెము మారోగ్యవంతు

డయిన వెనుక నామె ధైర్యముచేసి వేంకటరాజును అన్నపూర్ణ మ్మను వివాహపుసంగతి నడిగెను కాని, వేంకటరాజును సంపూర్ణ యు మఱికొన్ని దినములు ఆఁగి తరువాతఁ జేయవచ్చునని చెప్పిరి. అందుచేనామె తనమనోద్దేశమును మార్చుకొని కామరాజు సంపూ ర్ణారోగ్యవంతుఁడగు వెనుకనే వివాహమహోత్సవము జఱుప నిశ్చ యించుకొని సమ్మతించెను.

ఆహా! కాలమెన్నఁడు నొకతీరుగఁ బోదుగదా! పాపము, కుమారుఁడు చచ్చి బ్రతికినాఁడు. వాని యారోగ్యము చూచు కొని వివాహమహోత్సవ మత్యుత్సాహముతో జఱుప వేంకట రాజు తలఁచియుండఁగా నాకస్మికముగ జబ్బుచేసి పరలోక ప్రాప్తుఁడయ్యెను. ప్రాణపదముగఁ దన్నుఁ బెంచుచుండిన తండ్రియాకస్మికముగఁ బరలోకప్రాప్తుఁడగుటచే నుఱులఁగామరాజు మనోవిచారమున నస్వస్థశరీరుఁడు కాజొచ్చెను. ఆతని శరీరస్థితిఁ దోడు మనస్థితియు, వానిని శక్తిహీనునిగా నొనర్చివైచెను. ఇట్లు రెండు నెలలు గడిచిపోయెను.

కామరాజును వైద్యులింక నొకచోటఁ గొన్నినాళ్లుండవలెనని సలహాయిచ్చిరి. అంతఁ గనకమ్మ యన్నపూర్ణ యనుజ్ఞకొని యా తనిఁ దన యింటికిఁ గొనిపోయి యాతనికిఁదగు నుపచారములు సేయ మొదలిడెను. దైవానుగ్రహము వలన నతఁడు శీఘ్రకాలములోనే యారోగ్యవంతుఁడయి, యిటునటు తిరుగాడుచు, నించుక జవసత్త్వ ముల సంపాదింపఁ గల్గెను. కాని, యతఁ డప్పుడప్పుడు తండ్రినిఁదలచు కొని యనిర్వాచనీయమగు దుఃఖమునకు లోనగుచుండెను. కన కమ్మయు మున్నగువారు వానినోదార్చి ధైర్యము చెప్పుచుండిరి.

ఆహా! పితృప్రేమమెంత బలవత్తరమైనది! కొన్నిదినములఁ దరువాత నతఁ డెప్పటియట్లు నారోగ్యవంతుఁడయి కనకమ్మ ధనల తల్లులవద్ద సెలవుగైకొని స్వగృహమునకరిగి స్వవ్యాపారముల మగ్నుఁడయ్యెను.

ఇది యిట్లుండఁగ పాఠకులారా, మనము వెంకటప్పయ్య వి షయమును చాలాకాలమునుండి వినక యశ్రద్ధ వహించితిమి. కనుక వాని వ్యాపారములను నించుకఁ గనుగొందము. కనకమ్మ విశా

ఖపట్టణమందున్నపుడు ధనలక్ష్మి వివాహవిషయము మాట్లాడియది కానిదని యెఱింగియు నిష్ప్రహుఁడయి యూరకుండెనా? లేదు ఆతఁడెన్నియో ప్రయత్నములు సేయ మొదలిడెను.

ఆతనికిఁ గనకమ్మ స్వగృహమునుండి బయలుదేరి వచ్చినది మొదలేమియుఁ దోఁచకుండెను. ఆఁడెట్లయిన ధనలక్ష్మిగాఁ దన కుమారునికిఁ బెండ్లిచేసి యామె యాస్తినంతయు స్వవశముచేసి కొనఁ బ్రయత్నములో నుండెను. తానుదలఁచిన యుపాయము కొనసాగ నప్పుడతఁడు బలవంతముగా నయినను ధనలక్ష్మినిఁ దన కుమారునికిఁ బెండ్లిచేయుటకుఁ దలఁచెను. ముందతఁడు కనకమ్మకు సంబంధ బాంధవ్యములను, జెప్పి యెంతయో మోహపెట్టసిచ్చె [illegible]దెను. ఈ మాటలకు వినకున్న ధనలక్ష్మి దనకుమారుని కిచ్చి పెండ్లిచేసిన నీవ్యవహారములలోఁ గేయివెట్టి యెక్కుడు లాభముగచ్చునట్లు స్వవరించెదనని చెప్పఁదలఁచెను. అతకును వినకున్న వేంకటరాజు నీవ్యవహారములన్నియుఁ బాడుచేయుచున్నాఁడనియు, నందువలననే తానెక్కువ ధనవంతుఁడుగాకపోవ నగుచున్నాఁడనియు బోధింప నిశ్చయించెను.

ఇంకఁ గామరాజు సుగుణ విద్యావివేకములు దుర్గుణావివేకములుగాఁ బరిశీలింప నారంభించెను. ఇంతఁడన యావచ్ఛక్తి వినియోగపఱచి యెట్లయిన ధనలక్ష్మి యాస్తినదక్కించుకొన కుతూహలుఁడయి యుండెను. కాని ధనలక్ష్మికి దనకుమారుని యెడ ప్రేమయున్నది లేనిది పరిశీలింపలేదు. లోకము మాటలాడుటయెడ చేష్ట కార్యములు దైవదృష్టికి సయితమసహ్యకరములని యూహింపలేదు. ఆహా! ధనాశాపిశాచ గ్రస్తులగు వారెట్టి ఘోరకృత్యములకొడిగట్టుదురో చూడుఁడు. ఆహా! ధనపిశాచమా! నీప్రభావమెంతటిది?

వెంకటప్పయ్యకు ధనలక్ష్మికిఁ దన కుమారునియందుఁ బ్రేమలేదనియు, గామరాజునందే యెక్కువ ప్రేమయున్నదనియు నీ విషయము దల్లిదండ్రులెఱింగియే కామరాజునకిచ్చి యీమెను పెండ్లిసేయఁదలఁచి యున్నారనియుఁ గూడఁ దెలియును. ఇప్పుడు వేంకటరాజు పరలోకప్రాప్తుఁడగుటయు దన దుశ్చేష్టఁ కెట్టి యాటంక

ములేమి నతఁడు కామరాజును వంచించి ధనలక్ష్మిని సులభముగఁ దనకుమారునకుఁ బెండ్లిసేయ వీలగునని తలఁచెను. కావున నతఁడు కనకమ్మ తన గృహమునుండి బయలుదేరి వచ్చిన తరువాతఁ గొలఁది దినములకుఁ దానును బ్రచ్ఛన్న వేషమున ధార్మికపురమునకువచ్చి యూరివెలుపల నున్నయొక యింటినద్దెకుఁ దీసికొని యందునివసించుచుఁదనప్రయత్నముల నప్రమత్తుఁడై సమయముకొఱకు నిరీక్షింపసాగెను. వెంకటప్పయ్య నిజముగాఁ గనకమ్మకును వేంకటరాజునకుఁ దప్ప ధార్మికపురమునఁ దదితరుల కెవరికిని బరిచితుఁడుగాఁడు. కావున నతఁడు తన ప్రయత్నములు నిరాఘాటముగఁ జేయవచ్చుననని తలఁచెను. ఆతఁడు తనకును వేంకటరాజునకుగల బాంధవ్యమయినను తలపోయక ధనాశా పిశాచగ్రస్తుఁడయి యాయూరి కొననున్న యొక చిన్న యింటిలో వసించుచు నప్పుడప్పుడు గనకమ్మ వేంకటరాజులకుఁ బడనివారితోఁ బ్రసంగించుచు వారికుట్రలఁ గనుగొనుచుండెను. ఇట్టివారు వృద్ధి నొందుచున్నఁ జూసిన బోరుగువారోర్వలేక పోవుట సహజముకదా! అట్టులనే వేంకటరాజునకు మంచియాస్తి కలదనియు, నిప్పుడు ధనలక్ష్మిని వాని కుమారునకుఁ జేసికొన్న ధనలక్ష్మి యాస్తికూడ వేంకటరాజునకే చేర నతఁడు మిక్కిలి ధనవంతుఁడగునని యోర్వఁదలఁచియీర్ష్యవహించినవారు పెక్కురు గలరు. వారట్టియినను ధనలక్ష్మిని గామరాజునకుఁ గాకుండఁ బెక్కు కుట్రలు సేయసాగిరి. కాని ప్రత్యక్షముగ తమయీర్ష్య వెల్లడిసేయఁ జాలరయిరి. ఏలయన, బంధువులకేమి యితరులకేమి సత్ప్రవర్తనుఁడగు వేంకటరాజనిన, కనులకు వేఁగు. ఇట్టిచేష్టలతోఁ దాము వాని కంటబడిరా దప్పక యవమానము గల్గునని వారికిఁ దెలియును. కనుక వారందఱు రహస్యముగానే కుట్రలు సేయసాగిరి. ఇట్లుండఁగానే మన కామరాజునకు జబ్బుచేసినది. కామరాజు నిజముగ మరణించుననియు నింకఁ ధనలక్ష్మి వివాహవిషయమయి తామెట్టి కుట్రలు సేయనక్కఱలేదనియుఁ దలఁచి యుప్పొంగిపోవసాగిరి. కాని, దైవానుగ్రహము వలన నతఁడు పునర్జీవితుఁడగుట బంధువులకేమి, ముఖ్యముగ వెంకటప్పయ్యకేమి చాలావిచార కారణమయ్యెను. వేంకటరాజు, తాను

జేసే ప్రయత్నములకు నిర్బంధ కారకుఁడుగ నిన్నిదినములుండుట వెంకటప్పయ్యకు కష్టముగ నుండుచుండెను. కాని యప్పుడతఁడు వ్యాధిగ్రస్తుఁడయి పరలోకప్రాప్తుఁడగుట నుత్సాహకారణమయ్యెను. అంతనతఁడు తనకోర్కె యింకసులభముగా నెరవేరఁగలదని సంపూర్ణోత్సాహముతోఁదత్ప్రయత్నములుసేయ మొదలిడెను. దృఢతరమగు ప్రాకారము కాలవశమున శిథిలమై నపుడు ఆగృహము సర్వజన సుగమముకదా?

ఇట్లుండ, నొకవెస వీరియభ్యుదయము నోర్వని బంధువులు కొందఱు ధనలక్ష్మి గామరాజుల వివాహవిషయమున సంశయములు కల్పించుచున్నారని వెంకటప్పయ్యకుఁ దెలియవచ్చెను. అంత నతఁడత్యంత సంతుష్టాంతరంగుఁడయి, వారికేమయిన ధనాశచూపిన ధనలక్ష్మి నేయుపాయము చేతనైన దనకుమారునికిఁ గట్టిపెట్ట ప్రయత్నములు సేయఁగలరనితలఁచి వారియొద్దకుఁ బోయెను.

అతనిఁజూచినంత, వారును మిగుల సంతుష్టులయి వాని చరిత్రయంతయుఁ జక్కఁగఁదెలిసికొని, వాని మనోద్దేశమేమని యడిగిరి. వెంకటప్పయ్య తన యావద్విషయమును, వారికిఁజెప్పి యెట్లయినను ధనలక్ష్మిని దన కుమారునకు నిప్పించునట్లు చేయుఁడనియు, నట్లుచేసిన మీకుఁగొంత ధనమిచ్చెదననియుఁ జెప్పెను. అంత ధనాశా పిశాచా గ్రస్తులగు వారందులకు సమ్మతించి, యెట్లయినను ధనలక్ష్మిని వానికుమారునికిఁ బెండ్లి జేయించెదమని ప్రతిజ్ఞ గావించిరి. ఇంతవఱకును వేంకటరాజు బంధువులు ధనలక్ష్మిని గామరాజునకు గాకుండఁజేయు ప్రయత్నములుగూర్చి యోజించుచుండిరి. కాని యిప్పుడు వెంకటప్పయ్య ప్రసంగమువలన ధనలాభముఁగూడ గల్గునని మఱింత యుత్సాహముతోఁ బ్రయత్నములు సేయసాగిరి. కనకమ్మకు మంచిమాటలుగాముందు చెప్పెదమనియు నామెయియ్యకొని తాముచెప్పినట్లు ప్రవర్తించిన సరియే, లేకున్న ధనలక్ష్మిని దొంగిలించి బలత్కారముగానయిన నామెను వెంకటప్పయ్యకుమారునికి బెండ్లిసేయవలెనని వారు నిశ్చయించిరి.

అట్లునిశ్చయించుకొని, వారందఱొక చోటఁజేరి కుట్రలు పన్న నారంభించిరి. అంతనందులో నొకఁడు "మన మొక యమోఘమ యిన యుపాయమాలోచింప వలెను. అది బ్రహ్మకైన భేద్యముకాఁ గూడదు. దౌర్భాగ్యుఁడగు వేంకటరాజు కుమారునిఁ బెండ్లియాడు నె పమునఁ గనకమ్మ యీ శాస్త్రియు సహవాసింప నిశ్చయించినాఁడు "అని పలికెను అంత [illegible] నాలోచన సేయుటయు, మూలనొరులకు దెలియుటయునా? నాశక్తి నీకుఁ దెలియదు కాఁబో లు నేను చేసిన కొంపలెన్నో నిగలవు. నేను [illegible] పీఁటలమీఁది పెం డ్లిండ్లకు లెక్కలేదు. తెలివితక్కువ [illegible] గాని కనకమ్మకు మాత్రైన కుమారునికి చేసికొని [illegible] దాను గ్రహించునప్పుడు మన కేమనుచుఁ [illegible] చేయఁగల[illegible]? [illegible] జోలిమన కేల? వానిగర్వము, అహంభావము [illegible] కాదు." అనె నొకఁడు. అంత [illegible] "నీవు [illegible] [illegible] వాఁడవే. నీవు [illegible] చెప్పనక్కఱలేదు. [illegible] దరిద్ర[illegible] మనలను [illegible] వానికిఁ దప్పక కా వలసినదే? ఇప్పుడైన నీతని కుమారుఁడు [illegible]

[illegible] మాన [illegible]

[illegible] మన [illegible] [illegible] మనకు ధన ప్రాప్తి [illegible]. [illegible] సందేహపడవలెను? [illegible]

[illegible] మన [illegible] లేని [illegible] బోలు. మనకే [illegible] కుమారుఁడగు చంద్రశేఖరునకుగల యొక పుత్రికను వేంకటరాజు [illegible] కుమారునికిచ్చి [illegible] ములు జరుగుచున్నవి [illegible] వాని శాస్త్రికింక [illegible] యుండునా? వాని గర్వమునకుఁ [illegible]? [illegible] శాస్త్రి [illegible] వీరు మనలను [illegible] [illegible]. ఇప్పుడే [illegible] మన్నారు! మనతోఁ గలసి మెలసి యుండుట వారికిఁ బొత్తుతక్కువ

కార్య సమయములందయిన బాధపరుపకు పిలువరు. కావున నెట్లయిన నీ కార్యమునకు విఘ్నముగల్గించి పరాభవింప వలెను" అని వచించెను.

ఆనిరయోగులు సంభాషించుకొని నాఁటినుండి వెంకటప్పయ్యతో! గాక, కుట్రలు సేయుచుండిరి. వారలుత మంచి మాటలతోఁ గనకమ్మ నద్దకుఁబోయి కామరాజు గార్కి చెడ్డగాఁ జెప్పి వెంకటప్పయ్య కుమారునికిచ్చి ధనలక్ష్మికిఁ బెండ్లిసేయ వలసినదిగాఁ జెప్పెదమనియు, నమ్మలకామె యిష్టపడని యెడల బలాత్కారముగా ధనలక్ష్మిని గొనిపోయి వెంకటప్పయ్య కుమారునికిఁ బెండ్లి [illegible] ధనలాభము [illegible] నిశ్చయించుకొనిరి.

17వ ప్రకరణము

[illegible] మాసము. దానిని గర్భమున [illegible]. ఆ కాలము [illegible] మేఘాచ్ఛాదితమై యుండుటయేగాక యదికృష్ణపక్షపు రాత్రియగుటచే నంధకార బంధురమై యుండెను. [illegible] పిడుగులు, మెఱుపులు [illegible] భయంకర రూపము దాల్చియుండెను. [illegible] ధారలు [illegible] మార్గమధ్యమున నెట్టి జనసంచారపు సందడియు లేకుండెను. అట్టి సమయమున [illegible] మార్గమున నొక శకటము పోవుచుండెను. అందు [illegible] స్త్రీలు కూర్చుండి యుండిరి. ఒకతె పదియాఱేండ్ల ప్రాయముగల బాలిక. రెండవది సుమారు నలువది వత్సరముల వయస్సుగల స్త్రీ. బండి వాఁ[illegible]

పయి బండిలోఁ బండివాఁడొకఁడును, నొకసేవకుఁడును గూర్చుండి యుండిరి. అప్పటి వారి ప్రయాణము సంగతిగూర్చి యాలోచించిన వారొక తొందరపనిమీఁద నట్టిసమయమునఁ బ్రయాణమై పోవుచున్నట్లు తోఁచును. రాత్రి యెక్కుడగు కాలఁదిని మేఘములు మిక్కిలి దట్టముగ గ్రమ్ముకొని యాకాశము మసిబూసినట్లును, గాటుకచల్లిన తెఱంగునను గన్పడసాగెను. అభిముఖమయి వీచునీదురగాలికిని,వర్షపాతమునకును నిలువలేక శకటమునకు బూన్చిన వృషభములు నడువఁజాలక,తమ ముఖములవనతిము లొనర్చి, యెంతోకష్టముతోఁ బ్రయాణము సాగించుచుండెను. బండివాఁడు కొరడాతోఁ గొట్టునపుడు వడివడిగా నాలుగడుగులు వైచియు, నూరకున్నపుడు నిలిచిపోయియు, నడిపోవుచుండెను. బండిలోనివారు తమ ప్రాణములఱచేతఁ బెట్టుకొని కూర్చుండిరి. ఇట్లు పోనుపోనువారు దొంగల మఱ్ఱి సమీపమునకు వచ్చిరి. మొట్టమొదట వారు ప్రయాణమయి పోవునపుడు సూర్యాస్తమయము కాకమునుపే యాప్రదేశమునుదాఁటి దానికి రెండు మైళ్ళదూరములోనున్న వేఱొక గ్రామమునకుఁ బోవుటకు నిశ్చయించిరి. కాని, దైవవశమున మేఘము క్రమ్మి, యీదురగాలితోడి వర్షము ప్రారంభించి వారి నిశ్చితకార్యమున కాటంకముఁ గల్గించెను. అంతట నాబండిలోనున్న బాలిక వేఱొక యామెతో "అమ్మా! భయమగుచున్నది. అదిగో! మన మీదొంగల మఱ్ఱి సమీపమునకు వచ్చుచున్నాము. రాత్రి పదిపదునొకండు గంటలు కావచ్చినది. ఇట్టి సమయమున మనమీదారినిఁ బోవుట శ్రేయస్కరముగాదు. ఇక్కడకు దగ్గరగానున్న గ్రామమునకుఁబోయి యీరాత్రియందుఁ గడపి తరువాత మఱల మన ప్రయాణము సాగింతము."

"అమ్మాయీ! సాయంకాలమునకుఁ బూర్వమే యాస్థలముఁ దాటిపోగలమనితలఁచితిని. కాని మనదురదృష్టవశమున నీపాడు వర్షము దాపరించి మనప్రయాణమునఁ కాటంకముఁ గల్గించినది. ఈ సమీపగ్రామమునకుఁబోయి యీరాత్రి నిలుచుటకు నాకు నేమియుఁ దోఁచకున్నది. మేనమామనాకుఁ బ్రాణము మీఁదికి వచ్చినదని విన్నపుడు మధ్య నాలస్యము చేయుటకు నా ప్రాణము

నిల్చునా? జబ్బు ఎంతో ఎక్కువగా నుండకున్న వారీవిధముగా తంతి నియ్యరు. నాకువెళ్ళి వానిం జూచుదనుక నేమియుం దోంచకున్నది. నామనస్సెంత యాందోళనముగా నున్నదో, యీవర్షము కూడ నంతకష్టప్రదముగ నున్నది. ఆహా! కష్టములన్నియు నొక్కసారియే రావలెనా?" అని కన్నుంనీరు వెట్టికొనెను.

బాలిక:- అమ్మా, దుఃఖించిన నేమి ప్రయోజనము? ధైర్యమవలంబింపుము. మన పాలిట దైవమే యున్నాండు. నామాటవిని యీరాత్రిప్రయాణము కట్టిపెట్టి యీసమీప గ్రామమునకుం బోవుదము. రేపు పొద్దుకడనే మరలం బ్రయాణము చేయుదము. ఈత్రోవయంతయు నపాయకరము. పోవలసిన దూరమంతతక్కువ కాదు. ఇంకను సుమారు నైదామైళ్ళున్నది. మనకుందగిన సహాయము సయితము లేదు. దొంగలు మనల నడిగించిన మనమేమి చేయంగలము? ఏమో, నామనస్సనిష్టమునే శంకించుచున్నది.

తల్లి:- అమ్మా, ఈనడిరాత్రివేళ నేగ్రామమున నిలువగలము? త్రోవలో నాగుటకు మానుకొని శ్రమపడి సాగిపోవుటయే యుచితముగాం దోంచుచున్నది.

ఇంతలో బండివాండు:- "అమ్మా, ఎద్దు చాలా యలసిపోయినవి. ఒక్కయడుగయినసంక నడువంజాలవు. నామాటవిని యెట్లో యీకనంబడుచున్న గ్రామమునకుంబోయి రాత్రి యందునిలిచి మఱల వేకువజామున బయలుదేరుదము" అని పలికెను.

అంతనామె యేమియుం జెప్పలేక బండివానితో నట్లయిన నీకేది యిష్టమో యట్లే చేయుము. అనిపలికెను. తోడనే బండివాండాసమీప గ్రామమువైపు బండి త్రిప్పెను. బండియింకను పదిబారలు సాగినదో లేదో కాని, యీదురుగాలితోంబాటొక భయంకరకర్కశస్వరము వారి చెవులంబడెను.

బండిలోనివారా కంఠధ్వనివిని గుండెలు తటతటకొట్టుకొన నిశ్చేష్టులయిరి. ఆబాలిక గొంతవడికి చేతనయయి తల్లియొడిలో వ్రాలి భీతిచే గడగడ వడకంజొచ్చెను. ఇంతలోం గొందఱు

దొంగలు బండిని సమీపించి యట్టహాసములతోఁ గర్కశస్వరములతో బండిలోనివారిని బెదరించి, దిగుఁడు దిగుఁడు, అని కేకలు వేయసాగిరి. వారి కేకలు కర్ణకఠోరములయి, హృదయ విదారణములయి యుండెను. సహజ కోమల హృదయలయి, తొలుదొల్తనే భయకంపితలయియున్న యీ యిరువు రా కేకలతో బండిలో నొక మూల నొదిగిపోయిరి. పాపము! వనమాలికా కోమల హృదయయగు మన బాలిక సంగతి యింక వేఱుగ వ్రాయవలెనా? అత్యంత దీర్ఘకాయులయి, వికృతవేషులయి, కర్ణకఠోరభాషణులయి, కృపాణపాణులయి, చిట్టచీఁకటిలో నెపనెపగల్గు మెఱుపుల కాంతిని గోచరమగుచున్న వారి రూపము లేరికి భయాంకరములు గాకుండును? ఆదొంగలలో నొకఁడు బండిముందునకువచ్చి బండివానితో "ఎద్దును విప్పెదవా? లేదా! చూడుము నిన్నిం జేసెదనో" యనిపలికి తనచేతి కరవాలము జళిపించెను. బండివాఁడు వానికి భయపడియే కాఁబోలు మాఱుమాటలాడక, బండి నటువిడిచి వాఁడొకఁడేని పారిపోయెను. బండివాఁడెటో పారిపోవుటచూచి పాపమా సేవకుఁడు నిస్సహాయుఁడయ్యు లేని ధైర్యము తెచ్చుకొని 'ఓరీ దొంగనా! కత్తి తే, పిరికిపందలని నొక్కసారిగాఁ జంపెదను, ఓరీ పాపన్న, తుపాకి గాల్చు, అని పెద్దకేకలు వేయసాగెను. కాని, బండిలో నెవరుపోవుచున్నారో బండిలో నెవరుగూర్చున్నారో బాగుగ నెఱిఁగిన యాదొంగలు ఎంతమాత్రము భయపడిపారిపోలేదు. అంత బండిలోనుండి కనకమ్మ సేవకునితో 'బాపిఁ గిముగాఁ బోనిమ్ము. అదిగో గ్రామసమీపమునకు వచ్చినాము.' అని హెచ్చరించెను. సేవకుఁడింక నేట్టియాజ్ఞయు నిర్వర్తించకమునుపే దొంగలు బండి ముట్టుముట్టి "బండిలోని వారు దిగుఁడు లేకున్న యిదిగో నీకత్తితో నొక్కసారిగ మిమ్ములఁ జంపివైచెద"మని బెదరించుచు బండిలోనుండి వారిని బయటికి నూడలాగిరి. మఱియిద్దరు దొంగలు సేవకుని నోటిలో గుడ్డలు గ్రుక్కి వాని మూగ వానిఁగఁజేసిరి. పాపము! ఇది యంతయు నెఱిఁగియే కాఁబోలు బండివాఁడు తొలుదొల్తనే జాగ్రత్తపడి దొంగలబారినుండి తప్పించుకొని పారిపోయెను.

తొలుదొల్త దొంగల గర్జారవమువిని తల్లి యొడిలో భయకంపితయై పడియున్న బాలిక యిప్పుడు వారికఠిన బాహువుల సంస్పర్శనమున నచేతనయై క్రిందపడిపోయెను. అంతఁగనకమ్మ లేచి ధైర్యము తెచ్చికొని "అయ్యలారా! మా ప్రాణములకు హానిచేయకుఁడు. కావలసినేని మావద్దనున్న బంగారమంతయు నిచ్చివైచెదము. మమ్ము రక్షింపుఁడు." అని దీనముగా వేడుకొనసాగెను. అంత నాదొంగల నాయకుఁడు ముందుకువచ్చి "ధనముకొఱకు మేము రాలేదు. మాకుఁ గావలసినది గ్రక్కొని పోవుదుము. మాకాటంకము గల్గించిన వారి ప్రాణముల దప్పక తీసివేసెదము" అని పలుకుచు మూర్ఛాగతయై నేలఁబడియున్న యాబాలికను నెత్తికొనిపోవ నొకని కాజ్ఞాపించెను. తనయజమానుని యాజ్ఞయైనతక్షణ మొక మోటుమనుష్యుఁడు వచ్చి యామెను సునాయాసముగాఁ జేతులలో నెత్తుకొని ప్రక్క మార్గమున బరుగెత్తి పోసాగెను.

ఆహా! యేమి యాశ్చర్యము! నీవు దొంగలేనా? దొంగలయిన నొకని నగ్నమున బట్టికొనిపోవకుండుటకుఁ గారణమేమి? ఆబాలిక మెడనిండ నలంకారము లుండుటచే దూరముగా గొనిపోయి యానగల నపహరింపదలఁచిరా? అటులేల గావించవలెను? ఆబాలిక తల్లి తనవద్దనున్న సర్వస్వము గైకొనుఁడు. మాకు హానిమాత్రము సేయకుఁడు. అని మొట్టమొదటనే వేడుకొనినదే! వారిదగ్గిర నెన్ని నగలుండినను హింసముట్టలేదు. కారణమేమి? నీవు దొంగలేనా?

18వ ప్రకరణము

దొంగలా బాలికనెత్తుకొని పోవుచున్నప్పుడు పాపమా స్త్రీ చేయునదిలేక నెత్తినోరుకొట్టుకొని పెద్దపెట్టున వాపోవఁదొడఁగెను. అయ్యో! నారోదనము వినువారెవ్వరు. నాభర్త మరణించినదాఁది సర్వము నీకుమార్తెయేయని తలఁచుకొనుచు జీవయాత్రచేయుచున్న నాకింకేమిగతి? నేనీప్రపంచకములో నింకెవరిఁగూర్చి జీవింపవలెను? అని యామె యిట్లేడ్చి యేడ్చి తాఁజేసిన యకాలప్రయాణమునకుఁ బరితపించుచుఁ బుదకచ్చోట నచేతనయై పడిపోయెను.

ఇంతలో నాప్రక్కనున్న పొదల మాటుననుండి యొక యౌవనపురుషుఁడశ్వారూఢుఁడయి శీఘ్రగమనము నచ్చటికేతెంచెను. పరుగెత్తి పరుగెత్తి వచ్చుటచే గుఱ్ఱము శరీరమునిండఁ జెమ్మటలు క్రమ్మియుండెను. దాని నోటివెంబడి నురగలు కారుచుండెను. దానిపయి స్వారిచేసి వచ్చిన పురుషుఁడు నయినను తనదీర్ఘోచ్ఛ్వాసములవలన నలసినట్లు పొడగట్టుచుండెను. ఆతఁడు ధరించిన వస్త్రములు వాని సహజకోమల శరీరమునకంటుకొని పోయియుండెను. అప్పుడే యుదయించిన కృష్ణపక్షసప్తమీ చంద్రుఁడా వర్షమువెలసి మేఘములించుక తొలఁగుటచేఁ, దన యల్పకాంతులలో నీదృశ్యముఁగనిపించుచుండెను. మేఘావరణమును నించుకదొలఁగిన కతమున నక్షత్రములును దమ యల్పకాంతులతోఁ బ్రకాశింప మొదలిడి యిదిపల్లము; ఇదిమిట్ట; యను నవిస్పష్టముగ గోచరమగునట్లు చేయసాగెను. ఇంతవఱకును దమ సంచారములు మాని యెక్కడనో దాఁగుకొనిన రాత్రించరములగు పక్షులును క్షుద్రజంతువులునన్నియు వారలఁదమనిమకార్యములఁ ప్రవృత్తములగుచుండెను.

మన యౌవనపురుషుఁడత్యంత సంభ్రమచిత్తముతో బండిని సమీపించి, యందుదాఁజూడ వాంఛించిన వ్యక్తిగానరాకుండుటచేఁ గాఁబోలు వికలచిత్తుఁడయి నలుప్రక్కలు వెదకి యొక మూల నచేతనయయి పడియున్న స్త్రీదగ్గరకుఁబోయి యామెకుఁ దెలివితెప్పించి పలుమారు బాలికఁగూర్చి ప్రశ్నించి ప్రత్యుత్తర

ముగానకి యింకనాలసించిన కార్యనాశనమగునని తలఁచి యా వెన్నెలలో మఱల నశ్వారూఢుఁడయి యొక త్రోవఁబట్టి పోవఁ దొడఁగెను. ఇటులెంతదూరము పోయినను వానికి దొంగల జాడ కానరాలేదు. కనుక నతఁడచ్చట నించుకనిలిచి, దొంగ లేమార్గ మునఁ బోయిరోయని పరీక్షించుచుండ వానికాదిక్కుననే యెవరో మాటలాడుచున్న సవ్వడివినవచ్చెను. తక్షణమే యతఁడు దొంగ లామార్గముననే బాలికను గొనిపోవుచున్నారని తలఁచి తన య శ్వము నావైపు పరుగెత్తించెను. ఇట్లతఁడు గొంతదూరము పోవు నరికి వానికిఁ గొందఱు దొంగలొక బాలికను భుజములపై వేసి కొని మోసికొనిపోవుట గోచరించెను. దొంగలును గుఱ్ఱపుడె క్కల ధ్వనిబట్టి యెవ్వరో తమ్మువెన్నాడుచున్నారని తలఁచి మ ఱింత శీఘ్రగమనమున బరువెత్తసాగిరి. కాని గుఱ్ఱపు నడకకంటె వారు ముందుగ నడువఁగలరా? కొలఁది నిమిషములలోనే యా యాశ్వికుఁడు వారిని గలిసికొనెను. అంతట దొంగల నాయకుఁడు తనవారివైపుజూచి "ఓరి, కిట్టిగా! ఓరి ఎల్లిగా! మీరు మాత్రము నిలువక యాబాలికనెత్తుకొని పారిపోవుఁడు. నేనును దక్కిన వా రును వీనికిఁదగిన బుద్ధిచెప్పి, వచ్చెదమని పలికి చేతఁగరవాల మూని తనసహచరులతో నీయాశ్వికున కెదురుగ నిలువఁబడెను. అంత నీ నూతన పురుషుఁడు వారిని సమీపించి "ఓరి నీచులారా! ఎక్కడికీ బాలికను గొనిపోయెదరు? ప్రాణములపయి నాశయున్న నా బాలికను నిచ్చోట దిగవిడచి చనుఁడు. లేకున్న నిపుడే మి మ్ముల నందఱనొక్క సారిగా నీకరవాలమున కెరగాఁగావించెదను" అని పల్కెను. అంత నాదొంగల నాయకుఁడు "ఓరి, నీవెవఁడవు రా! ఇంత నిర్భయముగా మాతోఁ బోరాడ వచ్చితివి? ముందు నీప్రాణముల రక్షించుకో, తరువాత మాప్రాణముల నపహరించె దవు." అని క్రోధోద్దీపితుఁడయి తనచేతనున్న ఖడ్గమును గిరగిరఁ ద్రిప్పుచు నెదురుగావచ్చెను. అంతట నీనూతన పురుషుఁడును నశ్వ ముపయినుండి దిగి తన కరవాలము నతిచతురతతోఁ ద్రిప్పుచు వారికత్తి దెబ్బలను దప్పించుకొనుచు స్వల్పకాలములోనే వారిసం

దళిని చెల్లాచెదరగునట్లొనర్చెను. ఒకరిద్దరు ప్రాణావశిష్టులయి నేల మీఁదఁబడిపోయిరి. అదిచూచి తక్కిన వారందఱొక్కమ్మడిగా వానిపయిఁబడి బహుకష్టముపెట్టఁ దొడఁగిరి. పాపమా! యాయౌవన పురుషుఁడు కడుంగడునలసి యిఁకఁజేయి యాడక, నిశ్చేష్టుఁడయ్యెను. దొంగల నాయకుఁడదిచూచి, తగిన సమయమదియని యెంచి వానిఁజంపవలెనని తన నిశితకరవాలము మీఁదికెత్తెను. ఆహా! దైవమాయ యెంతటిది? ఇంతలో నెవ్వఁడో యొకపురుషుఁడు ఆకస్మికముగ నాయర్ధరాత్రిమందు జరుగుచున్న యుద్ధములోనికిఁ బ్రత్యక్షమయి, యాదొంగల నాయకుని హస్తమునట్లే ఖండించివైచెను. తోడనే యతఁడు భూమిమీఁదఁబడి విలవిలఁ దన్నుకొనసాగెను. అట్టి యాపత్కాలమునకు సరిగావచ్చి తన ప్రాణము రక్షించి దొంగల నాయకుని నేలఁబడఁగొట్టిన వాఁడెవ్వఁడాయని మనయాశ్వికుఁడు ఆశ్చర్యమగ్నుఁడయ్యెను. పిదప నతఁడు మఱింత ధైర్యోత్సాహములుగలిగి, మిగిలిన వారినందఱిని నూతన పురుషుని సహాయమునఁ ద్వరలోనే జయించెను. దొంగలు వీరి బాహ్వకోర్వలేక బ్రదికియున్న బలుసుకూరదిని మనవచ్చునని తలఁచి తమ కాళ్ళకు బుద్ధిచెప్పసాగిరి.

వారట్లు పలాయన మొనర్చిన మననూతన పురుషులిరువురు మఱల నాబాలికకయి వెదుకసాగిరి. కాని వారికామె యెందును కానరాలేదు. అంతవారు తామువడిన కష్టమంతయు వ్యర్థమయినదని దుఃఖపరవశులగుచు నలుప్రక్కల దృష్టిసారించు సరికొకచోటవారికిఁ గొందఱు మనుష్యులొక మనుష్యుని మోసికొని పోవుచున్నట్లు గన్పించెను. తక్షణమే యీ వీరులిరువురును నావంకకు శరవేగముగఁ బరుగెత్తి వారిమార్గమునరికట్టి యుద్ధముచేయఁ దొడఁగిరి. కాని పాపము ఈ వీరులిరువురే ముష్కరులగు పెక్కురు తస్కరులతో యుద్ధము చేయవలసి వచ్చెను. ఇట్లు వారొక గంట వఱకు ఆ తస్కరులతోఁ దమ యవక్రపరాక్రమము వెల్లడియగునట్లు పోరాడిరి. కాని మొదటి వీరుఁడు చాలాయలసియుండుట గనిపెట్టి యొక దొంగవానిపై నాకస్మికముగఁ దన నిశితకరవాలమును విస

రెను. వీరుఁడా వేటు నతిచతురతతోఁ దప్పించుకొనినను నది, వానిఁగాలికి దగిలియొక పెద్దగాయమొనర్చెను. తోడనే యతఁడవశుఁడయి నేలఁగూర్చుండఁబడెను. దొంగలీకృత్యమునుజూచి ద్విగుణీకృతోత్సాహముతో రెండవ వానిపై నొక్కుమ్మడిగలిసి యుద్ధమొనర్పసాగిరి. స్థిరచిత్తుఁడగు నావీరుఁడు అధైర్యపడక, తన చేతికరవాలమత్యంత నైపుణ్యముతోఁ గ్రిందనక, మీఁదనక ముందనక, వెనుకనక త్రిప్పుచు వేటుకొకని చొప్పునఁ బెక్కురనుక్కడించెను. ఆసమయమున నొండొరుల కత్తులు తాకుట వలనఁగల్గిన కంగు కంగుమను శబ్దములును, వీరుల తర్జన భర్జన గర్జనములును, నాప్రదేశము నందంతటనునిండి ప్రతిధ్వనింప సాగెను. వెన్నెల కాంతులలో నొండొరుల నిశిత కరవాలములు తళతళ మెఱయుచు భయము గల్గించుచుండెను. ఇంతకుఁ బూర్వము నిశ్శబ్దమయి, నిర్జనమయియున్న ప్రదేశమిప్పుడు తెగిపడిన దొంగల కాలుసేతులతోడను, ముక్కుసెక్కుల తోడను, జండభయావహమయి యుండెను. అంతదొంగలు విగతధైర్యులయి యాబాలిక నచ్చోటవిడిచి పలాయన మొనర్చిరి.

ఇప్పటి కాబాలిక శమించుక తొలఁగినది. ఆమె యచ్చోట వేటకాని వలనుండి పిడివడిన హరిణివలె, దొంగలనుండి విడివడి భీతహృదయయి నిలువబడియుండెను. అంత నీవీరుఁడామె దగ్గరకువెళ్ళి యామెకుధైర్యముఁజెప్పి, యామెను దోడుకొని మన మొదటివీరుఁడు పడియున్న చోటునకువచ్చెను. వచ్చుసరికా తఁడు మూర్ఛాక్రాంతుఁడయి పడియుండెను. అంత నీతఁడు వాని కెంతేని ప్రయత్నమునఁ దెలివితెప్పించి, దొంగలు పలాయితులగుటయు, బాలిక విడివడుటయుఁజెప్పి వానికాసుందరిని జూపెను. అంతనాతఁడత్యంత సంతోషాక్రాంతచిత్తుఁడయి, యామె, వైపు తనయాశాపూర్వక దృష్టులుపఱపెను. అనంతర మీతఁడు ఆనూతనాగత పురుషునికి నమస్కారమొనరించి, 'అయ్యా తామెవరో, నన్ను రక్షించుటకు వచ్చిన దేవుఁడవని దలఁచెదను. తాముచేసిన యీ యుపకారమునకేమి ప్రత్యుపకారము సేయు

దును? దానికిఁ బ్రతిగా నాయీనమస్కారము గ్రహించి నన్నుఁ గృతార్థునిఁజేయుఁడు. తామెవరో తమ యుదంతమేదియో కర్ణరసాయనముగాఁజెప్పి నన్నానందింపఁజేయఁ గోరుచున్నాను" అని పలికెను. అంతనతఁడు మందహాసాలంకృత వదనుఁడై "మిత్రుఁడా, నేనెవ్వఁడనైన నేమి? నీకు దూరస్థుఁడను కాను. నేను నీవంతగాఁ బొగడఁదగిన ఘనకార్యమేమియు జేయలేదు. నేను జేసిన సహాయము సమయోచితమగుట నంతగాఁ బ్రశంసించుచున్నావు. కాని నేనంతటి స్తోత్రమున కర్హుఁడనుగాను. ప్రస్తుతము నాచరిత్ర నేను జెప్పనందుకు అన్యథాతలఁపకు" మనిపలికెను.

అంత మొదటి వీరుఁడు "అయ్యా యిప్పుడు నాకున్న సిరియొకిప్పుడయినఁ దమ చరిత్ర వెలుపుఁడు నేను నా యావజ్జీవము తమకుఁ గృతజ్ఞుఁడను. గాయ మతిగాఢముగాఁ దగులుటచే బాధ యధికముగా నున్నది. నాయందాదయయుంచి యీనవశిరీష కోమల హృదయునగు నీబాలికను నామె తల్లిపద్దఁ జేర్చి యాపుణ్యముఁగూడ గట్టుకొనుఁడు. పాపమామె యెన్నఁడునిట్టి కష్టములు పడియెఱుఁగదు. ఆమెయవస్థఁజూచిన నాగాయముకంటె నామెను గురించి దుఃఖము ఎక్కువగా నున్నది."

రెండవ వీరుఁడు అయ్యా, అటులనే గావించెదను ఇది యొకకష్టమా, నీవెంతమాత్రము భయపడకుము. ఇప్పుడు నీ బాలికను గొనిపోయి యామె తల్లియొద్ద దిగవిడిచెదను" అనిపలికి యాతని యొద్ద సెలవుగయికొని వానిని వీడ్కొని బాలికతో "అమ్మాయి! ఇటురమ్ము నీవెంతమాత్రము దుఃఖింపకుము. ఇప్పుడే నిన్ను నీతల్లి యొద్ద విడిచెదను." అనియామెను గొనిపోవఁదొడఁగెను. అంత నాబాలిక యాశాపూర్ణములగు తన వాలుగన్నులా మొదటి వీరుని పయివాల్చి తనకాతఁడొనర్చిన యుపకారమునకుఁ గృతజ్ఞతా సూచకవందనములు కనుసన్నలనె యొనర్చి ప్రేమపూర్వక దృష్టి మాటిమాటికి తనపయివైచి, యాతని బద్ధునొనర్చుచు రెండవ వీరుననుసరించి పోయెను.

తరువాత నావీరుఁడా బాలికను వెంటబెట్టుకొనిపోయి యించుక దూరమునఁ గుమార్తెకయి వగచుచు దుఃఖపరవశయయి పడియున్న తల్లికొప్పగించెను. అంతఁదల్లి గూఁతులిరువురొండొరులఁ గౌఁగలించుకొని, సంభవించినవిపత్తునకుఁ గొంతశోకపడిదుఃఖించి ప్రాణాపాయముగలుగకుండుటకు మిగుల సంతసించుచు దైవమునెంతేని స్తోత్రించిరి. తదనంతరము తల్లి యానూతన పురుషుని వైపుఁజూచి, "నాయనా! నీవెవ్వఁడవు. నీవు మాకుఁ బ్రాణదానమొసంగితివి. నీపరోపకార ధురీణత నెంతని కొనియాడఁగలము? నాప్రార్థన మాలించి మావెనుకవచ్చి మాచేయు సత్కారముల గ్రహింపుఁడు" అని పలికెను. అంత నానూతనపురుషుఁడు "అమ్మా! నీవంతగా నన్ను పొగడ నవసరము లేదు. మీకు సహాయము చేసినది యా మొదటిపురుషుఁడు. నేఁజేసినది స్వల్పము. మనుష్యమాత్రుఁడట్టి ఘనకార్యములను జేయలేఁడు. ఇదియంతయు దైవకృత్యమేయని యెంచుఁడు. కాలప్రవాహ మధ్యమున మనుష్యుఁడు ప్రాణస్వరూపుఁడు. ప్రస్తుతము నాకుఁగొన్ని తొందర పనులుండుటచే నీవు చేయనున్న సత్కారమును గ్రహింపలేకునికి వేరుగఁదలంపకుము. ఇప్పుడు చాల రాత్రియయినది. కనుక మీరలు ప్రయాణము సాగించి యీసమీప గ్రామమున కేగి, తెల్లవారిన వెనుక మీరు పోవుచున్న గ్రామమునకుఁ బొండు" అని పలికి, యొకచోట దొంగలచే దెబ్బలుతిని మూల్గుచున్న నొకరుని లేపి, ధైర్యము చెప్పి, మిగిలిన బండికి నెద్దులఁబూన్పించి, వారినందుఁ గూర్చుండఁబెట్టి భద్రముగాఁ బోవలసినదని యాజ్ఞాపించి, వారివద్ద సెలవు గయికొని తానా చీఁకటిలో నదృశ్యుఁడయి యెందేనిపోయెను.

19వ పరిచ్ఛేదము

ఒకనాఁటి ప్రొద్దుట వెంకటప్పయ్యా మున్నగు దుష్టులందఱొకచోటఁజేరి, ధనలక్ష్మిని నెటులయిన బలాత్కారముగా నపహరించి యెత్తికొనిపోవలెనని నిశ్చయించిరి. మొట్టమొదట వారు కనకమ్మ వద్దకేగి యామెనెట్లయిన నీ వివాహవిషయమున నొప్పింపఁదలఁచిరి. కాని యదినిష్ప్రయోజనమని యెఱిఁగినవారగుట నిట్లాచరించుటకుఁ దలపడిరి. అందుకయి వారెన్నియో యుపాయము లాలోచింపసాగిరి.

వెంకటరాజు కాలగతినొందిన వెనుక కనకమ్మ తన వ్యవహారములందు, ధార్మికపురమునకు సమీపమున నున్న తన మేనమామయగు గోపాలరావుయొక్క సలహాగైకొను చుండెడిది. అందుచే నతఁడు తనకు వీలయినపుడెల్ల నింటికివచ్చుచు సలహానిచ్చుచు పోవుచుండెడివాఁడు. అతనికిఁగూడ ధనలక్ష్మిని గామరాజునకిచ్చి పెండ్లిచేయుట ఇష్టములేదు. తమవారిలో నెవ్వనికైన నామెనిచ్చి వారిద్వారా ధనము సంపాదింప నుద్దేశము పడుచుండెడివాఁడు. వారిందఱికిని ఇదివర కేధనసంపన్నుఁడైన కామరాజునకు ధనలక్ష్మి యాస్తి పోవుట సహింపకుండెను. వారు ధనలక్ష్మి యాస్తి కామరాజునకుఁ దక్కునని నీచాభిప్రాయమునే తీసికొనిరిగాని; మనస్సాదరించి ఒకరినొకరు పెండ్లాడఁదలఁచిరని యూహ వారితలలకెక్కలేదు. ధనలక్ష్మిని గామరాజు పెండ్లాడినచో నామెయాస్తియుఁ బుచ్చుకొని తనకంటె గొప్పవాఁడగునని గోపాలరావు తలఁచెను. కనుక నీవివాహము విఘ్నమొనర్చుట ధర్మమని తన యావచ్ఛక్తియు నుపయోగింప నతఁడు తలఁచెను. ఆహా! లోకములో స్వార్థపరులయిన వారిచేష్టితము లెంతటి ఘోరములు! అట్టివారికి యుక్తాయుక్తజ్ఞాన మాకాశకుసుమము కాఁబోలు. అహా ఆయార్యులు యొకానొక విషసదృశమని చెప్పిన నేమింత? ఇది తలకెక్కనవాఁడు త్వరలోనే జ్ఞానశూన్యుఁడగును. కనుకనే గోపాలరావీవివాహమున విఘ్నమొనరించి వెంకటప్పయ్య మున్నగు వారితోఁ గలిసి కుట్రలు చేయసాగెను. అనంతరము వారు స్వలాభతత్పరులయి, దుర్మార్గ్యానసులయి యొకయుపాయ మాలోచిం

చిరి. అది యేదియన? "కనకమ్మ మేనమామ గోపాలరావునకుఁ ప్రాణముమీఁదికి వచ్చినదనియుఁ దక్షణము బయలుదేరివచ్చినఁ జూడగలుదురనియు, నొకవార్త పంపుదము. ఆమెతో ధనలక్ష్మియు బయలుదేరి వచ్చును. అట్లువచ్చినపుడు మార్గమునందే రాత్రియగు నట్లొనరించి బలాత్కారముగా ధనలక్ష్మిని నెత్తుకొని, పోవుదము. అప్పుడు మన యుద్దేశము నెఱవేరును." ఇట్లాదలు నిశ్చయించు కొని, సరిగాఁ రాత్రివచ్చువేళకు నగాఁ బయలుదేరు దినమున నొక దొంగకబురు కనకమ్మకంపించిరి. అట్లు పంపుటయేగాక, యామె బండికియి విశేషశ్రమ పడనక్కఱ లేకుండ నింటియెదుట సిద్ధముగ నొకబండి యుంచిరి. కనకమ్మ యావార్త విని పిడుగుపడిన విధమున నిశ్చేష్టయయి, యెట్టకేలకుఁ దెలివిఁజెంది దుఃఖపరవశయై విలపిం చుచు నారాత్రియే ప్రయాణమయి తన మేనమామను జూచుటకు బయలుదేర నిశ్చయించెను. ఆమె సేవకునిబంపి యద్దెకొకబండిని పిలుచుకొని రమ్మనిచెప్పఁగా వాఁడు బండికియి, పోవుచు వీధి విశేషముఁ దమవాకిట నెక్కటప్పయ్యమున్నగువారు నిల్పిన బండినే పిలుచుకొని కుదుర్చుకొని వచ్చెను. కనకమ్మ ఏడ్చుచు, ఏదోనాల్గు మెతుకులుతిని, వెంటనే యాబండిపై ధనలక్ష్మితో గలసి తన మేన మామను జూచుటకయి బయలుదేరి పోయెను. చదువరులారా, మార్గమున బండిని నడ్డగించి, ధనలక్ష్మినెత్తుకొనఁ బ్రయత్నించిన వారు నెక్కటప్పయ్యచే నేర్పాటుచేయఁబడిన వారని మీరు గ్ర హించియుండవచ్చును. ఇంక వారిని రక్షించిన వీరుఁడెవ్వరో మీకుఁ దెలియక పోవచ్చును. వారినిఁగూర్చి తెలిసికొన మీకు కుతూహ లము కావచ్చును.

పాఠకులారా! కనకమ్మ తన మేనమామ మృత్యుముఖమునఁ బడియున్నాఁడని విని ప్రయాణమయి, పోయిన సాయంకాలము కామరాజు యథాప్రకారముగాఁ గనకమ్మయింటికి వచ్చెను. వచ్చు సరికి వారి సేవకుఁడు కనకమ్మ తన మేనమామకుఁ బ్రాణము మీఁదికి వచ్చినదనివిని, ధనలక్ష్మితోఁ బ్రయాణమయిపోయిన సం గతిఁదెలిపెను. అంతనతఁడాశ్చర్యపడి తనలో "గోపాలమునకుఁ

ప్రాణము మీఁదికివచ్చినదా? అట్లుండిన ముందుగా వానిశరీర స్థితిగూర్చి యేమియుఁదెలియలేదే? ఇంత యాకస్మికముగా వాని కేమిజబ్బుచేసినది? ఉత్తరమే వచ్చియుండిన నాకుఁదెలియకుం డునా? ఇదియంతయు నాలోచింపఁగా నొక దొంగకబురువలెఁ దోఁచుచున్నది. ఇదివఱకే నేను ధనలక్ష్మి వలన వెంకటప్పయ్య మున్నగువారు తన్నునెల్లయిన వెంకటప్పయ్య కుమారునికిఁ బెండ్లి చేయింప నెన్నోపన్నాగములు పన్నుచున్నారని వింటిని. బహు శః ఇప్పుడు ఇదవారు పన్నిన పన్నాగమేయయి యుండును. నా మనస్సు మాటిమాటికి ననిష్టమునే సూచించుచున్నది. ఇప్పుడే పోయి వారినిశిక్షించి, నా ప్రేయసిని రక్షింపకున్న నాబ్రతు కెందుకు?'' అని నిశ్చయించుకొని, తత్క్షణమే యాశ్వారూఢుఁడయి యాయూరిత్రోవఁబట్టి పోవఁదొడఁగెను. ఈతఁడు వారిని సమీపిం చి నప్పటికి దొంగలు ధనలక్ష్మిని నపహరించుకొని పోవుటయుఁ, దరువాత నెల్లో వారినిఁగలసికొని వారితో యుద్ధమొనరించి ధన లక్ష్మిని విడిపించుటయు మీకుఁదెలిసియే యున్నది. ఇఁకనతఁడట్లు దొంగలతోఁ బోరాడుచు నలసటజెంది, గాయముఁదిని నప్పుడు వానికి సహాయముగా వచ్చిన రెండవ వీరుఁడెవ్వఁడాయని మీకు సందియము గలుగవచ్చును. కామరాజును తను నట్టి యాపత్కా- లమున రక్షించిన వానిచరిత్రముఁ దెలుపుమని ప్రార్థించెనుగాని, యేకారణముచేతనో యతఁడు వానితోఁ దనచరిత్రమిప్పుడు చెప్ప నందులకుఁ దన్నుమన్నింపుమని వేఁడుకొని, వానినుండి సెలవుఁ గయికొని యెందేనిపోయెను.

అట్టి యాపత్కాలమున వచ్చి తమ్ము రక్షించిన వాఁడెవఁ డో కనకమ్మకుఁ దెలియదు. కాని ధనలక్ష్మికి మాత్రముఁ దెలి యును. ఆమె యారాత్రి వెన్నెలలోఁ దన మనోహరుని ముఖ చంద్రమండలమును తనవిస్ఫారితనీలోత్పల లోచనలతోఁ జూచియుం డెను. ఆమె సుధామధురోక్తులఁ దనమనోహరుఁడగు కామరాజే తమ్ము ఆపదనుండి రక్షించెనని తెలిపెను. కాని కనకమ్మ యంతగా విశ్వసింపలేదు.

ఆమఱునాఁటికిఁ గనకమ్మయు ధనలక్ష్మియుఁ బెద్దాపురము గోపాలరావింటికిఁ జేరి, యతఁడు స్వస్థశరీరుఁడయి యుండుటఁజూచి యాశ్చర్యపడిరి. ఆమె వానితో జరిగిన సంగతి యంతయుఁ దెలిపెను. అందులకతఁడును నాశ్చర్యమభినయించి, కనకమ్మా, యెవరో దుర్మార్గులిట్టి వార్త పంపించియుందురు. దైవము మనపాలనున్నాఁడు, కాఁబట్టి మనకెట్టి హానియుఁ గలుగదు. పోనీ, నీవు వచ్చుట మంచిపని చేసితివి. నిన్నుఁజూచి చాలా దినములయినది. మాయింట యీనాల్గు దినములుండి యీసంవత్సరాది యామావాస్య దాటిన వెనుక వెళ్లుదువు. అని యోదార్చెను. కనకమ్మ ఆ మఱునాఁడే ప్రయాణమయి స్వగ్రామముఁ జేరనిశ్చయించెను. కాని గోపాలరావు నిర్బంధించి, తనయవ్యాజానురాగముఁ బ్రకటించెను. కనకమ్మయు మేనమామమాట త్రోసివేయఁజాలక యమావాస్యదాఁక దనుక నక్కడనే నిలుచుటకు నిశ్చయించుకొనెను. ధనలక్ష్మికి మాత్రమందొక దినమైనను నిలుచుట యుక్తముగాఁదోఁచలేదు. ఆమె తనమనోద్దేశము తల్లికిఁ బలుమాఱు చెప్పెనుగాని; యామె పెడచెవినిఁ బెట్టుటచే నూరకుండవలసి వచ్చెను.

అనంతర మొకనాఁడందఱు భోజనముజేసి కూర్చుండి యిష్టాగోష్ఠి ప్రసంగించుచుండ గోపాలరావు మెల్లన ధనలక్ష్మి వివాహప్రసంగముఁ దెచ్చెను. అందులకుఁ గనకమ్మ యీవిషయమున విచారింపఁబనిలేదనియుఁ, గామరాజున కిచ్చుటకే యామె నిచ్చి పెండ్లిచేయ నిశ్చయించినామనియుఁ దెలిపెను. ఆమాటలు వినిన తక్షణమే గోపాలరావు తనయసంగీకారమును సూచించునట్లు ముఖవికారములు కనఁబఱచెను. దానిఁగనుఁగొని గనకమ్మ వాని యసంతృప్తికిఁ గారణమేమని యడిగెను. అంతనతఁడు ధనలక్ష్మిని గామరాజునకిచ్చి వివాహముసేయ నిష్టములేనివాఁడగుట చేతను, వెంకటప్పయ్య తన కుమారునికి ధనలక్ష్మినిచ్చి పెండ్లిచేయింపవలెనని కోరుటచేతను, గామరాజుపయి లేనిపోనివి గల్పించి వాఁడు క్రూరుఁడు, అవివేకి, దుర్గుణుఁడు ననిమున్నగునవి యామె మనస్సునకెక్కునట్లు చెప్పసాగెను. ఆమాట వినినతోడనే కనకమ్మ

మనస్సుచాలా యాందోళన పడఁజొచ్చెను. అయిన నామె యీ విషయమును లెక్కసేయక, కామరాజునకే ధనలక్ష్మినియ్య దృఢసంకల్పయగుటచే నతఁడు యితల కామరాజు సద్గుణములన్నిటిని దుర్గుణములుగాను, వాని సద్బుద్ధులు దుర్బుద్ధులుగాను, వాని వివేక సౌశీల్యములు యవివేక దుశ్శీలములుగాను, నామెకడ వర్ణించి యామెకు వానిపయిన నవహాస్యముగల్పించి యెట్లయిననీసంబాధము విడగొట్టవలెనని ప్రయత్నించెను. ఆహా, లోకమున నసూయాపరుల చేష్టితము లెంతటి దుర్మార్గములు! వారు తాము చేయఁబోవు కార్యముల యుక్తాయుక్త వివేకముండదు. ఒకఁడు చెడిన మొదలఁ దమకైశ్వర్యములు వచ్చినట్లుప్పొంగుదురు. ఇట్టి దుర్మార్గులగల యన్నినాళ్లు మనభారతవర్ష మెట్లుచ్చస్థితినందగలదు?

నిత్యముఁ దదేకదీక్షగాఁ జెవినిల్లుగట్టుకొని చెప్పుచున్న వాక్యము లెవ్వరికయినఁ గొంతమనోవికారము గల్గించునుగదా! అందున స్త్రీ హృదయము సులభవికారము పొందుట యేమి విచిత్రము? అప్పుడామె మనస్సు వాని దుర్బోధనలకించుక వశమయి తీవ్రమారుతహతిచేఁ గంపించులతవలెఁ గంపింపఁదొడఁగెను. ఆ వాయుప్రచండవేగమే వఱుపునకు చూపిని సమిత మొనర్చునో?

దుస్స్వభావుఁడును బహిశ్శత్రుజ్ఞానియునగు నాదుష్టుఁడు ఇప్పుడు కనకమ్మ మనస్సు సందేహమారుతముచేఁ గంపించుట తెలిసికొనెను. తాను వేసిన విషబీజమామె హృదయక్షేత్రమున నించుక యంకురించనారంభించెను. ఇఁక నతఁడపరిమిత సంతుష్ట హృదయుఁడయి, దానికనుకూలముగ దోహదముచేయ నిశ్చయించి, వెంటనే నామెను సమీపించి "అమ్మా! కనకా, నీప్రవర్తన వెఱ్ఱిదానవు కామరాజు, కామరాజు అనియే పలవరించెదవు. వాఁడు పట్టిమూర్ఖుఁడు అదియునుండక వేంకటరాజునీకేమో మహోపకారమొనర్చెనని తలఁచుచున్నావు. అది భ్రమ. ఆహా! వాఁడెంతటి మహోపకారి! నేను చెప్పఁగూడదు. నీ భూములనుండి యెంత ధనము గైకొనుచున్నాఁడో యెఱుఁగుదువా? పాపము ఆఁడుదానవు నీకేమి తెలియును? వలయునేని నీకుఁదగిన నిదర్శనముచూపెదను.

ధనలక్ష్మినని దనకుమారునికిఁ బెండ్లిగావించి నీసొత్తంతయుఁ జిక్కించుకొనఁదలఁచినాఁడు. పాపము! వాఁడు బ్రదికియుండిన నీపని యీపాటికి బాగుపడియుండును. కాని తానొకటితలఁచిన దైవ మొకటి తలఁచెను. ఇంకనయిన నామాటలాలించి, యీసంబంధము తప్పించి, వేఱొకనికిచ్చి ధనలక్ష్మికిఁ బెండ్లిసేయుము. నిజముగా నీవు కామరాజుకే ధనలక్ష్మినిచ్చి పెండ్లిగావించిన నల్పకాలములోనే నీపని చక్కబడును. ఆదుర్మార్గుఁడగు కామరాజు నీకాస్తిదక్కనిచ్చునా? నిజముగా వాఁడాతండ్రి కుమారుఁడే చెప్పవలసినదంతయుఁ జెప్పితిని. ఇఁకను నీయిష్టము" అనిపలికెను.

ఈప్రసంగములవలనఁ గనకమ్మ కామరాజునకు ధనలక్ష్మినిచ్చి వివాహము సేయు ప్రయత్నమునఁ గొంతయాటంకముఁ గల్పించి, లేనిపోనివి కామరాజుమీఁదఁ జెప్పి, గోపాలరావు ఆమెయు నాఁడే తాఁజేసిన కృత్రిమోపాయము కొంతపని చేసినట్లు వెంకటప్పయ్యకుత్తరము వ్రాసెను. వెంకటప్పయ్య యుత్తరమునుజూచి యత్యంత సంతోషమునుబొంది, తత్క్షణమే తక్కిన కార్యముగూడఁ బూర్తి చేయనుద్దేశముతోఁ దన సహచరులతోఁ గలసి గోపాలరావు యింటికి బయలుదేరి వచ్చెను. అప్పుడును గోపాలరావింటికిఁ బోయి యొకటి రెండు దినములుండి, కనకమ్మతో మాటలాడి ధనలక్ష్మినిఁ దన కుమారునకిచ్చునట్లు నిశ్చయపఱుపఁదొడఁగెను. సులభముగా మాఱుపోఁదగు హృదయములుగల కనకమ్మ హృదయమున గోపాలరావు వేసిన విషబీజ మిదివఱకే మొలకెత్తినది వ్రాసియుంటిమికదా: అప్పుడు వెంకటప్పయ్య స్వయముగా బోధించియు, నామె సన్నిహిత బాంధవులచేఁ జెప్పించియు గోపాలరావు వలెనే తానును గామరాజు సద్గుణాదుల దుర్గుణాదులుగాను, సాహసౌదార్య విద్యా వివేకములు తద్వ్యతిరిక్తములుగాను వర్ణించి చెప్పఁదొడఁగెను. అందుచేత నిపుడు కనకమ్మ సంపూర్ణముగ వారివశమయి వారిహస్తగతమగు కీలుబొమ్మయయ్యెను. కాని యామె యేమి చేయఁగలదు? ధనలక్ష్మి మనస్సునకు కనిష్ఠుఁడయిన వెంకటప్పయ్య కుమారున కామెనిచ్చి యెట్లు పెండ్లి చేయగలదు? ధనలక్ష్మి హృ

దయ నిశ్చితము సుదృఢమయినది. నిష్కల్మషప్రేమఁగలది. ఆమె మనోవాక్కాయకర్మలఁ గామరాజునే హృదయేశ్వరునిగా భావించుకొనెను. కామరాజునకుఁదప్ప నామెమనస్సు వేఱొకనికీయఁబడదు. వానిరూపమామె హృదయాంతరాళయమున సుచిత్రితమైయున్నది. ఆమె మనోవాక్కాయకర్మల వానిని బెండ్లాడనినాఁడు పరలోకవాసమే యుక్తముగఁ దలఁచెను. ఒకని వరించిన వేఱొకనికీయఁబడుట దూష్యమని యామె మనస్సున నూహించెను. ఆమె భారతాది సకల పురాణేతిహాసములు చదివిన విద్యావతిగాని, మూఢురాలుగాదు. ఆమెప్రేమ నిష్కల్మషమయినది. ఆమె హృదయము పవిత్రమయినది. ఇవి యెఱుఁగు బంధువులామె యకల్మషప్రేమకేల యంతరాయముఁ గల్పించి, యామె జననము నేల పాలుచేయఁ దలఁచినారు? మూర్ఖుల చిత్తము లెవ్వాని కెఱుఁగఁబడును. వారికార్యములు వారి భావానుగుణములుగా యుండును. దైవవిధి నెఱుఁగుట వారికెట్లుసాధ్యమగును? నిజముగా వారిట్టికార్యములు దూష్యములని యెఱిఁగియున్న నేల యిట్టి క్రూర కృత్యము సేయఁ బాల్పడుదురు?

సులభ వివాహము పొందఁగల కనకమ్మ కోరిక మనోరథములకు సంపూర్ణనాశమయినది. కాని యామెకుఁ బవిత్ర హృదయముగల కుమార్తె కెట్టివిషయము బోధించుటకో తెలిసినది కాదు. అయిన నామె తన శక్త్యనుసారము బోధించి చూచెను; గాని ప్రయోజనము లేకుండెను. అనంతరము వెంకటప్పయ్య మున్నగువారు, ఆమె మంచి మాటలతో నంగీకరింపకుండుటచే నింక బలాత్కారమే యుచితమని తలఁచిరి. బలవంతముగా నామెను గొనిపోయి వెంకటప్పయ్య కుమారునికి గట్టిపెట్టిన నింక చేయునది లేక యామె యంగీకరించునని యూహించిరి. తామునిశ్చయించిన సంగతి వారు కనకమ్మకుఁ దెలిపి యట్లొనర్ప ననుజ్ఞ యిమ్మని యామెను నిర్బంధించి వేఁడుకొనిరి. అందులకుఁ గనకమ్మ తానింకను ధనలక్ష్మికి బోధించి మనస్సు త్రిప్పెదనని, వాగ్దానము గావించి తత్కార్య ప్రవృత్తయయ్యు, స్వగృహమునకుఁబోవ తొందరపడుటచే నెట్టకేలకు వారియ్యకొని యామెను ధార్మికపురమునకుఁ బంపివైచిరి.

20వ ప్రకరణము

పాఠకులారా, ఆనాఁడు ధనలక్ష్మిని దొంగల బారినుండి తప్పింపఁబోవునపుడు కామరాజునకొక యపాయకరమైన గాయము తగిలియుండెనని మీకుఁదెలియునుగదా? అదియొక పెద్ద గాయమగుటచే మానుట కష్టతరమయ్యెను. అతఁడాగాయము ననేక వైద్యులకుఁజూపెను, గాని వారదికుదురుట కష్టమనియు, విశాఖపట్నమునకుఁబోయి తగిన వైద్యులచేఁ జికిత్సచేయించిన మానవచ్చుననియుఁ జెప్పిరి. ఆతనిమనస్సిప్పుడు డోలాందోళితమయ్యెను. ఆతఁడిప్పుడు పోకుండెనా గాయము మఱింత యపాయకరమగును. పోయెనా దుర్మార్గులగు బంధువులు తన ప్రియురాలి పక్షమునవెట్టి కుతంత్రములుపన్ని యామెను నపహరించుకొని పోవుదురో. ఇట్టి యూహాప్రవాహములోఁబడి యతఁడు కొంత కాలము గొట్టుకొనిపోయెను. "శరీరమాద్యంఖలు ధర్మసాధనమ్మను నార్యోక్తిననుసరించి,తనశరీర స్వస్థత మొట్టమొదటజూచిన వెనుకఁ బ్రియురాలి విషయమయి యాలోచించుటయా, లేక, యకల్మషప్రేమతోఁ ద్రికరణశుద్ధిగాఁ దనతోడిదే లోకమనినస్త్రీ; ప్రేమించిన ప్రేమమూర్తిని ధనలక్ష్మిని రక్షించుటయా? యను ధర్మసంశయముల రెంటినడుమ నతఁడూగులాడసాగెను. ఆహా! ప్రేమస్వభావ మెంతటిది! ఎంతటి పవిత్రమయినది!

తుదకతఁడు తన శరీరమును ముందుగ రక్షించుకొని స్వాభావికశక్తి సంపాదించుకొనినగాని; దుర్మార్గులగు శత్రువుల శిక్షింపవలను పడదని నిశ్చయించి, తత్కార్యప్రవృత్తుఁడయి విశాఖపట్నమునకు బోవ ననుజ్ఞయిమ్మని ప్రియురాలికొక యుత్తరము వ్రాసి పంపెను. ప్రేమస్వరూపిణియుఁ, గుణాంతరంగయు, నగు ధనలక్ష్మి భర్తృప్రేషితమగు నీలేఖఁదిలకించి దుఃఖభాగినియగు దన మూలముననతనికి సంప్రాప్తించిన యాపదకుఁ బెల్లువగచి, శోకసంతప్త హృదయముతో నాతని దర్శించెను. ప్రియ జనదర్శనమున నూరటజెందిన మనస్సుగలవాఁడయి కామరాజు ధనలక్ష్మితో "ప్రేయసీ' మొన్న దొంగలతోఁ బోరాడునపుడు నాకుఁదగిలిన గాయము నీవు చూచితివిగదా? అది యెంతయు దుర్భరమై నన్ను

బాధించుచున్నది. ఇక్కడి వైద్యులకుఁ జూపిన, వారది తమచేతఁ గాదనియు విశాఖపట్నమునకుఁగాని మఱియేయొండు స్థలమునకుఁ గానిపోయి యాంగ్లేయవైద్యులచేఁ జికిత్సచేయించుకొనిన బాగు పడుననిచెప్పిరి. ఇఁక నేనిచ్చోటనిలిచి యాలస్యమొనర్పరాదు. ఆల స్య మొనర్చిన యెడల ప్రాణాపాయకరము గూడనగునని వాక్రుచ్చిరి. దయయుంచి నాకు సెలవొసంగుము. దైవానుగ్రహమువలనఁ ద్వరలోనే స్వస్థశరీరుఁడనయి, వచ్చి నిన్నుఁగలసికొనెదను. వారముపదిదినములు కనులుమూసికొని కాలక్షేప మొనర్పుము. పోవక తీరమిచే నిట్లుచెప్పుచున్నాను. వేఱుగాఁదలఁపవలదు." అని కరుణాస్వరముతో నామెచేయిపట్టుకొని పలికెను.

తొలుదొల్తనే, దుఃఖపరవశయగుటచే కళాహీనమగు నామె ముఖమండలము ఇప్పుడీ నాథుని ముఖబహిర్గతవాక్యపరంపర మఱింత కళావిహీనమయ్యెను. ఆమెకా భాషణములు హృదయ విదారణములయ్యెను. ఎట్టకేలకామె ప్రయత్నపూర్వకముగ దుఃఖకంఠమెత్తి "నాథా, యిట్టి యభాగ్యవతి (యనాథురాలి) కతమున మీకెట్టికష్టములు గలుగుచున్నవి. ఇంకను నీదుఃఖిని వలన నెట్టి యాపదలు రానున్నవో? కావున నీయదృష్టహీనురాలిని త్యజింపుఁడు. ఈసరికి నాకయి మీరుపడిన కష్టములకు నేను మీయెడ నెంతయుఁ గృతజ్ఞురాలను. స్వలాభ తత్పరురాలనయి, యస్వస్థ శరీరులగు తమ్ముఁబోవలదని చెప్పలేను గదా? నాదౌర్భాగ్య మిట్లున్నను సరిపడును. ఆలస్య మొనర్పక వేగము వెళ్లరండు. కాని మీ గాయము నివారించిన వెనుక నొక్కమాఱు నన్నుఁ దలచుకొనుఁడు. మనస్థితియు లేని మాతల్లి సమయము గాంచుచు మాయింటవారు రంజిల్లి యుపశయమునదని మీకెట్లు తెలియగలదు? ఇంతకంటె నేనేమి మీకుఁ జెప్పగలను" అనిపలికెను.

ధనలక్ష్మి కరుణారసపూరితములగు వాక్యశ్రవణమునఁ గామరాజు మనస్సు ద్రవీభూతమయ్యెను. అతనికాసమయమున నామెను విడిచిపోవుట బాగుగఁదోచలేదు. కాని యేమిచేయఁ గలఁడు? పోకున్నఁదన శరీరము దినదినము దుర్బలతకు వచ్చుచున్నది.

ఇట్టిగాయమునకుఁ జికిత్సయున్నందుగనే చేయవలెను, గాని యీ వల నది యసాధ్యమగును. ఇట్లు కొంత యాలోచించి యామెకు ధైర్యము గొల్పు నుద్దేశముతో "ప్రేయసీ, చింతిల్లకుము. నీవనినట్లు నాగాయము నివృత్తించిన తక్షణము బయలుదేరి వచ్చెదను. పో వకతీరమి పోవుచున్నానుగాని, నామనస్సెప్పుడు నీకడనే యుం డును. ధైర్యమువహించి యీనాల్గు దినములెట్లో గడుపుము. ఇంతవరకు మనయన్యోన్యా కల్మషప్రేమ మింతగాఁ బ్రోదిచేసిన పరమేశ్వరుఁ డిప్పుడీ విఘ్నము గల్గించి నిర్దయుఁడగునా? ప్రేయసీ, ధైర్యమువలంబింపుము." అని పలికెను.

అంత ధనలక్ష్మి నేత్రయుగళమునుండి యావిరళాశ్రు బిం దువులు పద్మదళములనుండి హిమాంబువుల ననుకరించుచు జార సాగెను. నిస్సహాయలగు నబల లింతకంటె నేమి చేయఁగలరు? ఆమె తన విరహమోహములు కదిలించి యేమో పలుక నుంకించెను, గాని దుఃఖాతిరేకమున నొక్క మాటయయిన వెలువడలేదు. ఆమె ప్రతిమ ప్రతిమవలె నిలువఁబడిపోయెను. పరిస్థితిజ్ఞానియగు గోపా లరాజామె మనోభావమును గుర్తెరిగి, "తన్వీ, నీవు చింతిలవలదు. తప్పక నా శరీరము స్వస్థతనొందిన తక్షణము బయలుదేరి వచ్చె దను. ఇంతలో నెట్టి యుపద్రవమును గలుగదు. కలుగునట్లు నీకను మానముగల్గిన నొక లేఖవ్రాసి పంపుము. తిలకించిన యొడల నేనే బయలుదేరి వచ్చెదను, లేకున్న ఇత్రోపలి కరాలా చరణమున కట్టె యుపాయమునైన యోజించెదను" అని ధైర్యము చెప్పి తాఁజూపు మారిపోయిన పలాంప మామకిచ్చి యామెవలన సెలవుగయికొని యారాత్రియే విశాఖపట్టణమునకు బయలుదేరిపోయెను. ధనలక్ష్మి ప్రేమపూరిత నయనయుగళి మామనోహర సుందరమూర్తి వయి బఱపుచు, ద్వారంలో నాతనికి స్వస్థతగూర్పఁ బరమేశ్వరునికి మ్రొ క్కులిడుచు విహ్వల హృదయముతో గృహోన్ముఖయయ్యెను.

ఇది యిట్లుండఁ గనకమ్మకుఁ బాము విషము తెలిఁగిన మే నమామ గోపాలరావును, దక్కఁగల బంధువులును నూరిపోసిన దుర్బుద్ధితలకెక్కి యంత్రగాని చేతిలోని కీలుబొమ్మవలె వారి

హస్తగతమయ్యెను. ఇన్నినాళ్లును దనకుమార్తెను గామరాజునకుఁ దక్కనితరునికియ్యనని దృఢనిశ్చితయయిన యామె యిప్పుడు వెంకటప్పయ్య కుమారునికి పద్మనాభమున కిచ్చివివాహము చేయఁదలఁచెను. ఇన్నినాళ్లును, గామరాజును జూడగోరుచు వాని క్షేమమపేక్షించునామె యిప్పుడు కామరాజునిన బరాఙ్ముఖయయి తదనిష్టాపేక్షయయ్యెను. ఔరా! స్త్రీలచిత్తములెంతటిచంచలములు. ఆమె మొట్టమొదట కామరాజీ సంగతి విని యేమనుకొనునో యని తలఁచెను గాని, యాతఁడు గాయము బాగుచేయించు కొనుటకు విశాఖపట్నమునకుఁబోయి యున్నాఁడని వినుట మిక్కిలి సంతసించి యెట్లయిన ధనలక్ష్మి మనస్సు త్రిప్పవలెనని యూహించెను. కామరాజు పయిన కారణ వైరమువహించియున్న బంధువులు సయితమిదియే మంచి తరుణమనియెంచి కామరాజు విశాఖపట్టణమునుండి రాకుండగనే ధనలక్ష్మిని వెంకటప్పయ్య కొమారునికిచ్చి పెండ్లిచేయింపవలెనని నిశ్చయించిరి. ఆహా, కన్న తల్లియే ప్రతికూలముగ నున్నపుడింక కుమార్తె మంచిచెడ్డలు విచారించువారెవరు? ఇంక నితరులేమి చేయగలరు? బంధువులు పెట్టిన విషము తలకెక్కుటచేఁ గనకమ్మ, కామరాజుని తుచ్ఛుని గాను, యవివేకిగాను, దన్నింతవఱకు మోసముచేసిన వానినిగాను తలఁచి యెటుయిన వానికిఁ దనకుమార్తెనియ్యక యిట్టి పరాభవముచేయ నిశ్చయించుకొనెను. కాని, ధనలక్ష్మి దృఢమనస్క, పవిత్రహృదయ, యగుటచే నామెకు వారి బోధనలు చెవికెక్కలేదు. అందుచే నామె యందఱికిప్పుడు శత్రువయినది. అందఱు నొకపక్షము నామె యొక్కతెయు నొక్కప్రక్క యయినది. కాని దీనబాంధవుఁడును భక్తవత్సలుఁడునునగు పరమేశ్వరుఁడు తన భక్తులనెట్లు రక్షించునో చూచెదముగాక.

ఇక్కడి సంగతులిట్లుండఁ బాపము కామరాజు విశాఖపట్టణమునకుఁబోయి గాయమునకు జికిత్స సేయించుకొనుచు గాయము దినదినము మానుచున్నదనియుఁ ద్వరలోనే వచ్చెదననియు వ్రాసిన యొకటి రెండు లేఖలు కనకమ్మ కుమార్తెకుఁ జూపక కాల్చి

వేయఁజొచ్చెను. అందుచే ధనలక్ష్మికిఁ బ్రియునిగూర్చిన సమాచారమేమియుఁ దెలియక యామెను దుఃఖపరవశ నొనర్చెను. ఆమె యీదినములు దినమొక యేడుగాఁ గడుపఁ జొచ్చెను. ఇటఁ దాననుభవించుచున్న కష్టములు తానువ్రాయుచున్న యుత్తరముల మూలమునఁ దనమనోహరునికిఁ దెలియుచున్నవని యామె తలఁచుచుండెను గాని, యవియుఁ నితరులచేతులలోఁ బడి యగ్నిదేవునికాహుతి యగుచున్నవని యామెకుఁ దెలియదు.

ఇదియిట్లుండఁ గామరాజు విశాఖపట్టణమునకుఁ బోయిన దినముననే యాతఁడు మఱియొక బాలికను బెండ్లాడ నాయూరికిఁ బోయెనని యొకవదంతి పుట్టెను. అది విన్నవారందఱును గామరాజు ధనలక్ష్మిని బెండ్లాడెదనని యాశగల్పించి, యామె మనస్సు తనయందు లగ్నమగునట్లు గావించుకొని, యిప్పుడింకొకతెను వివాహమాడుచున్నందులకు వానిని నిందింపసాగిరి. కనకమ్మ యిది తనకూఁతురువిని నమ్మదేమోయని పలుమాఱీపగిది నితరులచే నామెకుఁ జెప్పించుచుండెను. ఆ జనశ్రుతి దృఢమగుటచే ధనలక్ష్మి ‘యిది నిజమగునా! యొకమారును, నిజముగాదు, దుర్మార్గులగు బంధువులు మున్నగు వారలిది కల్పించియుందురని యొకమారును నూహించుచు డోలాందోళిత హృదయయయి పరితపింపఁ దొడఁగెను.

ఇట్లామె దుఃఖపరవశయయి, దైహికసుఖములందాశవదలి మతిభ్రమగాంచెను. కళాపరిపూర్ణమగు నామె ముఖబింబము కళావిహీనమయ్యెను. నవశోభాకోమలమగు నామె తనూవల్లి యుష్ణోదకసేచనమున వాడిన లేఁదీవవలెఁ గృశింపఁ దొడఁగెను. నిరంతర రోదనమున నామె నేత్రకమలములు, యెఱ్ఱవాఱి, స్వాతిచినుకుల ముత్తుఫలగు నశ్రుకణంబులఁ గురిపించుచుండెను.

ఆహా! స్త్రీల హృదయము లెంతెంత కఠినములు! ఎంతటి యవివేకభూయిష్ఠములు! ఎంతటి దూరాలోచనాశూన్యములు! లేకున్నఁ గన్నకుమార్తెయగు ధనలక్ష్మి విషయమునఁ గనకమ్మ యేల యిట్టిచలము వహించును? ఆమె తనకుమార్తె కామరాజును బ్రేమించినదని యెఱిఁగియు, వానితోడి వివాహ మలభ్యమయినపుడు చేయునదిలేక, నిస్పృహయయి తానుగట్టఁబెట్టిన వానినే

వరించునని తలఁచెను. కాని, ధనలక్ష్మి యకల్మషప్రేమ తత్త్వమామె తెలిసికొనలేదు. ఆహా, ఎంతటి మూఢత్వము! బాల్యమాది త్రికరణశుద్ధిగా భావమున గామరాజుపైనే లగ్నమయి వేళ్లునాటిన యకృత్రిమమగు నామెప్రేమ బీజమునెట్లొక్కసారి నిర్మూలము చేయఁగలదు? ఎట్లన్యథా పరిసరింపఁజేయఁగలదు? కొందఱెంత విద్యావంతులయినను, నెంతటి వయోవృద్ధులయినను నీప్రేమతత్త్వ మెఱుఁగలేరు. దానికి లోకజ్ఞానమెంతయో యవసరము.

ఒకనాఁడు ధనలక్ష్మి శరత్కాలపుఁ బద్మమువలెఁగాంతిఁ గొరఁగిన ముఖముతో, ధూళిఁబ్రాఁగిన లతవలెఁ గళావిహీనమగు దేహవల్లితోఁ జెక్కుటఁ జేయిసేర్చి, మూర్తీభవించిన విచారదేవతయా యనునట్లొకచోటఁ గూర్చుండియుండెను. ఆమె నుపేక్షిత ధనాశాపిశాచగ్రస్తులయిన, బంధువులును. అవివేక పిశాచగ్రస్తయయిన తల్లియుఁ దనయెడఁ జేయుచున్న కుతంత్రములు కొంతయు దుఃఖించుచుఁ,దనపయింగల కామరాజు నకల్మషప్రేమనుమించి కర్తవ్యతా మూఢయై మించిన పరితాపమున నొగులుచుండెను. వెంకటప్పయ్య యాటి యవస్థయందామె యున్నపుడు మాలకనకమ్మచే సత్కృతుఁడయి యెదుటఁ బ్రత్యక్షమయ్యెను. ధనలక్ష్మి తత్క్షణము వానిరాకకుఁ గారణముఁ గుర్తెఱిఁగి మాలనేదియో యుపద్రవము రానున్నదని గ్రహించెను. ఇంతలో నతఁడు ధనలక్ష్మిని బిలిచి "లక్ష్మీ, యిప్పటికయిన నీమనస్సు మార్చుకొంటివా? లేక నిపు పట్టిన కుందేటికి మూఁడే కాళ్ళనుచున్నావా? కామరాజు, కామరాజని పలువరించి పోవుచున్నావు. అతఁడేమో సద్వర్తనము గలవాఁడు బుద్ధిమంతుఁడని తెలిసినావు చూచితివా? వాని బుద్ధి మొన్నటి దినము కల్లుత్రాగి యింటిలోఁ బోవుచుఁ గనఁబడిన వారినందఱిని దిట్టుచు నొకగృహస్థుని యింటిలోఁ జొచ్చినందులకు వానిని జావమోదినారు. ఆదుర్మార్గునకుఁదగిన శిక్షయయినది. నీ వీసంగతి నమ్మకున్నఁ బ్రత్యక్షముగాఁజూచిన వారివలన వినిపించెదను. ఈసంగతి విని యందఱుఁ దన్నపహాస్యముఁ జేయుదురని యిప్పుడేదో మిషకల్పించుకొని విశాఖపట్టనమునకుఁ బోయి

నాఁడు. ఇఁకనతఁడు బ్రదుకుట కష్టము. బ్రదికినను నీచుఁడయి, నిష్ప్రయోజకుఁడగును. ఇప్పటికయిన బుద్ధివహించి, నామాట వినుము. అదిగాక యతఁడు వేశ్యనొకతెను బరిణయ మాడెదనన్నాఁడఁట. ఆసంగతికూడ నీవే వినెదవు. కామరాజును బెండ్లాడిన నీగతి యేమగునో తెలిసికొనుము. నాకుమారునిఁ బెండ్లాడి సకల సౌఖ్యములు పొందుము. దానివలనఁ గల్గులాభము లిదివరకే నీకు బోధించియున్నాను. మాటిమాటికేల చెప్పుచుండవలెను?" అని పలికెను.

పాపము, ధనలక్ష్మి యేమని చెప్పఁగలదు? ఆమె కన్నుల నుండి యశ్రువులు జాలువారుచు నిస్తబ్ధయయ్యెను. ఎంతబోధించిన నామె యొక్క మాటకయినఁ బ్రత్యుత్తర మీయలేదు. అంత వెంకటప్పయ్య కోపమువహించి మానముతో "మంచి మాటలతో మాపిల్లవానిని బెండ్లాడిన సరియే, లేకున్న బలాత్కారముగా నయిన నిన్నుఁ జేసికొనిపోయి పెండ్లిగావించెదను చేసి యనియనుకొను చున్నాను. ఎదురుచెప్పిన మాకు గలతలు కట్టుట. అన్నిటికిని తల్లియున్నది; పెద్దది. ఆమె యిష్టపడినదికదా, ఇఁక నీయిష్టముతో మాకేమిపని? చెప్పవలసినంత వఱకుఁ జెప్పితిని. ఆవల నీయిష్టము." అని సూక్ష్మభాషణము లాడఁదొడఁగెను. అనంతరముఁ గనకమ్మయు దనయావచ్ఛక్తి వినియోగించి బోధించెను; గాని కార్యము లేకపోయెను.

తుట్టతుదకు దుఃఖపరవశయై ధనలక్ష్మి కర్తవ్యముఁగానక పీడనుండి మోక్షముఁ బడయఁగోరి ప్రస్తుతపుఁ బొందర తప్పించుకొనఁదలంచి తల్లితో "అమ్మా నీవింత యవివేకురాలివగుదువని నేను దలఁచలేదు. దుర్మార్గుఁడయినను, రోగపీడితుఁడయినను, కురూపియయినను కామరాజునే నేను పతిగా భావించితిని. వానినుండి నామనస్సు తిరుగ నేరదు. నిజముగా మీరు వాక్రుచ్చునట్లు కామరాజు నన్ను బెండ్లాడనని చెప్పిన నామనస్సు మార్చుకొనెదను. అది ప్రత్యక్షముగా వాని నోటినుండి వినవలెను." అనిపలికెను.

అమాయికయు, నకృత్రిమ ప్రేమమయియు నగు ధనలక్ష్మి యిట్లు వచించుటకుఁగారణము కామరాజునకుఁదనపయిఁగల నిష్క-

ల్మషప్రేమ బాల్యమాదియెదఁగి యుండుటయే. నిజముగా ధనలక్ష్మి యెట్టినిర్మలమయి నిశ్చలమయి, నిరవధికమయిన ప్రేమమునఁ గామరాజును బ్రేమించుచున్నదో యాతఁడునట్టి నిర్మలమయి, నిశ్చలమయి, నిరవధికమయిన ప్రేమమున ధనలక్ష్మినిఁ బ్రేమించుచుండెను. ఆతఁడామెను జెట్టబట్టగలిగినపుడు తనజన్మము సార్థకమయినదనియు, దాను ధన్యాత్ముఁడనయితిననియు నూహించుచుండెను. అట్లేయతనిని దాను బెండ్లాడఁగలిగినపుడు తనజన్మ సార్థకమయినదనియు తనపూర్వ పుణ్యము ఫలించినదనియు ధనలక్ష్మి తలఁచుచుండెను. ఇట్టి యకృత్రిమమయిన ప్రేమస్వరూపుల ప్రేమమున కాయీశ్వరుఁడంతరాయముఁ గల్పించుట బహుశః, వీరి నిష్కల్మషప్రేమ మింకను బరీక్షింపఁగాఁబోలు నిట్టికష్టములు కల్పించుచున్నాఁడు.

ధనలక్ష్మి మాటిమాటికి దన్నుఁ దనతల్లి మున్నగువారు నిర్బంధించుటచే వారిమాట కెదురాడలేక కామరాజునకొక యుత్తరము వ్రాయఁదలఁచెను. అట్లువ్రాసినఁ దత్క్షణమతఁడువచ్చి తన్ను నిర్బంధపరచుచున్న వారిని శిక్షించి తన్ను పరిగ్రహించునని యూహించుచుండెను. కాని, యెట్లువ్రాయుటయో యామెకుఁదోఁచినదికాదు. నిరంతరమామె యిట్టి యూహాలతోడనే యాషధైర్యమువహించి దినములు యుగములువలె గడుపఁజొచ్చెను.



21వ ప్రకరణము

ధనలక్ష్మికిప్పుడు మనస్థిమితము లేదు. ఆమె మనస్సు పరి పరివిధములఁ బోఁదొడఁగెను. "ఏమి నన్నింతగా నమ్మించిన నా మనోహరుఁడు నన్నిపుడెడచేసెనా? లేక నిజముగా నన్నతఁడు ప్రేమించుటయే లేదా? ప్రేమించియున్న నేనింతదీనముగ వ్రాసిన యుత్తరమునకు బ్రత్యుత్తరమంపిన వ్రాయఁడా? ఒకవేళ వెంకటప్పయ్య మున్నగువారు చెప్పినట్లు అతఁడు వేఱొక బాలికను బెండ్లాడి నన్ను మఱచిపోయెనా? ఎంతమాట! బాల్యమాది ఆతని హృదయమెఱింగిన నేనీసంగతి నెట్లువిశ్వసింతును? బహుశః నే వ్రాయు నుత్తరములు వానికందకుండ నీతుచ్ఛులేవయిన తంత్రములు పన్నియుందురు. ఇఁక నేమిగతి? ఇంక రెండమూఁడు దినములలో నాదుష్టులు నాకేహానియయినఁ జేయుదురు. ఇన్ని దినములు లింతవఱకు కాదుష్టుల నెట్లోభరించితిని గాని, యింకి నాకవశమయియున్నది. బాగుగా నాలోచించిన నింక యిట్టి విషమసమయము నాకుఁ బ్రాణత్యాగము కంటె నుచితమయిన మార్గము కానరాదు. ఏలయూరక కాలయాపనమొనర్చి, వారి చేతులోఁబడి యిడుములఁగుడువవలెను? హాపరమేశ్వరా, ఇంక నాకీ జన్మమున నామనోహరునితోడి సంపర్క మాకాశకుసుమమేనా? స్త్రీ పక్షమున బవిత్రియజ్ఞమయిన భర్తృశుశ్రూష నాకీజన్మమున వ్రాయలేదా? నవమాసములు మోచి కాంచి పెంచిన తల్లియు నీసమయమున శత్రువయినది. ఇఁక నేను జీవించియేమి ప్రయోజనము" అని పెల్లుకలవించి లవలీదళ సదృశములగు నునుచెక్కులనుండి యాశ్రుబిందువులు జాలువారనేడ్చి యేడ్చి, దుఃఖపరవశయై సయ్యన చెఱఁగుతోఁ దనకటిమున కుఱివేసుకొని ప్రాణత్యాగ మొనరింప సంసిద్ధయయ్యెను. దైవకృత్యము లెంతటి యాశ్చర్యకరములో కాని యింతలో నాగదికొక నూతన పురుషుఁడరుదెంచి యుచ్చకంఠముతో "నాఁగుమాఁగుము" అనిపలుకుచు నామె ప్రయత్నమున కవరోధము గల్పించెను. అప్పటికి ధనలక్ష్మి యేకాకినిగా నాగదియందు దుఃఖప్రవాహ మగ్నయయి యుండెను. ఆయుచ్చకంఠస్వరము చెవులఁ బడినతోడనే యామె మనస్సులో, హా!

దుర్మార్గుఁడగు వెంకటప్పయ్య కాఁబోలు మఱల నన్నునిర్బంధ పెట్ట వచ్చుచున్నాఁడు. హా! దైవమా, యింక నాకేది దిక్కు? ఇంక నాకెన్నికష్టములు పెట్టెదవు. ఒక్కసారిగా నీదీనురాలి ప్రాణములు గయికొని యీకష్ట సముదాయము లంతము చేయరాదా? యని యింక నేమేమో యనుచు దుఃఖపరవశయై నేలవ్రాలెను. ఇంతలో నావచ్చిన నూతన పురుషుఁడు మృదుమధుర స్వరముతో "అమ్మా, ధనలక్ష్మీ చింతిల్లకుము. దుఃఖపరవశవు గాకుము. నన్నీకుట్రలోఁ జేరినవానిగఁ దలఁపకుము. నేను నీకత్యంత శ్రేయోభిలాషిని. నేను నీకు సహాయమే చేసెదను. నేను నీమనోహరుని యాంతరంగిక మిత్రుఁడను. నన్నన్యునిగాఁ దలఁపకుము. నీకు నావలన నెట్టి యుపకారముఁ గావలసినది చెప్పినఁ దప్పక నెరవేర్చి తీరుదును. ఊరక నిరాశాచిత్తవు గాకుము. నామాటవిని ధైర్యమవలంబించుము. సుఖములు పడయఁగలవు." అనిపలికెను.

దుఃఖవివశయయి, విగతధైర్యయయి, నిరాశాచిత్తయయి విలపించు ధనలక్ష్మి కామాట మృత్యుముఖోన్ముఖుఁడగు వ్యాధిగ్రస్తునకుఁ బరమౌషధమువలె నయ్యెను. ఆమె కాతని మాటలయందించుక విశ్వాస ముదయించెను. అప్పుడామె తన భాష్పాకులిత దీనదృష్టి వానిపయిఁ బఱపి, అన్నా! నీవెవ్వఁడవు? మరణవ్యవసాయమునందుండిన సీతకు నాంజనేయుని వాక్యములువలె నాకు నీవచనములు ప్రాణోద్దీపనకరములయినవి. ప్రాణరక్షణ మొనర్చిన నీవు నాకు భ్రాతృసముఁడవు. ఈ నీసోదరియందు దయ వహించి, యొక యుపకారముఁ గావింపుము. ఏమియుఁగాదు. నా యీయవస్థ నీవు కనులారఁగాంచితివి కదా? దానిని నామనోహరునికి విన్నవించి, వైళమ ప్రాణరక్షణ మొనర్ప రమ్మనుము. పూజ్యుఁడా నీపుణ్యము గట్టుకొమ్ము, అని పలికిన తక్షణమాతఁడు అమ్మా! నీవిచారింప వలదు. శరీరమున నింక బూర్తిగా స్వస్థత లేకుండుటరాలేనైతిగాని, యీయవస్థ యెఱింగిన కామరాజక్కడ నొక్క నిముసమయిన నిలువఁగలఁడా? సిగ్గుపడక, వేఱుగాఁ దలఁపక నీ యీ యవస్థయంతయు నొక లేఖవ్రాసియిమ్ము. నేనది నీ మనోహరునికందజేసి నీమనోరథ ప్రాప్తి చేయఁగలను. ఉత్తరమ

క్కఱ లేకుండఁగనే నేఁబోయి యీసంగతిఁ జెప్పఁగలను గాని, నీస్వహస్తలిఖితాక్షరములుగల లేఖమటెంత దృఢతరముగ నుండుటయే గాక, యెప్పుడెప్పుడో నాతో పరిచయముఁగల యతనికి నన్ను నే నెఱిగింప నక్కఱ లేకుండఁ జేయగలను. కావున నాలసింపక తక్షణ మొకయుత్తరము వ్రాసియిమ్ము. సోదరీ! నన్ను న్యునిగాఁదలఁపకుము. నాపయి విశ్వాసముంచుము. ఇక్కడ నిప్పుడు నీతో విశేషకాలము సంభాషింపరాదు. మఱల సాయంకాలము వచ్చి లేఖ గయికొనెదను. వ్రాసిసిద్ధముగ నుండుము." నాకు సెలవొసంగుము. అని పలికి యెందేని నదృశ్యయయిపోయెను.

అంత మందు వేసవినిఁ గృశీభూతమయియున్న మల్లెతీవ వర్ష పాతమున లాంఛనముఖమయి తెలివహించునట్లు ఆమె యీమాటల వించుక ధైర్యమువహించి, తనమృణాళ సదృశకరాంగుళులతో నొక లేఖ యాలోచనా పూర్వకముగా నిట్లువ్రాయ మొదలిడెను.

మనోహరా!

గీ॥ శ్రీకరంబులు పద్మ శోభాకరంబు
లస్మదిహపర భద్రపదాప్తి హేతు
కంబులగు నీకు సత్పాద కంజయుగలకు
నతి గొనునట్టి లేఖించు విన్నపము వినుము.

చ॥ ఎఱుఁగుదు బాల్యమాది హృదయేశ్వర నీపయి నాకుఁగల్గుబం
ధురముగు ప్రేమ, యెవ్వడను దుష్టులుకొందరుమాయ పన్నియె
క్కరణినినైన నన్యునకుఁ గట్టగ నందలపోయువా రహా!
బరువడి నగ్నిభోగ్యమగు పావనహవ్యము కుక్కకర్హమే?

గీ॥ మతికలంగి యీ కుమతుల మాయఁదగిలి
నాదు జనయిత్రి సయితము నన్ను నొక్క
హీనునకొసంగి పెండ్లిచేయింపనుంట
యెఱుగు వే; నీవు వేఱ నేనేల వ్రాయ?

గీ॥ అల్ల తులువకు నన్నిచ్చి, యకట పెండ్లి
నాల్గునాళ్ళన చేయనున్నారుగాన;
రక్షణమొనర్ప నీలోన రమ్ము వేగ
తొలుతఁజేఁ గాల వెన్క నాకులఁబనేమి?

గీ॥ నిర్మలప్రేమఁ బ్రేమించు నేను నిన్నుఁ
జెట్టపట్టనినాఁడు వచింతువాచ
నేల? యగ్నిరొ, విష మొ నన్నెలమిగాచి,
శాశ్వతంబగుకీర్తి నిజ్జగతిఁ గొనును.

క॥ కావున వేరమ్మ్మ నను
బ్రోవుము కరుణా ప్రపూర్ణ పుండరీకదళాక్షా
రావేని నిజముఁ బల్కెద
నావల ననుఁగూర్చియాశ యదినిష్ఫలమౌ.

ఇట్లు మీపాదదాసి,
ధనలక్ష్మి.

అని పయివిధమున లిఖించి మాటిమాటికిఁదా లిఖించినది యుక్తముగ నున్నదో లేదోయని చదువుకొని సంతృప్తయై, యితరులు తా వ్రాసినది చూడకుండ నొకచోటఁ బదిలపఱచి, యానూతన పురుషుని యాగమమునకయి నిరీక్షింపసాగెను. ఇంతలో సూర్యుఁడపరపర్వత మధిరోహించెను. సాంధ్యరాగమును వెనుక చీఁకట్లును గ్రిమ్మఁదొడఁగెను. అంత నానూతనపురుషుఁడరుదెంచి యామె నుండి యాలేఖను గయికొని యామెకెంతమాత్రము భయపడ వలదని ధైర్యముచెప్పి యామెవద్ద సెలవుకొని వెళ్లిపోయెను.

ప్రాణ ప్రయాణోన్ముఖుఁడయి యున్నరోగికి సిద్ధౌషధము వలె మరణవ్యవసాయమునందున్న మన ధనలక్ష్మికా నూతన పురుషుఁడునచ్చి చెప్పిన వాక్యములు ప్రాణధారకరములయ్యెను. ఆమె నిరంతరమును దనతావునకువచ్చి తనకుఁ బ్రియము పల్కి పోయిన నూతన పురుషుఁడు భర్తృప్రేషితుఁడగు సాధుజనుఁడనియు, నతని ప్రోత్సాహముచేతఁ దనమనోహరుఁడు శీఘ్రకాలము

లోనేవచ్చి, తన్నీవిపత్సముద్రమునుండి యుద్ధరించుననియు నువ్విళు లూరసాగెను. ఆమె ముఖమున దుఃఖచిహ్నముల నంతరాళమున నొక యస్ఫుట దృశ్యమయిన ధైర్యచిహ్నము గోచరింపదొడంగెను. ఆమె ప్రతినిముసమునుఁ దన ప్రాణేశ్వరునికీపాటికిఁ దాను వ్రాసిన లేఖ యందుననియు, నతఁడీపాటికి బయలుదేరి వచ్చుచుండు ననియు నూహించుచుండెను. ఇన్ని దినములు నిరుత్సాహముతో నున్న యామె యుప్పొంగించుక యుత్సాహచిత్త యయ్యెనుగాని; యొకటి, రెండు, మూఁడు దినములిట్లు గడచిపోవుచున్న కొలఁదిని మరల నామె నిరుత్సాహగాఁజొచ్చెను. ఇప్పుడామె హృదయ మందు అధైర్యము ఛాయామాత్రముగ యస్పష్టముగఁ గానఁబడఁ జొచ్చెను. అప్పుడామె, యింతకు బూర్వము తనవద్దకువచ్చిన పురు షుఁడు కామరాజు స్నేహితుఁడు కాఁడనియు, వెంకటప్పయ్య ము న్నగువారు తనకై గల్పించి పన్నిన పన్నుగడయనియు నూహిం పఁదొడఁగెను. ఆమెయిట్టి పెక్కు విధముల నుద్విగ్నచిత్తయయి, యున్మాదినివలె నర్తింపసాగెను. ఆమె యొకసారి తన ప్రాణేశ్వరుఁ డెంత దయార్ద్రహృదయుఁడనియు, తననికేదేని కీడని యొంటరికాని ము రాఁబట్టియే తనను విక్రయింప రాజాలకును దానని యెంచుకొనును. ఇం కొకసారి వెంకటప్పయ్య మున్నగువారు చెప్పినదే యింకొక చెను ప్రేమించి యామెను వెన్నాడుచుండి యను రాయఁడే రావును టుకు గారణమని యూహించును. మఱియొకసారి యామె తనకు వినాశమును దప్పించుటకుఁ గష్టమును గల్గినప్పటికి కాని, తనుఁ బ్రేమించిన మహాత్మునకుఁ దనమూలమున నపకీర్తి నుండఁగా కామ రాజునకిట్టి యపఖ్యాతిగల్గకుండఁగానీయకు దైవమును బ్రార్థించును. వేఱొకసారి కష్టములు వచ్చుట సుఖములకొఱకే యను నార్యోక్తిఁ దలఁచి, తనకిఁకపయిని సుఖములు వచ్చుననియెంచి యంతటికి మొం డిధైర్యము వహించి నిలుచుననియెంచును. ఇట్లామె యాశానిరా శల నడుమ నూగులాడుచు నిముసమొక యుగమువలెఁ గడుపసాగెను. నిరంతరాలోచనలతో నున్మాదినియయి, మలిన వస్త్రయయి, కళావిహీనయై, యశ్రుకలితవదనయయి, దినములు గడుపుచున్న యామెయెట్లు గనబడుచుండెను? నిజముగా నామె

తనకు హానిగోరు వెంకటప్పయ్య మున్నగు దుష్టులపాలిటి మృత్యు దేవతగాఁ గనుపట్టుచుండెను. స్వాభావిక సౌందర్యప్రదమై, కళా పరిపూర్ణమయి, కనుపట్టు నామెముఖ మిప్పుడు విషాదమషిలిప్త మయి, క్రోధవిషాదచ్ఛాయావృతమైనది. మృదుమృణాలముల బురుడించు నామె చేతులిప్పుడు కాష్టకర్కశములయినవి. పక్వ బింబసదృశమగు నామె కెమ్మోవి యిప్పుడు దీర్ఘనిశ్శ్వాసోష్ణమా రుతమున వాడివన్నెతగ్గినది. సహజచంచలములయి, సరసీరుహసన్ని భములయి సౌందర్యమునకిక్కలగు నామె కన్నులిప్పుడు ఆరక్త ములయి, యవిరళాశ్రుపూరితములయి యందము బాసినవి. ఆజాను లంబితమయి, యత్యంతనీలమయిన కేశజాలమిప్పుడు నేల వ్రేలాడు చు, ధూళిధూసరితమయి, వెంకటప్పయ్య మున్నగువారి సంపదను దుడువదగు మార్జనీ సదృశముగనున్నది ఆహా, అట్టియున్మాదా వస్థఁగొనిన ధనలక్ష్మి చీమచిటుకనినఁ గామరాజు పదశబ్దమే తలఁ చును. ఏమృదుమధుర కంఠస్వరము చెవిసోకినను గామరాజు వా క్యసరణియే యెన్నును. ఆహా యేమి యాప్రేమతత్త్వము. ఆమె చేతనావస్థలోనే స్వప్నములు గాంచుచుండును వెంకటప్పయ్య మున్నగువారు తన్ను బలాత్కారముగఁ గొనిపోవఁ బ్రయత్నములఁ జేయుచున్నట్లును, దాను వారిని నిందించుచుఁ దర్జించుచున్నట్లును ఇంతలో గామరాజువచ్చి వారిని శిక్షించి తన్నుఁ బెండ్లాడునట్లును దలఁచుచు మాటిమాటికి నకారణశోకహాసముల వశమగుచుండెను.

ఇంతలో నాకస్మికముగఁ నామె యుండుగదితలుపు దెఱ చిన ధ్వని వినఁబడి, యామె దుఃఖపరవశత్వమున కాటంక ము గల్పించెను. అప్పుడామె యొక్కసారి యాశాదృష్టులతో నా వయిపునకు దృష్టిసారించెను. ఆహా, ఏమి యాభయంకర దృశ్యము! ఆవచ్చినవాఁడు కామరాజు కాఁడు. ఆమెను బలాత్కారముగఁ గొనిపోవచ్చిన వెంకటప్పయ్యచే బంపబడిన మనుష్యుఁడు. ఈసంగతి యీమెకుఁ దెలిసినతోడనే యామె భయకంపితయయి, కృపాణ ఖండితమగు కదళీతరువుపోలి నేలవ్రాలెను.

22వ ప్రకరణము

ఇది యిట్లుండ నవ్వల ధనలక్ష్మినుండి, కామరాజున కుత్తరముగయిటొనిపోయిన పురుషుఁడు యథాకాలమునకే దాని నాతనికందించెను. అప్పటికిఁ గామరాజు గాయమునుండి చాలవఱకు స్వస్థుఁడయి యారోగ్యదశనందియుండెను. కాని వైద్యులింక నాల్గు దినములుండినగాని; పోకూడదని శాసించిరి. ఇట్లుండ నొక నూతన పురుషునిచేఁ దేబడిన ప్రేయసీ ప్రేషితలేఖ దిలకించి నప్పుడాతని మనస్సు క్రోధదయానురాగసంఘముల నావరింపఁ బడియెను. అతఁడా యుత్తరముచూచి కొంతతడవు నిస్తబ్ధుఁడయిపోయెను. పిదప నతఁడు తనమనస్సు కుదురుపఱచుకొని యాయుత్తరమును గన్నుల కద్దుకొని, యందులోని సంగతుల మఱియొకసారి చదువఁదొడఁగెను.

అందుగల మొదటి వాక్యము "శ్రీకరంబులు........ విన్నపము చేయుము' అనునది చదివి, గూఢవాక్యసరణి కిట్లనె. "ఆహా! యేమి యీ పదమాధుర్యము! ఏమి యాపవిత్రహృదయ భావము, భర్తపాదములు తనకేమహా సాధకములట! ఏమి పాతివ్రత్యము! ....నిజముగ నీభర్తలకు నాగఱుగాక వేఱెవ్వరిహాపసాధకుఁడు? నీయుపవిత్ర జ్ఞానమునకై యీయుపాసనము గల్గుచున్నది. తరువాత "ఎఱుఁగుదు.................బహుదిగము ప్రేమ." హా! ప్రేయసీ, ఎఱుఁగకేమి? నిరంతరము నీయెడల్గలప్రేమకు సాక్ష్యములైనాఁడు మనము ద్యానవనమున గలసికొన్నపుడు చెప్పియుంటినిగదా? ఇకనీవయి నాకుఁగల ప్రేమ మఱుఁగగోరెదవా? విలయమునేని నామాహాత్మ్యమును నూప్పెద్దులఁ బరీక్షించి చూడుము.

"దుష్టులు కొందఱు మాయయెన్ని యెక్కరితెన్నినా....... చుంటినన్. ఆహా, దుష్టులు నిన్నన్యునకు గట్టబెట్టఁదలఁచుటయు నెఱుంగుదు. నాశరీరమునఁ ప్రాణముండుదాక, శరీరమున రక్తజీలికలు ప్రసవించుదాక నదియెన్నఁడు జరుగదు. అది ముమ్మాటికినిసమ్ము. భక్తరక్షకుఁడగు పరమేశ్వరుఁడు నాయీశపథము సఫలమొనర్చుఁగాక. వారిని శిక్షించునుగాక. "అగ్నిభోగ్యమగు పావన హవ్యము కుక్కలకిగ్గామే"

సెబాస్. "ప్రేయసీ! మంచి యుపమానము చెప్పితివి. దుష్టుడగు వెంకటప్పయ్య కుమారునియందు నీవర్ణనమత్యంతము సమంజసమయి యున్నది. నిజముగ నీవు హాస్యమువు. వాడు బుద్ధిహీనుడు ఇదెంతమాత్రము అబద్ధము లేదు. "మతిగలంగి యాకులుతుల మాయదగిలి......ఎఱుగువే; నీవు కఠినాననే నేల్ప్రాయు?" అవును ఆసంగతియు నెఱుగుదును. మాయామోహమునందుజిక్కిన వారికి మనస్థిమితమెక్కడిది? అట్టిచోనింక స్త్రీసహవాసమున నదియుండునా? శకుశమము గదా?"

"అల్లతులువను నన్ను చ్చి...............కులను నేమి?" అవును నిజమే, ఈసరికి వచ్చియుందునుగాని, వైద్యులు నన్నుం బోనీరు లేదని నిర్బంధించుటచే సింహాసిలునవలసి వచ్చినది. కాని లేకున్న నిక్కడినున్నాఁడ్లు నిలుతునా? నేను యుసంగాని మిమ్ము; ఇంక నిప్పుడే బయలుదేరి వచ్చెదను. నిజముగా నాలస్యముచేసిన వెనుక నేమిప్రయోజనము? చేతులు గాలిన వెనుక నాకుల పట్టుకొనినట్లు. ఇప్పుడే బయలుదేరివచ్చి యాపత్తులను దండించి, నిన్ను రక్షించెదను. నీ వెంతమాత్రము ఆందోళనము నహింపవలదు. మనస్సమాధానముగనుండుము. నీవు నన్ను నిరంతరము ధ్యానించుచున్నా నెఱుగుదును?"

"సర్గుల ప్రేమ...............ని జ్ఞగ తిగోనుము," "హా, ప్రేయసీ! ఎంతమాట యంటివి. నీయుకల్యాణప్రేమము నే నెఱుగనిదా? నిన్ను నేఁ జెప్పునప్పుడుట యేనాఁడును జరుగదు. నీపక్షమున దస్తంత్రిములు వచ్చిన మన్మథులకే పిమ్మగ్నులు శరణముగుగాక" "కాంవున వేరన్న............ నిష్ఫలమా" "ప్రియసీ, ఇంక నాలస్యము చేయుటకు నేను మూర్ఖుడనంటివా? నాగుండె రాతిచే చేయబడినదా? ఇంకనొక నిముసమైన నిచ్చోట నాగుట నాకగ్నిపయి నిల్చునట్లున్నది. నాశరీరము నిప్పుంబోరలిన యట్లగుచున్నది. ఇదే యిప్పుడే బయలుదేరి వచ్చుచున్నాను. నాకీలోకములో నీవు తప్ప ప్రియతమమగున పదార్థము లేదని యెఱుగవా? సీతారామా కాలోద్ధిన వారెవరయిన గలరే?" అని యాయుత్తరము పఠించు

నప్పుడు మనోభిప్రాయములతోఁ బాటు ముఖలక్షణములు వికారభావమొందుచుండఁ దక్షణమే యామెను రక్షించు కార్యమునఁ బ్రవృత్తుఁడయి బయలుదేరెను.

ఇదియిట్లుండ నానాఁడక్కడ దుర్మార్గుఁడగు వెంకటప్పయ్యయు, వాని సహచరులును దృష్టిగోచరమయినంత పాపము, సరళహృదయయు, మృదుస్వభావయునగు ధనలక్ష్మి మూర్ఛాక్రాంతయయ్యెను. ఆమె దుస్థితిఁ జూచునప్పుడు వెంకటప్పయ్య మున్నగువారలకు దయలేశము లేదు సరికదా, మీఁదుమిక్కిలిఁ దమ్మఁ జూచి యామె యిట్లు నటించుచున్నదని తోఁచెను. అంత వెంకటప్పయ్య యామెను యారక్తనేత్రములతో, భయంకరాకారముతో సమీపించి శ్రవణకఠిన స్వరముతో "ఓసీ, దుష్టురాలా, మాయలుపన్ని యిట్లు మూర్ఛపడినట్లు నటించెదవేల? నీ సంగతి నేనెఱుంగనే పోలేదా. ఇట్లు నటించిన భయపడియో, లేక దయవహించియో, నిన్ను విడిచిపెట్టెద మనుకొనుచున్నావు కాఁబోలు? కాకున్నఁ జనుగను. మంచి మాటలతోఁ జెప్పుచున్నాము. వినుము. నీవు మాయిష్టానుసారము నడుచుకొన్న యెడల నీవు సకలైశ్వర్య సంపన్నురాలవై సౌఖ్యమందఁగలవు. లేకున్న నిన్నుఁ బలాత్కారముగాఁ గొనిపోయి మేము తలంచిన కార్యము తప్పక చేసెదము. మీతల్లియు నీవిషయమున మాతో నేకీభవించెనని యెఱుఁగుదువా? సర్వభాగ నిర్వాహకురాలవు, నీపురఁ బ్రేయాభిలాషియునగు నీతల్లియేమ యిట్లు సమ్మతించినప్పుడు నీవేమి చేయఁగలవు? అయ్యో, పాపము కార్యాలోచనమున నీపాటి జ్ఞానము నీతల్లికి లేదు కాఁబోలు? ఇన్ని మాటలేల? నీవు మీతల్లి చే మాకియ్యఁబడితివనియు, నస్వతంత్రవనియు నెఱుఁగుము. మంచిమాటలతో సమ్మతించినసరియే లేకున్న నిన్నిట్లునఁ గయికొనిపోయి మానిశ్చయించిన కార్యముఁ గావింతుము." అనిపలికెను.

తొలుఁదొల్తనే వెంకటప్పయ్య దర్శనమున మూర్ఛాక్రాంతయయి పడియున్న ధనలక్ష్మి కీమాటలు చెవిని బడలేదు. ఆమె నిశ్చేతనయయి చిత్రమువలెఁ బడియుండెను. అందువలన

దుష్టుఁడగు వెంకటప్పయ్య పరుష భాషణములన్నియు నామెయెడ వ్యర్థములయ్యెను. ఎప్పటికియు నతఁడామెవలనఁ బ్రత్యుత్తరము గానక, విసిఁగి తన సహచరులనుఁజూచి విసుఁవు సూచించి కర్కశ స్వరముతో "ఓరీ, ఇంకనెందుకు మసలుచున్నారు? శీఘ్రముగా నీమెను మనయూరికిఁ గొనిపోకున్న శుభముహూర్తము నాఁటికి జేరలేము. కనుక వైళము కార్యముఁ గావింపుఁడు" అని తొందర పెట్టసాగెను.

అంతవారందఱేకీభవించి, మూర్ఛపరవశయై యచేతన ప్రాయముగఁ బడియున్న ధనలక్ష్మిని మెల్లగఁ దమహస్తముల నెత్తుకొని వాకిట సిద్ధముగనున్న శకటములోఁ బడవయిచికొని పోయిరి.

ఈ సంగతి కనకమ్మ యెఱుఁగనది కాదు. ఆమెయుఁ గుమార్తెకెంతయో శోకించి, కార్యముగానక, వెంకటప్పయ్య మున్నగు వారి యుపదేశానుసారము మిన్నకొనర్చ నాఁడాయుద్యోగ తెప్పించినది కాదు. ఆకారణముచేతనే నాఁడు కుమార్తె ప్రక్క నాబండిలో నెక్కి ప్రక్కఁ గూర్చుండి ప్రయాణమాయెను. వెంకటప్పయ్య మున్నగువారు ధనలక్ష్మిని మూర్ఛనవస్థయందుగా గోపాలరావు నింటికిఁ దీసికొని పోయి, ఆ రాత్రియొక గదిలోనుంచి నిర్బంధముగ నుంచిరి. వారింకఁ దమ యుద్దేశమును దమ మనోరథమునుఁ దప్పక పూర్తియగు ననియుఁ, బెండ్లినిరాఘాటముగా జరిపింపవచ్చుననియుఁ దలఁచిరి. కాని దైవసంకల్పము తెలిసినవారెవరు? లోకములోని పెద్దలాశ్చర్యమును? ఆ మహనీయు లిట్టి యకార్యముల నాచరింపఁదలఁపరు. వారు తాము చేయు కార్యములు దైవసృష్టికి సమ్మతములని యోచింపరు. లేకున్నఁ దనతల్లియగు కనకమ్మ సహాయమునకు లోనయి కుమార్తె పక్షమున నిల్చలేకపోయెను?

ధనలక్ష్మి యిట్లు వెంకటప్పయ్య మున్నగువారిచేఁ గొని పోఁబడుచున్నపుడు కొంతసేపటికిఁ జేతనయము నలుప్రక్కలఁ జూచి, తానిపుడొక బండిలోఁ బండుకొనియున్నట్లు గ్రహించెను. తనప్రక్క తన తల్లియు నుండుటచే నించుక ధైర్యము వహించి అమ్మా మనమిప్పుడెక్కడికిఁ బోవుచున్నాము అని యడిగెను.

అంతనాము మామేనమామగారి యూరికిఁ బోవుచున్నాము. ఆతని యింటఁ బెండ్లి కార్యము. ఎవ్వరి పిల్లనో మామామ కుమారునకిచ్చి పెండ్లిచేయుచున్నారని యొక యబద్ధపుఁ బ్రత్యుత్తరమిచ్చెను. ధనలక్ష్మి యావాక్యమర్మమెఱుంగక పోలేదు. ఆమెయుఁ దల్లి వెంకటప్పయ్య మున్నగువారి మాయావాగురంబగుటకుఁ బెల్లుచింతిల్లి చేయునది లేక, తన మనోహరుని యాగమమునకయి నిరీక్షించుచుఁ గార్యము మించినపుడు ప్రాణవిముక్తి కేదయిన మార్గము దొరకవాయని మొగి ధైర్యము వహించి తల్లి యజ్ఞానమునకయి చింతిల్లసాగెను.

పాపము, అజ్ఞానురాలగు కనకమ్మకు కుమార్తె మనోనిశ్చయ మెట్లు తెలియును? ఆమె నిజముగాఁ దానుజెప్పిన, దామె నిజమని విశ్వసించినదనియే యనితలఁచెను.

23వ ప్రకరణము

పాపము, కామరాజు, ధనలక్ష్మి వ్రాసిన లేఖఁ జూచిన తక్షణము నిరంతర ప్రయాణము సల్పుచు ధార్మికపురమునకు బయలుదేరి వచ్చెను. కాని యాతనకుముందే వెంకటప్పయ్య ఆమెను పెద్దాపురమునకుఁ దీసికొని పోయియుండుట నాయింటి యిరుగుపొరుగు వాండ్రచే నెఱిఁగి, యాలసించిన నింకఁ గార్యము చెడునని మఱలఁ దన ప్రయాణము పెద్దాపురమునకు సాగించెను.

అతఁడు యథాకాలముననే పెద్దాపురమునకుఁ జేరెను. చేరి ప్రచ్ఛన్నవేషధారియయి గోపాలరావు గృహముఁ జేరుసరికా యింటి వాకిటఁ గొబ్బరియాకుల పందిరిచూచి నిరాశుఁడయ్యెను. ఆగృహమందు శుభకార్యమునకయి వచ్చిన నల్పజనుల యాతాయాతాందోళనములును, వాద్యశబ్దములును, నతనికి మఱింత నిరు

త్సాహమును గొల్పెను. అంత నతఁడు తానుబడిన శ్రమ యంతయు వ్యర్థమయినదనియు, నింకఁదన హృదయేశ్వరి ప్రాణములు తొరఁగుటనా, పాపము, తననంటి దనజన్మ పాపభూయిష్ఠమగు ననియుఁ జింతింపసాగెను. అక్కడి వారిని గనుగొనిన నింకను వివాహము కాలేదని తెలిసినపుడతడించుక యుత్సాహపూరితుఁడయి మరల ధైర్యముఁ దెచ్చుకొని యెట్లయిన నామెరక్షింపఁ బ్రియత్నింపఁదలఁచెను. కాని వానికెట్టి యుపాయమును దోఁచలేదు. అప్పుడతఁడు కింకర్తవ్యతా మూఢుఁడయి, యొకచో గూరుచుండి, పెక్కువిధములఁ దలపోయసాగెను. ఒక సారితాను బలవంతముగ నాయింటిలోఁ బ్రవేశించి తనప్రియురాలిని గొనివచ్చుటకు దలఁచును. ఇంకొకసారి దుష్టుల మధ్యకుఁబోవుట యుచితముకాదని యెంచును. వేఱొకసారి యెవ్వరినయినఁబంపి ఆమెను రప్పించి, యామెతో నొంటుక పరుగెత్తవ నూహించును. కాని యందొకటియు వానికుచితముగాఁ దోఁచలేదు. అందుచే నతఁడు వ్యాకులిత మనస్కుఁడయి యుండెను.

అంతలో నొక సాత్త్వికవ్యక్తి హిమాలయపర్వతవాసుఁడయియున్న వాని యెదుట గోచరించెను. వానిఁ జూడఁగానే కామరాజునకుఁ దానెక్కడో చూచినట్లు తోఁచసాగెను. కాని, దుఃఖాతిశయముచే నెక్కడఁ జూచెనో జ్ఞప్తికి రాకుండెను. అప్పుడా పురుషుఁడు వీనిని సమీపించి "నాయనా, ఏల విచారముతో నిట్లొంటిఁ గూర్చున్నావు. కార్యము చెడిన వెనుక [illegible] ఆమెను [illegible]." అని ప్రశ్నించెను.

వాని వాక్యములు మిక్కిలి దుఃఖితహృదయుఁడయిన కామరాజు మనస్సు [illegible]. అంతట నా సాత్త్వికవ్యక్తి "స్నేహితుఁడా! ఏమి యాలోచించుచున్నావు. నేను నీవాఁడనే. నన్ను సందేహింపవలదు. ఇప్పటికింకను కార్యభంగము కాలేదు. నీవు నా వెనుక రమ్ము. ఆమెను నీవశము చేసెదను." అని పల్కుచు ధైర్యముఁగొల్పి కొంతసేపాలోచించి, మరియు వానితో "స్నేహితుఁడా నీవిచ్చటికి వచ్చినఁ గార్యము చెడును. దుష్టులగు వెంకటప్పయ్య మున్నగువారు నిన్నుఁబోల్చుకొనిన మోసము వాటి

ల్లును. కనుక నేనేపోయి యెట్లయిన నామెనుదెచ్చి నీవశము గావించెదను." అనిపల్కుచు వాని చెవులో నేమియో రహస్యము చెప్పి వానిచేతి యుంగరమును వాని హస్తాక్షరములతోడి లేఖ నొకదానిని గయికొని నిముషములో నదృశ్యుండయిపోయెను.

అట్లు కామరాజువద్ద సెలవుగయికొని పోయిన యాశ్రోత్రియ బ్రాహ్మణుడు గోపాలరావు గృహముం జేరి వారియింటి శుభకార్యమున సంభావనంబుచ్చుకొన నరుగుపయిం గూర్చుండి యున్న బ్రాహ్మణులతోం గలసికొని యొక్కయెడం గూర్చుండెను. అక్కడి బ్రాహ్మణులు వీనిని నూతనవ్యక్తిగా నెఱింగియుం గన కన్యాపక్షమునవచ్చిన వైదిక బ్రాహ్మణుండనితలంచి యెట్టి ప్రశ్నయుం జేయక యూరకుండిరి. ఆతండును దనతో నెవ్వరుం బ్రసంగింపకుండుటయే మంచిదని తలంచి యూరకుండెను.

ఇంతలో లోపల వెంకటప్పయ్య ఎవరితోడనో వాక్కలహముం జేయుచున్న సవ్వడి వినవచ్చెను. ఆవచ్చిన బ్రాహ్మణులును నీవాక్కలహమునకంతగా శ్రద్ధనిడకుండిరి, గాని మననూతన వ్యక్తి దానిని శ్రద్ధతో గమనించుచుండెను.

లోన వెంకటప్పయ్యకు ధనలక్ష్మి వివాహవిషయమున సహాయమొనర్చిన చుట్టములు, వానితో "ఇంక ధనలక్ష్మి నీవశమాయినదికదా? నీవు నిరాఘాటముగ నీకుమారునకు వివాహము చేసికొనవచ్చును. కావున ముందేమాకు నీవిచ్చునొప్పుకొన్న ధనముం దెచ్చియిచ్చి పిదప వివాహముం గావించుకొనుము," అని పలికిరి. అందులకుం గృత్రిమ స్వభావుండగు వెంకటప్పయ్య వారితోం, దన్ను నమ్ముండనియు, వివాహమయిన వెనుకం దప్పక వాగ్దత్తమయిన ధనముం జెల్లించెదననియుం జెప్పెను. ఇట్లు వెంకటప్పయ్యకును, నాబంధువులకును గొంతవడి ఘర్షణము జరిగిన వెనుక క్రోధస్వభావుండగు నతండు "సరి, సరి నీపని పట్టించెదను. చూడుమనుచు నొండేని పోయెను.

అంతనా చుట్టములలో ముఖ్యుండొండేని వెళ్ళిపోవుటచూచి, కృత్రిమ స్వభావుండును, లుబ్ధాగ్రేసరచక్రవర్తియునగు వెంకటప్పయ్య మఱింత సంతసించి,తనలో వీనిముఖము వీడుచేయునదేమి?

వీఁడుపోవుట శనిగ్రహము పోయినది. ఇంక నాకుమారునకు నిర్విఘ్నముగ వివాహముఁ జేసికొనవచ్చును." అని తలఁచి యానందించెను. అనంతర మతఁడు తక్కిన బంధువులను జూచి "అయ్యా మీరు తొందరపడకుఁడు. ఈ వివాహకార్యమయిన వెనుక నందఱికిని నియ్యవలసినది తప్పక యిచ్చివేసెదను. మీరు మఱియొక విధమున నాలోచింపకుఁడు." అని సమాధానమును జెప్పి శుభముహూర్తము సమీపించుటచే ధనలక్ష్మియున్న గృహము వైపు పోయెను.

అతఁడచ్చట ధనలక్ష్మియున్న గదిఁ జేరి, యామెకు వివాహమునకు ముందు చేయవలసిన మంగళాచారములఁ బ్రవృత్తిఁ జేయుఁడని యాజ్ఞాపించుచుండెను. ఇంతలో నొకయార్తనాదము వాని కర్ణకుహరమునఁ జొచ్చి వానిని నిస్తబ్ధునిఁ జేసివైచెను. చదువరులారా, ఆతరువాత జరిగిన సంగతియు, గృహము పరశురాము ప్రీతియగుటయు మనసూచితవ్యక్తి యిదియే మంచి సమయమని యెంచి, యిట్టియనుకూల సమయముఁ గల్పించిన పరమేశ్వరునికి మ్రొక్కులిడుచు ధనలక్ష్మి యుండుగదికిఁ బోయి దుఃఖపరవశయై, నిస్సహాయురాలు, యున్మూర్ఛిలుచున్న యామెను గయికొని ప్రక్కదారినిఁ గొనిపోవుటయు మీకుఁ దెలిసియే యున్నది.

అట్లు ధనలక్ష్మిని దుష్టుల బారినుండి తప్పించి వెలుపలికిఁ గొనిపోయిన యామహనీయవ్యక్తి ప్రక్కసందులో నొకచోట నిలిచియుండి తనకొఱకు నిరీక్షించుచున్న రామరాజునొద్దఁ జేర్చెను. ఇంతవఱకుదు బ్రవారు సంశయమున నొప్పుకొనుచున్న ధనలక్ష్మి తనయెట్టయెదుట నోచదగియున్న మనోహరుని దివ్యసుందరమూర్తిఁ దిలకించి విస్మయచిత్తయయ్యెను. అంత సంతోషాక్రాంతస్వాంతుఁడయిన రామరాజు మృదుమధుర స్వరముతో నామెను బలుకరించి, మృదుమృణాళ సన్నిభమగు నామె పాణిగ్రహణ మొనర్చి, లజ్జావనత వదనముతో, నీషత్కంపిత తనూవల్లితో, నిలువఁబడి యున్న ధనలక్ష్మి సౌందర్యమూర్తిని బండిలోనికిఁ దిగిచికొనెను. ఆహా, నిశ్చయముగఁ దన పాణిగ్రహ మొనర్చి యనునయాలాపములఁ దన్నుఁ బలుకరించినమూర్తి తనపాలిటి ప్రత్యక్ష దైవమును

తన యావజ్జీవ నాధారమును, దనపాలిటి యిహపరైక సాధనమునునగు మనోహరునిగా నెంచిన ధనలక్ష్మి సంతోషమేమని వర్ణింతుము! ఆమె నిస్తబ్దయయి, నిస్సీమానంద పరివృతాంతఃకరణయై మనోహరుని యంకతలమున వ్రాలి కన్నీళ్లుజాలుగాఁ బ్రవహింప వానియంకతలముఁదడిపివైచెను. ఈయశ్రువులుసంతోష హేతువులో దుఃఖసంజనకములో మేమెఱుఁగము.

ఇంచుక కాలమానె కామరాజు నొడలెల్ల, జితప్రాయమున వ్రాలి కంటకితాంగమున మఱల మేల్కాంచి మనోహర ముఖచంద్రదర్శనమున వికసితోత్పలనయనయయ్యెను. ఆమె యానంతోష పరవశత్వమున నేమియోమాటలాడ నుంకించెను, గాని మననూతనవ్యక్తి "యిదిప్రసంగమునకు తగినసమయము కాదు. వైళము నీశకటమును బోనిమ్ము. శీఘ్రముగ నూరుదాటి మఱియొక చోటఁజేరి సర్వమును విచారింప వచ్చును." అనిపలికెను. ప్రియాంగనా సంస్పర్శనమునఁ బరవశుఁడయి, ప్రపంచమును మఱచియున్న మనకామరాజు ఆమాటలచేఁ బ్రబోధితుఁడయ్యెను. అంత నతఁడు తనకు మేలొనఁగూర్చిన దైవమునకు మఱల మఱల నమస్కరించుచు శీఘ్రముగా నాశకటమును రాజవీధిగుండ దోలించివైచెను.

తదనంతరము వారట్లా యూరిఁదాటి యొకానొకపట్టణముయొక్క సత్రమున బ్రవేశించి శత్రువులనుండి తాము రక్షితులమైతిమని సంతోషపూర్ణాంతచిత్తులయిరి. అంతఁ గామరాజానూతనవ్యక్తిఁ గాంచి "అయ్యా, ఇంక మేము చేయునదేమి? కిరాతుని హృదయుండవగు నీసహాయమున మేమిప్పుడు ఒకచోఁ జేరితిమి. ఉందులకు మీకెంతయుఁ గృతజ్ఞులము" అనుపలికెను.

అప్పుడా నూతన పురుషుఁడు చిఱునవ్వు నవ్వుచు "స్నేహితుఁడా, ఇంక నేమున్నది. మీ యిరువుర పెండ్లికార్యము చేయవలసియున్నది. అది యత్యంత శీఘ్రకాలములోనే జరుగవలసి యున్నది లేకున్న నాటంకములు పెక్కులు గలుగఁగలవు. మీపెండ్లి యయిన వెంకటప్పయ్య మున్నగువారు విఫల ప్రయత్నములయి యట్టికార్యమును జేయలేరు." అనిపలికెను.

ఆమాటలు విని పులకిత గాత్రుఁడయి కామరాజు మహా భావా! ఇంతవఱకు మాకుపకార మొనర్చిన ధన్యాత్ముఁ లీశు కార్యముఁగూడఁ గావించికీర్తి గాంచుఁడు" అని ప్రార్థించెను.

నూతన పురుషుఁడెచ్చోట వారి వివాహకార్యము జేయఁదగునని యోచించుచుండ ధనలక్ష్మి మందహాసాలంకృతవదనయై మృదుమధుర స్వరముతో "అయ్యా! మున్ను వీరికిఁ బ్రాణము మీఁదికి వచ్చినప్పుడు నాతల్లి వీరికి నన్నిచ్చి తిరుపతిలోఁ బెండ్లిచేసెదనని మ్రొక్కుకొనినది. కావుననట్లు చేయనుచితము" అని తనమనోభిప్రాయము వెల్లడించెను. అంతవారామె యుద్దేశము నెఱవేర్పుటకుఁ దిరుపతివెంకటేశ్వరుఁడే యిట్టి యుపాయముఁ గల్పించెనని యాదేవుని యవ్యాజానురాగమున కాశ్చర్యమగ్నులయి, తక్షణమే తిరుపతికి బయలుదేరిరి.

యథాకాలమునకే తిరుపతిఁజేరి దేవతా సన్నిధానమున తద్దైవసాక్షిగా మనకథానాయకుఁడు కామరాజు తనమనోహారియగు ధనలక్ష్మిని ధర్మపత్నిగాఁ గయికొని యెంతయు సంతోషించెను.

తరువాత సకలస్నేహ ప్రేమమున నొండొరులను ప్రేమించుకొనుచున్న యానూతన దంపతులాదేవునికి భక్తిపూర్వక సాష్టాంగ నమస్కారములొనర్చి, తమ యకృత్రిమప్రేమ తమ యావజ్జీవము నిట్లే నిలుచునట్లు వరమును గ్రహింపుమని పలుమారు స్తో

24వ ప్రకరణము

అచ్యుట వెంకటప్పయ్య మున్నగువారు ఉగ్రాకారముం దాల్చుకొని గృహమును బరశురామ ప్రీతియొనర్చిన యగ్నిహోత్రుని శాంతింపఁజేసిన పిదప ధనలక్ష్మియున్న గదికివచ్చి చూచిరి. ఆహా! ధనలక్ష్మి యేమాయెనది? కనబడదే! ఆమె యెందేని యీ విపత్సమయమున స్వప్రాణరక్షణార్థము పోయియుండునా? అని విచారించి, వారెంతయో వెదకిరి. కాని మఱి యామె వారికి గోచరింపలేదు. బహుప్రయాసార్జిత విత్తమొక్క నిముసములో నన్యాపహృతమయి పోయినదా యేమి? వెంకటప్పయ్య యేమియు నిశ్చయింపఁజాలకుండెను. అంతనతఁడు కల్గిన నష్టమునకును, ధనలక్ష్మి పోకకను మిగుల దుఃఖితుఁడయి యొకమూల మిన్నువిఱిగి మీఁదఁబడినట్లు విచారించుచు నిశ్చేష్టుఁడయి కూలఁబడెను. తక్కిన బంధువులు జరిగిన చిత్రమునకాశ్చర్యమగ్నులయి యట్లే స్తంభితులయిరి. పాపము! దుష్టులగు బంధువులగు మున్నగువారు పడిన శ్రమయంతయు నిష్ఫలమేనా? ఈ సరికొక నరకాసురుని వెంకటప్పయ్య వంటి వారికి నుట్టలేదే? వారింక నాధన విషయమయి నీళ్లు ధారవిడువ వలసినదే. ఆర్తజన రక్షకుఁడు భగవంతుఁడు దుర్జన శిక్షణమును సజ్జన రక్షణమును జేసి తననామము సార్థకపఱచుకొనెను. పాపము, ధనపిశాచగ్రస్తుఁడగు వెంకటప్పయ్య ధనలక్ష్మిని బడయలేక పోవుటయేగాక, బాధాక్రోధవశుఁడయి తన మానమును యింటిపేరును పాడుచేసికొనెను. ఆహా, దురాశాగ్రస్తులగు వారి కార్యపర్యవసానము లిట్లే యుండును. కనకమ్మకు ఇప్పుడు దుర్భరమగు నాందోళనముఁ గలిగెను. ఆమె నిజముగా నిప్పుడు మనుష్య స్వభావము గలదాయెను. దుష్టకార్యము లెప్పుడును దైవప్రీతికరములుగావని యిప్పుడు తెలిసికొనెను. ఆమె యిపుడు పశ్చాత్తప్త చిత్తమునఁ దనకుమార్తెయెడ దాను బ్రయోగించిన దుశ్చేష్టలన్నియు నధర్మములనియు, నింద్యములనియు గ్రహించెను. అనుభవమునకు వచ్చినఁగాని యేదియు దుష్టస్వభావులకు గ్రాహ్యము కాదుగదా? అంతనామె వెంకటప్పయ్యను సమీపించి, యాతని దూషించి తనబిడ్డనెటులయినఁ దనకు బ్రసాదింపుమని పలుమారేడ్చి యాతని పాదములఁబట్టుకొనెను.

కాని యేమిలాభము? నిజముగా ధనలక్ష్మి సంగతి యెవ్వరికిని దెలియదు. కొందఱామె వీరినుండి తప్పించుకొని ప్రాణరక్షణ మొనర్చుకొనినదనియుఁ గొందఱు అగ్నిలోఁబడి ప్రాణములఁ బాసినదనియు నూహించిరి. తరువాత వెంకటప్పయ్య జరిగిన యీ విపత్కార్యమువలనఁ దాఁజేసినది దూష్యకార్యమనియు, దూష్యకార్యము లెపుడు దుఃఖహేతువులనియు గ్రహించి నిరాశుఁడయ్యెను.

అక్కడ వివాహకార్యము జరిగిన వెనుకఁ గామరాజు ధనలక్ష్మి ద్వితీయుఁడయి యానూతన వ్యక్తితో మఱల స్వగృహముఁజేరి బంధుమిత్ర సమేతముగా గృహప్రవేశ శుభకార్యములొనర్చుకొని నిజజననీసోదరుల కెంతేని సంతోషముగూర్చెను.

పిదపఁ గనకమ్మ కర్ణాకర్ణికగా నీవార్తనాలకించి, కుమార్తె జీవించియున్నందులకు, మీఁదుమిక్కిలి కోరిన మగనినే పెండ్లాడగల్గినందులకు అపరిమితానందముఁజెంది కూతునల్లరఁజూచు కౌతూహలమున స్వగ్రామమునకు బయలుదేరి వచ్చెను. ఆమె స్వగృహముజేరిన వెనుక నానూతన వధూవరులఁ దిలకించు సంతోషమునఁదేలి, తన యవివేకమునకు దానెనిందించుకొనుచు, గామరాజును ధనలక్ష్మినిఁ దాఁజేసిన యీయకార్యమును క్షమింపుఁడని వేఁడుకొనెను. ధనలక్ష్మి తల్లియంకతలమునఁ వ్రాలి "అమ్మా, దీనికిఁ జింతింప వలనుపడదు. దైవేచ్ఛయిట్టులున్నది. నీవేమి చేయుదువు" అని యూరడించెను. అంతఁ గామరాజత్తగారికి నమస్కారమొనర్చి, యామెవలన నాశీర్వచనములుపొంది సంతుష్టచిత్తుఁడయ్యెను. అనంతరమతఁడింత దనుకఁ దన కార్యసందర్భముల హితోపదేష్టయయి, ప్రాణరక్షణ విషయమున శరణ్యుఁడయి సర్వవిధములఁ గాపాడిన యానూతన వ్యక్తివైపుఁదిరిగి, వానిచరిత్ర మెఱుఁగగోరిఁ గాఢాలింగన మొనర్చి కృతజ్ఞతాసూచక వందన శతంబులొనర్చుచు వాని చరిత్రమెఱిఁగింపమని ప్రార్థించెను.

అంత నతఁడు మందహాసాలంకృత వదనారవిందుఁడయి "నాయనా, యేలనన్నింతగా స్తోత్రము చేయుచున్నావు. నేను నీవాఁడనే. నేను దూరస్థుఁడనుగాను. నీకత్యంత సన్నిహిత

బంధువుఁడను. మీతాతయగు బుద్ధిరాజునకొక కనిష్ఠ సోదరుఁడు గలఁడు. అతఁడు సర్వకార్య నిర్వహణమున నత్యంతము నేర్పరి. అయిన నతఁడంత విద్యావంతుఁడుఁగాఁడు. నిర్వ్యాపారుఁడయి, కూర్చుండిన ధనమెట్లార్జన సేయఁగలము. కూర్చుండి కుడిచినఁ గొండలయినఁ దఱుగునని పెద్దలు చెప్పుదురుగదా. కనుక నతఁడే దేని వ్యాపారము జేయఁగోరి విదేశములకు వర్తకమునడపిన నెక్కువధనము సంపాదింప వచ్చునని తలఁచెను. అట్లతఁడు తలఁచి యోడవర్తకముఁ బ్రారంభించి, కొన్నినాళ్లు సాగించి, దుర్దినముల వశమున యోడమునిగిన సర్వమును బోగొట్టుకొనెను. ఆవిచారమున నతఁడు కొలఁది దినములలోనే పరలోక ప్రాప్తుఁడయ్యెను. అప్పుడేక పుత్రుఁడనగు నన్నుఁదీసికొని మాయమ్మ తనతండ్రి గృహమునకుఁ బోయెను. నేనక్కడనే పెరిగి పెద్దవాఁడనయితిని. కాని దైవవశమున నిర్ధనుఁడనయిన నేను బంధువుల యెదుట ధనహీన జీవనము సేయనొల్లక దేశాంతరగతుఁడనయి పెక్కుచోట్లఁ గ్రుమ్మరితిని. ఇట్లు సంచరించుచు నొకనాఁడీ ధార్మికపురమునకు వచ్చియుంటిని. వచ్చి యీయూరిలోఁగల ముక్తేశ్వరాలయమున విడిసి ప్రసంగవశమున నక్కడివారలచే మీతండ్రిగారి పేరు వింటిని. తత్క్షణమే నేనును దత్కుటుంబములోనివాఁడనగుట స్ఫురించుటచేఁ బులకితగాత్రుఁడనయితిని. కాని మిమ్ములఁజూచుటకు నామనస్సియ్యకొనలేదు. ఇట్లుండ నొకనాఁడు బాహుదానదీ ప్రాంతమున సాయంసమయ విధుల నిర్వర్తింపఁగోరి వెళ్లియుంటిని. అప్పుడు కొందఱు దుష్టులచ్చోట నొక బాలికను బలవంతముగా నెత్తికొనిపోయి యొకనికి వివాహముఁ జేయింప బ్రయత్నించు నాలోచనవింటిని. ఆప్రసంగమున మనయింటిపేరు, కామరాజు ధనలక్ష్ముల పేళ్లువచ్చినవి. తత్క్షణమే నేనాప్రసంగము మనకుటుంబముతో సంబంధముగల్గినదని గ్రహించి, యాదుష్టుల కార్యమునకెంతయు నసంతుష్టుఁడ నయితిని. అనంతరము మఱియొకనాఁడొక యుద్యానవన సమీపమున నీనామ ధామముల నెఱింగితిని. అప్పుడే యానాఁడు నేవినిన దుష్టుల ప్రసంగమున నీతో నీకు సంబంధము గల్గియున్నదని గ్రహించి, నీ వివాహవిషయమున నప్పటికి

ప్రసంగము చెప్పితిని. నాటినుండియు నీవయినను అవ్యాజ
రాగ ముదయింప నెట్టులయిన నాదుష్టులను శిక్షించి నీకు వివాహ
కార్యమున సహాయముచేయు బుద్ధి పుట్టినది. నాటఁగోలె తత్కా
ర్య పరివృత్తుఁడనయి, ప్రచ్ఛన్న వేషధారినయి వారి ప్రవర్తనల
నారయుచుంటిని. ఆనాఁడు నీకు జబ్బుగా నున్నపుడు నేను విదేశ
యాత్రి సమయమున నెఱిఁగిన వైద్యవిద్య ప్రభావమున మందు
తెచ్చి యోగివేషమున నీకిచ్చి ప్రాణరక్షణ మొనర్చితి నేనే. నీ
ప్రేయసి ధనలక్ష్మి నీశరీరస్వస్థత వాంఛించి ముక్తేశ్వరాలయము
నకువచ్చి భక్తితత్పరయై నమస్కరించు నపుడు విగ్రహ పరోక్ష
మునఁ బ్రచ్ఛన్నముగనుండి యామెకు ధైర్యముఁ జెప్పినవాఁడను
నేనే. తరువాత వెంకటప్పయ్య స్థాపించిన దొంగకబురువిని కన
కన్నె నీప్రియురాలితో బయలుదేరి పోవునపుడు దుష్టులగు వెంక
టప్పయ్య మున్నగు వారొనర్చిన దుష్కార్యమున నీకు సహాయము
చేసినది నేనే. పిమ్మట నీతోడి సమాగమముఁ బొందలేక కంఠమున
కురిగట్టుకొని ప్రాణత్యాగముచేయ సిద్ధపడిన నీప్రియురాలికిఁ బ్ర
త్యక్షమయి, యామెను దత్కార్యమునుండి మఱలించి, యామె
వద్దనుండి లేఖను దెచ్చి నీకిచ్చినవాఁడను నేనే. అనంతరము పెద్ద
పురములోఁ బెండ్లికి ముందు ధనవిషయమయి తగవులాడికోపముతో
లేచిపోయిన బంధువులు ఇంటికి నిప్పుతగిలించి నపుడు వారంద
గ్ని శాంతింపజేయు యత్నమునను౦డ నీప్రియురాలిని దెచ్చినీక
గూర్చి పెండ్లిసేయించి కృతార్థుఁడనయిన వాఁడను నేనే. ఇంక నా
పని పూర్తియయినది. సెలవొసంగుము. నేఁబోయెదను," అ
వానిని కౌఁగిలించుకొని సెలవు వేఁడుకొనెను. పరోపకార పరాయ
ణుఁడగు కామరాజు వానిని ప్రత్యాలింగనముఁ గావించుకొని
యాతఁడొనరించిన మహత్కార్యములకుఁ దానెంతయుఁ గృతజ్ఞుఁ
డననియు, నింకమీఁద వానినిఁ దనయింటనే యెల్లకాలము నిలుఁ
వలసినదనియు, వానికిఁ బెండ్లిపేరంటకములుచేసి వానిజీవనమున
కుచితరీతి భూస్వామ్యమిచ్చెదననియు, వానినిఁ దనసర్వకార్యము

లలోఁ జేదోడువాదోడుగా నుండవలెనని ప్రార్థించెను. అతఁడు వీనిమాట త్రోసివేయఁజాల కందుబకొప్పుకొని వానియింట నిల్వ నిశ్చయించుకొనెను.

అనంతర మతఁడు గుణరూపసౌశీల్యముల నొప్పునొక కన్యకను వానికిఁ బరిణయముగావించి వాని సహాయమునఁ దాను సర్వకార్యములును జయప్రదముగా నిర్వర్తించుకొనుచు నన్నదమ్ముల సౌహార్దమున మెలఁగఁజొచ్చెను. ధనలక్ష్మియుఁ దనకు దామనోవాక్కాయకర్మలవరించిన భర్తనే పెండ్లాడి వానితోఁ జిరకాలము సౌఖ్యమనుభవించి భారతము, తటవర్తి వారి వంశములనేకము చేసి బహుపుత్రవతియై లోకమున స్థిరకీర్తి నెగడెను.

సంపూర్ణము



బరంపురం మారెల్లి ముద్రణాలయమున ముద్రింపబడియె.

మారెళ్ల ముద్రణాలయము

బరంపురం, (గంజాం)

మేము పలురకముల అచ్చుపనులు ఇంగ్లీషు, తెనుగు, ఒరియా భాషలలో అతిచక్కగాను, చౌకగాను చేసి యీయగలము. మనజిల్లాలో దీనినిమించిన అచ్చుఆఫీసు లేదని చెప్పగలము. జాబుపనులలోను పుస్తకములు అచ్చువేయుటలోను అతినేర్పుగా చేసి యివ్వగలము.

ఈజిల్లాలోని అచ్చుపనులేగాక ఇతర జిల్లాలలోని అచ్చుపనులుకూడ చేయుచున్నాము. మాపనులు ఒక్కసారి చూచిన తమకే తెలియగలవు. కావున ఏమైన అచ్చుపనులు ఉన్న ఎడల మాకే పంపకోరుచున్నాము.

మావద్ద పలురకముల స్టేషనరీ సామానులుకూడ దొరుకును.